ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 94 పేజీలు: 10+4 వెల: 6.50


రాయ్‌బరేలిలో రాహుల్ నామినేషన్ 5లో

రేవణ్ణ, ప్రజ్వల్‌పై అత్యాచారం కేసులు

50 ఏళ్ళు పైబడిన వారికి నెలకు రూ.4,000 పింఛన్ కోసం
బాబును మళ్ళీ రప్పిద్దాం
Issued by Telugu Desam Party


# మీ ఇంటికే పెన్షన్

**జగన్‌కు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గోవిందా..**

**వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పొదిలికి నీరందిస్తా**

**పొదిలి 'ప్రజాగళం' సభలో చంద్రబాబు**

**పొదిలి, మె 3, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే ప్రజల ఆస్థిపాస్తులు గోవిందా అవుతాయి తస్మాత్ జాగ్రత్తని టిడిపి జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రజలను హెచ్చరించరు. వైకాపా ప్రభుత్వం అమలు చేసన భూరక్షణ చట్టం వల్ల లాభం లేదని, భవిష్యత్తులో ఈ చట్టం రైతుల మెడకు ఉరితాళ్ళు అవుతాయని హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తానని హామీనిచ్చారు. శుక్రవారం స్థానిక చిన్నబస్టాండ్ సెంటర్‌లో జరిగిన ప్రజాగళం సభ లో ఆయన మాట్లాడారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ ఐదేళ్ళలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గంజాయి,మారకద్రవ్యాల విక్రయాల్లో ఏపి నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. జె బ్రాం డ్లతో జగన్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెల గాటమాడుతుందని మండిపడ్డారు. 2014లోతండ్రిలేని బిడ్డనని, 2019లో >>2





శుక్రవారం పొదిలిలో జరిగిన 'ప్రజాగళం'సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు, హాజరైన ప్రజలు





శుక్రవారం పామూరులో జరిగిన సిద్ధం సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

**బాబు వస్తే మీ పెన్షన్లు కట్**

**కాపునేస్తం ఇబిసి నేస్తం వంటి మంచి పథకాలు కావాలా, వద్దా?**

**పామూరు బహిరంగ సభలో సిఎం జగన్**

# ఇంటింటికి కొత్త పథకాలు

**కనిగిరి, మే 3, ప్రభాతవార్త :** లంచం లేని వివక్ష పాలన జరగాలని, వ్యవసాయం మెరుగు పడాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పామూరు బస్టాండ్ సెంటర్‌లో సిద్ధం సభకు 30వేల జనాభాతో అనూహ్యమైన స్పందన లభించింది. ఈ సభలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ అభివృద్ధి జరగాలంటే ఇంటింటికి పథకాలు, ఇంటి వద్దకే పింఛన్ చెల్లింపు, అక్కచెల్లెమ్మల ఖాతాకు బటన్ నొక్కాలంటే వైఎస్సార్ ప్రభుత్వం అధికారం ద్వారా తాను ముఖ్యమంత్రి కావడానికి ప్రజల యొక్క చల్లని దీవెనలు కావాలని అన్నారు. చంద్ర బాబునాయుడిని ముఖ్యమంత్రిని చేస్తే పథకాలన్ని మూతపడటం ఖాయమని అన్నారు. 66లక్షల మందికి తాను పింఛన్ ఇస్తే గతంలో చంద్రబాబు 39లక్షల మందికి పింఛన్ ఇస్తానని మాయ మా టలు చెప్పి జన్మభూమి కమిటీలకు లంచం ఇవ్వ డం జరిగిందన్నారు. చంద్రబాబు తన బాణాన్ని అవ్వాతాతలపై గురి పెట్టి పింఛన్ విష యంలో రాజకీయాలు చేసి అన్యాయం >>2

# రాష్ట్ర భవిష్యత్తుకే కూటమి

**దొంగల ముఠా నుంచి ప్రజలను కాపాడడానికే వచ్చా: కైకలూరు సభలో పవన్**

**ఏలూరు,కైకలూరు,మే 3 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు కలసి కూటమిగా ఏర్పడ్డాయ్యని జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ తెలిపారు.శుక్రవారం ఏలూరు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు తాలూకా సెంటర్‌లో ఎన్డీయే కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ అహ్వానం మేరకు వారాహి విజయభేరి సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు.ప్రధమంగా హెలిపాడ్ ప్రాంఘణం వద్ద కైకలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్,ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి మహేష్ యాదవ్‌లు పవన్ కళ్యాణ్‌కు ఘనస్వాగతం పలికారు.అనంతరం సభలో పవన్ మాట్లాడుతూ కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దూలెక్కి కొట్టుకుంటు న్నారని జరగనున్న ఎన్నికలలో దూల తీర్చేద్దామన్నారు.దూలెక్కి కొట్టుకుంటున్న దూలం కావాలా మంచి మనిషి కామినేని శ్రీనివాస్ కావాలా ప్రజలే అలోచన చేయాలన్నారు.అంధ్ర రాష్టంలోని వైసిపి ఎమ్మెల్యేలకి,వారి కొడుకులకి మనం భయపడవలసిన అవసరం లేదన్నారు. దశబ్ద కాలం నుంచి మీకోసం రాజీకీయాలలో అనేక అవమానాలు భరించానని,ఇప్పుడు కూడా మీ అందరి భవిష్యత్తు కోసం రాష్ట్రంలో చంద్రబాబు,కేంద్రంలో నరేంద్ర మోదీతో కలసి కూటమి ఏర్పాటు చేశానన్నారు.ఈ దొంగల



శుక్రవారం కైకలూరు సభలో మాట్లాడుతున్న పవన్

ముటా నుంచి ప్రజలను కాపాడుకో వాలన్నదే తన ధ్యేయమన్నారు.కైకలూరు నియో జకవర్గంలో ఈ ఎమ్మెల్యే కొడుకు చేసిన అవినీతి,అక్రమాలు ఎన్డీయే ప్రభుత్వం రాగానే బయటకు తీసి వారికి బుద్ధి చెప్తామన్నారు. ముఖ్యంగా కొల్లేరు సమస్య పరిష్కారం చేయాలంటే ఒక్క రాష్ట్ర అనుమతి చాలదు అందుకే ఇక్కడ కేంద్ర ప్రభుత్వం తరు పున డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ని ఎన్నికలలో నిల బెటా ్టనని, ఆయన చాలామంచి వ్యక్తి ఆరోగ్య శాఖ మంత్రిగా ఉద్యానం సమస్య చెప్పగానే ఆ సమస్య పైన అధ్యాయనం చేసి పరిష్కారమార్గం చూపించారని చెప్పారు.అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులు కోసం మన ఎన్డీయే కూటమి రాగానే ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ నియోజకవర్గంలో కొల్లేరు సమస్య పరిష్కారం చేస్తానని,కలిదిండి మండ లంలో ఒక అగ్నిమాపక కేంద్రం,రైతుబజార్, ముదినేపల్లి మండలం రైతులు దాన్యం నిల్వ కేంద్రాలు,డిగ్రీ కాలేజి,ఈఎస్ఐ హస్పటల్, గరిసి పూడి అండర్ టెన్నల్ పైన రెగ్యూలేటర్ నిర్మాణం,ముఖ్యంగా కొల్లేరు గ్రామాల అభివృద్ది కేంద్ర ప్రభుత్వం నిధులతో స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని హమీలు ఇచ్చారు.ఇప్పుడు కొత్తగా ల్యాండ్ టైటలింగ్ యాక్టు ద్వారా మీ భూములు కూడా లాగేసుకుంటున్నాడని పేర్కొన్నారు. కైకలూరు నుంచి చెబుతున్నా జగన్ నీ అవినీతి కోటలు బద్దలకొడతామని సవాల్ విసిరారు. భవి ష్యత్తులో మీ జీవితాలు బాగుండాలంటే కైకలూరు నియోజకవర్గంలో అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ని,ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్‌ని అత్యంత మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున జనసేన నాయకులు, వీరమహిళలు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరవు మండలాల్లో ట్యాంకులతో నీరు

**రూ.39 కోట్ల వ్యయానికి ఇసి అనుమతి: సిఎస్ జవహర్ రెడ్డి**

**విజయవాడ.మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కరవు ప్రభావిత మండలాల్లోని 3,075 ఆవా సాలకు జూన్ వరకు మంచి నీటిని ట్యాంకులు ద్వారా అందిస్తామని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం రూ.39కోట్లు వ్యయం చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతినిచ్చిందని వివరిం చారు. జల్‌జీవన్ మిషన్‌కు సంబందించిన పను లకు ఈ నెల 13వ తేదిన ఎన్నికలు అయ్యాక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆమోదంతో పనులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.మంచినీరు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ పథకం పనులపై శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ నెలాఖరు వరకు ఎక్కడా మంచినీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి అనే సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.కాల్వల ద్వారా నీటి విడుదల చేసి,అన్ని సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపామన్నారు. ప్రకాశం బ్యారేజీ,నాగార్జున సాగర్ కుడి కాల్వనుంచి 1 తేదీ వరకు మంచినీటి >>2

# 14 అసెంబ్లీ సెగ్మెంట్లు సమస్యాత్మకం

**ప్రత్యేకంగా మైక్రోఅబ్జర్వర్లు: రాష్ట్ర సిఇఒ ఎం.కె.మీనా**

**విజయవాడ.మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగే దిశలో చర్యలు చేప ట్టినట్లు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎక్కడెక్కడ హింసాత్మక పరిస్దితులు న్నాయి. సున్నిత,.అతిసున్నిత పరిస్దితులపై రాష్టానికి వచ్చిన ఎన్నికల పరిశీలకుల గుర్తించారన్నారు. పరిశీలకుల నివేదికలు.వారి సిఫార్సులను అనుసరించి 14 నియోజకవర్గాల్లో సమస్యాత్మకం శాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నియోజ కవర్గాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ల్లో మాచర్ల,గురజాల, వినుకొండ, పెదకూర పాడు. ప్రకాశంజిల్లా ఒంగోలు, నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ, తిరుపతి జిల్లాలో తిరుపతి,చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లా సెంట్రల్. చిత్తూరు జిల్లా పుంగనూరు. పలమనేరు. అన్నమయ్య జిల్లా పీలేరు. రాయచోటి. తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో పూర్తి స్దాయిలో వెబ్‌కాస్టింగ్ అమలు చేస్తామని ముఖేష్ కుమార్‌మీనా తెలిపారు. ఎన్నికల పరి శీలకుల సిఫార్సులను అనుసరించి సమస్యాత్మక



నియోజకవర్గాల్లో కేంద్రబలగాలను మోహరింప చేస్తామని తెలిపారు.ఈ నియోజక వర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలతో పాటు రాష్ట్రంలో 14,141 సమస్యాత్మక కేంద్రాలున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం రాష్టానికి చెందిన 1,14,950 మంది సివిల్ పోలీసులు, 52 కంపె నీల రాష్ట్ర సాయిధ బలగాలతో పాటు అదనంగా 491 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను విని యోగించనున్నామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్ని కల పరిశీలకులతో చర్చించిన మీదట ఇవాళ ఆదేశాలు జారీ చేసామన్నారు. >>2

# బాబు, పవన్‌ను నమ్మితే నట్టేట ముంచేస్తారు

**తప్పుడు హామీలిస్తున్న కూటమి నేతలు: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 3, ప్రభాతవార్త :** జిమ్ముక్కుల చంద్రబాబు మ్యాని ఫెస్టో ఎన్నికలు అయ్యేంత వరకు ప్రజలకు చూపి స్తారని ఆ తర్వాత దాన్ని మాయం చేస్తారని మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. పిఠాపురంలో మాజీమంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా, ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ముద్రగడ తనయుడు గిరిబాబు, వైసిపి నాయకులతో కలిసి ముద్రగడ వంగా గీత కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముద్రగడ మాట్లాడుతూ అధికా రం కోసం అబద్ధాలు చెప్పడం చంద్రబాబుకు అల వాటేనన్నారు. ప్రజలను మోసం చేసే మ్యానిపె స్టోను సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఊక దంపుడు ప్రసంగాలు చేసి ప్రజలను మోసం చేయడానికి ప్రచారం చేయడడంపై ముద్రగడ మండిపడ్డా రు. ముఖ్యమంత్రి జగన్ గడిచిన ఐదేళ్ళ లో ఎన్ని కష్టా లు ఎదురైనా ఐదేళ్ళ కూడా సంక్షేమ పథకా లు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. పిఠాపురంలో పవన్‌కళ్యాణ్‌ను ఓడించాలని వంగా గీతాను గెలిపించా లని ముద్రగడ ప్రజలను కోరారని, నియోజకవర్గంలో సినీనటులు ప్రచారం >>2

# ప్రభుత్వ తీరు బాధాకరం

**కాంగ్రెస్ వచ్చాక పాత ఒపిఎస్ విధానం అమలు చేస్తాం**

**ఉద్యోగుల హక్కులు కాలరాస్తున్న జగన్: పిసిసి చీఫ్ షర్మిల**

**కడప, మే 3, ప్రభాతవార్త బ్యూరో :** దివంగత వైఎస్ ఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో మేలు చేశారని, వైఎస్ జగన్ మాత్రం ద్రోహం చేశాడని, కాంగ్రెస్ వచ్చాక మళ్లీ పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేస్తామని ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిళారెడ్డి అన్నారు. కడప జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ తీరు చాలా బాధాకరంగా ఉందని, గౌర వంగా బ్రతకాల్సిన ఉద్యోగులను అవమానిస్తు న్నారని, ఉద్యోగుల గొంతునొక్కి ఉద్యోగుల హక్కులు కాలరాస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా సీఎం ఇవ్వలేదని, నవరత్నాలు అని గొప్పగా చెబుతున్నారని, ఉద్యోగుల విషయంలో మేము



అడిగే నవ సందేహాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఓపీఎస్ విధానం అమలు చేస్తా మన్నారు. ప్రతినెలా 1వ తేదీన జీతాలు అందుకో వాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెలా 15 నుండి 25మధ్యలో జీతాలు అందుకోవాల్సిన పరి స్థితి ఏర్పడిందన్నారు. 11వ పీఆర్సీ కమిషన్‌లో మీరు ప్రకటన చేసిన 27శాతం అని చెప్పి 23 శాతం తక్కువ ఇచ్చిన ఘనత మీది కాదా అని ఆయన ప్రశ్నించారు. పీఆర్సీలో కమీషన్లు వేసి కాలయాపన చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 22వేలకోట్ల పాత బకాయిల సంగతి ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఉద్యోగులు సరెండర్ చేసిన లీవులు బకాయిలు రూ.2500కోట్లు ఎప్పు డు చెల్లిస్తారో చెప్పాలన్నారు. ఉద్యోగులకు మెడి కల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు రూ.118కోట్లు పెం డింగ్‌లో ఉన్నాయన్నారు. వీటి సంగతి ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఉద్యోగులం >>2

# సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖ లైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది వివేకా హత్య కేసులో వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయ వద్దని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురిం చి మాట్లాడొద్దంటూ కడపజిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 16న జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకో ర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని >>2



శుక్రవారం అహ్మదాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా

# ఇంటింటికి కొత్త పథకాలు

>> చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు పాపిష్టి కళ్లతో వాలంటీర్ల ఇంటికి పోవాలని నిమ్మగడ్డ రమేష్ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తాను అధికారంలోకి వస్తే ఇళ్ల స్థలం, సున్నా వడ్డీ ఉంటుందన్నారు. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వాహన మిత్ర, పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువు ఉంటుందన్నారు. ఇన్‌ఫుట్ సబ్సిడీ వ్యవధిలో మెరుగైన సేవలు ఉంటాయన్నారు. నాడు- నేడు ద్వారా వైద్య శాల అభివృద్ధి, గ్రామాల్లో ఆరోగ్య సురక్షతో పాటు వాలంటీర్ వ్యవస్థను అభివృద్ధిలోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి పాలనలో పేదవాడికి ఉపయోగపడే ఏ స్కీమ్ చేయలేదని సభాముఖంగా జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో అవ్వాతాతల పెన్షన్ లేదన్నారు. 2014లో విడుదల చేసిన కరపత్రంలో ఏ ఒక్కటి కూడా చంద్రబాబు అమలు చేయలేదని అన్నారు. 87612 కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తానని రైతులకు అన్యాయం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 14205 కోట్లు పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని మహిళలను మోసం చేశాడనిఅన్నారు. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మీ పథకం ద్వారా బ్యాంకు డిపాజిట్ చేస్తాని మాట తప్పారని అన్నారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తానని, ఉద్యోగం లేని వారికి రూ.2వేలు నిరుద్యోగ భృతి అని మాట తప్పిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు. ఇంటింటికి కేజీ బంగారం ఇస్తానని అంటున్నారు ప్రజలు నమ్ముతారా, అబద్ధాలకు రెక్కలు కట్టి ప్రజల మనోభావాలతో చంద్రబాబు ఆటలాడుతున్నారని అన్నారు. పది రోజుల్లో జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో పథకాల భవిష్యత్తుకు సంబంధించిన జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపుతో పాటు 2014లో చేసిన పరిపాలన మరలా యధావిధిగా జరుగుతుందన్నారు. తాను ఐదు సంవత్సరాల పాలనలో అద్భుతమైన వారందరికి మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇళ్లు నిర్మాణం జరపడం జరిగిందన్నారు. చంద్రబాబు ఏనాడైనా ఇంటి స్థలం ఇచ్చాడా, సింగపూర్ బ్రిడ్జి అభివృద్ధి జరిగిందా అని సభాముఖంగా జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అప్పట్లో హైటెక్ సిటీ అభివృద్ధి చంద్రబాబు ద్వారా జరిగిందా, అప్పుడు చేయని అభివృద్ధి చంద్రబాబు రేపు సూపర్‌సిక్స్ సిక్స్, సెవెన్ పథకాలతో ప్రజలు నమ్మి ఎలా ఓటు వేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మడకల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ బల్లి ప్రసాద్‌రెడ్డి, కదిరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తీరు బాధాకరం

>> దరికి అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే అని వైఎస్ఆర్ చూసుకున్నట్లు ఉద్యోగులను భద్రంగా చూసుకుంటామన్నారు. కొంత మంది ఐఏఎస్ అధికారులు పెన్షన్ పంపిణీ పేరు తో వైఎస్ఆర్‌సీపీకి మేలు చేయాలని వృద్ధులను చంపుతున్నారన్నారు. వైఎస్ జగన్ మళ్లీ అధి కారంలోకి రాకపోతే పెన్షన్లు ఆగుతాయనే భయా న్ని సృష్టిస్తున్నారన్నారు. కావున ఉద్యోగులంతా కాంగ్రెస్‌వైపు నిలవాలని ఆమె కోరారు.

# మీ ఇంటికే పెన్షన్

>> బాబాయిని చంపి అమాయకుడిలా, ఇప్పుడు ఎన్నికలలో కనిపించని గులక రాయితో జగన్ డ్రామాలాడుతున్నాన్నారు. సిఎం జగన్ ఒక అహంకారి, ఒక సైకోనని విమర్శించారు. ఉద్యోగులపై 1500 కేసులు పెట్టిన సైకో సిఎం జగన్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు టిడిపి అండగా ఉంటుందన్నారు. బిసిలకు ఏటా 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. ముస్లింలకు రంజాన్ తోఫా, దుకాన్- మకాన్, దుల్హన్ వంటి పథకాలు అమలు చేసిన ఘనత టిడిపిదేనన్నారు. ముస్లింలకు 50 ఏళ్ళకే పించన్, ఇమాంలకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ కుటుంబానికి పద్ద కొడుకుగా ఉండి ప్రతి నెల 1వ తేదీన అవ్వా తాతలకు నెలకు 4 వేల పెన్షన్ నేరుగా వారి ఇంటి వద్దకు పంపే బాధ్యత తను తీసుకుంటానన్నారు. రైతు సంక్షేమానికి టిడిపి పెద్ద పీఠ వేస్తుందన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు రూ.1500, యువతకు 20 లక్షల ఉపాది అవకాశాలు, నెలకు 3 వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇచ్చే బాధ్యత టిడిపి తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక అదిస్తామని హామీనిచ్చారు. నీళ్ళు లేక ఉపాది అవకాశాలు లేక ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం నియోజకర్గాన్ని అన్ని విదాలా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. మార్కాపురంను జిల్లా చేస్తామన్నారు. వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి, పొదిలి మండలాన్ని వెలుగొండ ఆయకట్టులో చేరుస్తామన్నారు. సర్వజనుల సంక్షేమమే టిడిపి, జనసేన, బిజేపి కూటమి ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు. గత 35 ఏళ్ళుగా మాగుంట కుటుంబం జిలా అభ్రివృద్ధికి పాటుపడుతుంటే సైకో ముఖ్యమంత్రి జగన్ యర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని తీసుకొచ్చారన్నారు. మీకు సేవ చేసే నాయకుడు కావాలో స్మగ్లర్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి, జనసేన, బిజేపి కూటమి అభ్యర్థిమాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, కందుల విగ్నేష్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్య క్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాటూరి చిన్నబాబు, డాక్టర్ స్వర్ణ గీత, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, టిఎన్ఎస్ ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వర రావు, మాజీ ఎంపిటిసి డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్, గాలిముట్టి నరసింహారావు, మండ ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి, ఎస్ఎం బాషా, టిడిపి జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, కొనకనమిట్ల మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, రైతు సంఘం నాయకలు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ జిలనీబాష, పట్టణ మైనార్టీ నాయకులు షేక్ మంగాపురం ఖాశిం, ఖలీనాయక్, షేక్ మౌలాలీ, సురేష్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, రోళ్ళ శ్రీను, మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం, షేక్ మెహిరున్నీసాబేగ ం,, ఓబయ్య, ఆవులూరి కోటేశ్వరరావు, ఆవులూరి కోటప్ప నాయుడు, పంచాయతీ జిలానీ, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చంద్రబాబు, పవన్ 'ప్రజాగళం', రోడ్‌షో

**అమరావతి, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 'ప్రజాగళం' పర్యటనల్లో భాగంగా శనివారం దర్శి, నూజివీడు నియోజకవర్గాల్లో ఎన్నికల సభల్లో పాల్గొనున్నారు. సాయంత్రం కాకినాడ రూరల్, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో కలిసి రోడ్‌షో, ప్రజాగళం సభల్లో చంద్రబాబు ప్రజల నుద్దేశించి ప్రసగించనున్నారని పార్టీ అధిష్ఠానం శుక్రవారం రాత్రి తెలియజేసింది.



మంచినీరు,ఉపాధి హామీపనుల తదితరంశాలపై నిర్వహించిన సమీక్షలో సీఎస్ జవహర్‌రెడ్డి

# కరవు మండలాల్లో ట్యాంకులతో నీరు

>> అవసరాలకు నీటి విడుదల చేసామన్నారు. జవహర్‌రెడ్డి భూగర్భ జలమట్టాలు స్థాయి ఏ విధంగా ఉంది అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపామన్నారు. నిబంధనలను అసురించి మహాత్మాగాంధీ జాతీ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పిస్తున్నారు. ఉదయం 7.30గంటల నుంచి 10.30గంటల వరకు ఉపాధి పనులు జరుగుతున్నాయన్నారు. గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా 28.56 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ కీలకాధికారి శశిభూషణ్ పలు అంశాలు తెలిపారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, జలవనరుల శాఖ ఇఎన్సీ నారాయణరెడ్డిలు వర్చువల్‌గా మాట్లాడిన ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్సీ కృష్ణారెడ్డి, ప్రజారోగ్య సాంకేతిక విభాగం ఈఎన్సీ ఆనందరావు, ఎస్ఆర్జీఎస్ డైరెక్టర్ చిన తాతయ్య. జెడీ ఎంఏయుడి ఎస్ రవీంద్ర , భూగర్భ జలవనరుల శాఖ డైరెక్టర్ జాన్ సత్యరాజ్, ఎడీ విశ్వేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 14 అసెంబ్లీ సెగ్మెంట్లు సమస్యాత్మకం

>> జనసేన పార్టీ చేసే 21 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏ లోక్‌సభ స్థానాల పరిధిలోకి వస్తాయో,.ఆ స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించబోమని ఈసీ ఏపీ హైకోర్టు స్పష్టం చేసామన్నారు. ఏపీ హైకోర్టు ఇందుకు అంగీకరిం చిందని వెల్లడించారు. ఈ విషయంలో మరింక వివాదం కొనసాగదన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్‌ను నియమించాలని నిర్ణయించామన్నారు. ఆపోలింగ్ కేంద్రాల పరిధిలో రాష్ట్ర పోలీసు, కేంద్రసాయుధ బలగాలు క్రమం తప్పకుండా తరచు కవాతు నిర్వహిస్తాయన్నారు. ఆ పరిధిలో పెండింగ్ నాన్‌బెయిలబుల్ వారంట్లను త్వరిగతిన జారీ చేయాలని ఇప్పటికే ఆదేశించామన్నారు. గత ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన వారిని, ఎస్టీ. ఎస్టీలపై దాడులకు పాల్పడిన నేరచరిత్ర ఉన్న వారి కదలికలపై నిఘా పటిష్ట పరిచామన్నారు. జైళ్ళలోను నిఘా పటిష్టం చేసామన్నారు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లోని జైళ్ళను తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది, జైళ్ళ మాన్యువల్ సక్రమంగా అమలు అయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఇక గతంలో ఎన్నికల అక్రమాలకు పాల్పడి ప్రస్తుతం జైళ్ళలో ఉన్న ఖైదీ ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. వీరితో ములాఖత్‌లు రద్దు చేసామన్నారు. ఖైదీలను జైలు నుంచి తరలించకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

## బాబు, పవన్‌ను నమ్మితే నట్టేట ముంచేస్తారు

>> చేసిన ప్రజల తీర్పు ఇచ్చేది వైసిపి పార్టీకే అని ముద్రగడ అన్నారు. వంగా గీతా, ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ పిఠాపురంలో వైసిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముద్రగడ నీతి నిజాయితీ గల నాయకుడని ప్యాకేజీల కోసం పదువల కోసం వైసిపి పార్టీలోకి రాలేదన్నారు. ముద్రగడ పద్మనాభం పిఠాపురం నియోజకవర్గంలో గత రెండు నెలలు కాలం నుండి పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి, వైసిపి విజయానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి విజయానికి ప్రతీ ఒక్కరూ కష్టపడాలని వంగా గీతా, పెండెం దొరబాబు వైసిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:03/05/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:237 | DAY - KUIL SERIES Dr No:237 |
| 1st Prize Rs.100000/- 677539 | 1st Prize Rs.100000/- 197947 |
| 2nd Prize Rs.7000/- 10408 | 2nd Prize Rs.7000/- 49172 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03548 19773 27014 50267 51687 | 03118 11766 21054 30490 31597 |
| 70965 77152 85233 86241 87032 | 35903 44083 52619 61119 82151 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3392 4878 5651 6108 6422 7724 8351 | 0034 0565 1034 1265 5535 6319 6920 |
| 8827 9463 9725 | 7379 7898 8335 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0264 0597 0656 2990 3780 4413 4902 | 0512 1717 1925 3319 3524 4026 6463 |
| 5665 9277 9884 | 7300 8930 9698 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1307 2107 3263 5241 7104 8435 | 0394 1454 2792 4174 5979 7595 9121 |
| 0032 1321 2151 3279 5245 7283 8753 | 0471 1594 2848 4559 6064 7826 9143 |
| 0073 1331 2173 3319 5394 7331 8867 | 0477 1607 2899 4719 6090 8008 9646 |
| 0089 1410 2225 3565 5422 7496 9289 | 0733 1739 2912 4725 6123 8076 9647 |
| 0215 1435 2329 3596 5449 7508 9347 | 0820 1750 2976 4873 6131 8098 9781 |
| 0341 1528 2627 3621 5510 7513 9405 | 0830 1776 2977 4960 6213 8152 9789 |
| 0665 1536 2635 3792 5749 7526 9449 | 0887 1907 3022 4999 6310 8199 9825 |
| 0669 1623 2733 3815 5764 7543 9479 | 0975 1920 3191 5045 7025 8254 9874 |
| 0771 1665 2800 4144 5808 7640 9819 | 1019 2086 3234 5171 7044 8398 9895 |
| 0849 1701 2827 4435 5814 7676 9882 | 1091 2091 3279 5230 7197 8911 9985 |
| 0900 1745 2986 4500 6022 7807 | 1273 2366 3371 5264 7242 8960 |
| 0921 1845 3033 4597 6053 7815 | 1298 2390 3381 5442 7385 8963 |
| 0983 1924 3066 4611 6096 7854 | 1300 2474 3462 5725 7399 8985 |
| 1202 2025 3149 4653 6489 8084 | 1442 2518 3599 5728 7429 8990 |
| 1281 2070 3176 4809 6545 8421 | 1452 2616 3773 5807 7581 9043 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:03/05/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:237 | DAY - DEAR SERIES Dr No:237 |
| 1st Prize Rs.100000/- 521683 | 1st Prize Rs.100000/- 782618 |
| 2nd Prize Rs.7000/- 14787 | 2nd Prize Rs.7000/- 63257 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03889 20874 24964 38971 39233 | 11725 37057 37201 41692 50290 |
| 50764 69572 71822 73287 92945 | 50642 67481 75888 79115 95564 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1317 2828 3992 4231 5156 5193 5424 | 0008 1365 3950 5779 5891 6272 6918 |
| 6859 8832 9056 | 7026 9519 9795 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0079 3103 4435 5194 7022 7407 7603 | 1554 1866 1888 2733 3771 7871 7876 |
| 7629 8756 9555 | 7909 8129 9474 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0242 2318 3199 5013 5817 7287 8578 | 0023 1647 2882 4308 5684 7600 8906 |
| 0392 2358 3269 5075 5823 7402 8724 | 0103 1674 2890 4442 5746 7737 8912 |
| 0588 2500 3340 5107 5877 7416 8766 | 0192 1740 3000 4557 5757 7758 8919 |
| 0690 2510 3351 5197 5909 7483 8901 | 0263 1830 3089 4724 5769 7764 8979 |
| 0808 2599 3359 5203 6054 7495 8903 | 0413 1863 3093 4754 5827 7822 9001 |
| 1019 2629 3461 5221 6117 7592 9033 | 0508 1874 3371 4814 5887 7961 9074 |
| 1232 2697 3475 5291 6262 7618 9497 | 0518 1879 3537 4870 5948 8029 9171 |
| 1383 2768 3586 5362 6420 7691 9527 | 0627 1989 3719 4944 6019 8056 9564 |
| 1457 2865 3731 5411 6421 7712 9615 | 1008 2033 3787 4953 6189 8137 9623 |
| 1509 2908 3759 5511 6501 7964 9808 | 1016 2332 3897 5006 6346 8234 9764 |
| 1643 2976 4063 5567 6514 8021 | 1065 2349 4071 5126 6436 8395 |
| 1698 3061 4086 5616 6635 8151 | 1229 2396 4126 5269 6521 8526 |
| 1819 3066 4186 5633 6675 8326 | 1345 2628 4144 5514 6611 8543 |
| 1830 3158 4812 5693 6711 8332 | 1530 2746 4192 5562 6863 8806 |
| 2088 3173 4982 5795 6825 8544 | 1595 2819 4267 5563 7578 8830 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:03/05/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:237 | DAY - VAIRAM SERIES Dr No:96 |
| 1st Prize Rs.100000/- 464845 | 1st Prize Rs.50000/- 574946 |
| 2nd Prize Rs.7000/- 79565 | 2nd Prize Rs.7000/- 56933 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01241 01918 10770 16888 21412 | 28254 39919 63419 65777 68941 |
| 66582 72423 73845 88151 90833 | 70106 76966 88804 91640 92937 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0051 1437 2014 3084 6695 7137 7451 | 0209 2155 5470 5733 6951 7512 8691 |
| 8933 9346 9878 | 8790 9152 9563 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1364 1875 1977 2786 3418 4568 5714 | 0133 0872 2566 3097 4915 6172 6449 |
| 6062 6248 6404 | 7284 9716 9899 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1076 3183 4805 6011 7653 8979 | 0607 2292 3407 5718 7176 8558 9183 |
| 0199 1295 4009 4967 6281 7680 9013 | 0611 2311 3701 5775 7498 8564 9306 |
| 0202 1895 4147 4969 6495 7879 9337 | 0645 2330 3813 5798 7511 8606 9347 |
| 0236 1948 4150 5124 6547 7897 9358 | 0691 2394 3822 5857 7571 8611 9456 |
| 0268 1958 4195 5241 6628 7924 9468 | 0797 2433 3868 5884 7826 8700 9496 |
| 0376 2026 4208 5250 6634 8048 9727 | 0859 2459 4365 5915 7860 8740 9598 |
| 0422 2053 4370 5369 6717 8069 9728 | 0922 2534 4508 6038 8073 8749 9684 |
| 0446 2138 4475 5449 6830 8143 9870 | 0943 2655 4693 6053 8149 8791 9729 |
| 0492 2427 4485 5639 6901 8377 9881 | 1004 2730 4719 6074 8229 8793 9765 |
| 0538 2558 4597 5650 7013 8453 9888 | 1405 2957 4993 6223 8234 8808 9788 |
| 0542 2763 4622 5769 7099 8454 | 1594 3058 5271 6302 8298 8854 |
| 0724 2868 4641 5778 7178 8505 | 1757 3126 5300 6652 8329 8890 |
| 0771 2876 4647 5866 7350 8574 | 2075 3155 5310 6723 8368 9049 |
| 0821 2984 4753 5872 7518 8874 | 2083 3343 5689 6910 8443 9090 |
| 0844 3168 4765 5910 7574 8941 | 2144 3379 5709 7150 8464 9106 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:03/05/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:237 | DAY - MANI SERIES Dr No:96 |
| 1st Prize Rs.50000/- 299929 | 1st Prize Rs.50000/- 952871 |
| 2nd Prize Rs.7000/- 67822 | 2nd Prize Rs.7000/- 71602 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04396 09882 25537 50418 63439 | 01926 07123 31351 48804 65612 |
| 66207 72047 76842 90330 91956 | 69458 71913 72304 90964 94149 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3002 3834 4268 4422 5090 5330 5675 | 1028 1174 2661 3804 3880 4922 5037 |
| 5849 6487 7017 | 5365 6981 8670 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0299 0644 0996 2728 3207 4903 4946 | 1716 2618 3205 4221 5634 6047 6324 |
| 6311 7200 7643 | 7504 7921 8306 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1432 3053 4439 6089 7993 9493 | 0305 1592 3333 4798 5891 7380 8946 |
| 0116 1588 3057 4465 6378 8045 9528 | 0307 1609 3392 4903 5939 7462 9095 |
| 0176 1640 3073 4554 6745 8215 9626 | 0474 1723 3520 4950 5961 7489 9170 |
| 0387 1696 3085 4616 6876 8521 9627 | 0529 1798 3654 5136 6153 7514 9201 |
| 0685 1808 3219 4696 6880 8821 9802 | 0541 2293 3712 5148 6316 7647 9330 |
| 0823 1812 3256 4730 7034 8929 9823 | 0573 2392 3783 5152 6382 7797 9349 |
| 0849 1969 3328 4792 7158 8933 9838 | 0687 2399 3802 5194 6409 7881 9384 |
| 0904 2071 3375 4848 7169 9059 9890 | 0728 2462 4060 5338 6425 8017 9679 |
| 0925 2099 3751 5494 7243 9108 9916 | 0748 2510 4141 5555 6562 8203 9700 |
| 1105 2115 3757 5497 7450 9171 9968 | 0840 2840 4195 5709 6787 8323 9917 |
| 1141 2147 3857 5628 7544 9221 | 0873 2858 4451 5742 6815 8347 |
| 1233 2151 3915 5774 7551 9275 | 0943 2879 4472 5783 6823 8385 |
| 1264 2154 4099 5848 7721 9339 | 0966 3042 4636 5796 6972 8391 |
| 1332 2327 4170 6006 7752 9370 | 1195 3182 4640 5797 7047 8645 |
| 1425 2680 4319 6081 7753 9374 | 1274 3318 4740 5887 7240 8914 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:03/05/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:237 | DAY - VISHNU SERIES Dr No:237 |
| 1st Prize Rs.50000/- 334442 | 1st Prize Rs.50000/- 863684 |
| 2nd Prize Rs.7000/- 54805 | 2nd Prize Rs.7000/- 91354 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01974 02630 23793 26297 32557 | 13382 15023 18182 29736 32790 |
| 44604 57186 57942 65150 68611 | 35071 48211 50231 56964 62865 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1031 1588 1962 5263 5622 5800 6268 | 0758 1574 3739 3892 4362 5368 5663 |
| 7975 8560 9485 | 5966 7149 7164 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0714 0801 2246 2357 2534 7289 7374 | 0183 1461 2061 2227 2768 5106 5393 |
| 7668 8764 9644 | 6101 8053 8888 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 2006 3310 3959 5656 7279 8797 | 0224 1501 4042 5523 6970 7873 9099 |
| 0163 2055 3372 4115 5947 7382 8862 | 0311 1568 4141 5624 6974 7874 9139 |
| 0231 2104 3382 4196 6026 7518 9043 | 0325 1655 4206 5765 7023 7886 9143 |
| 0469 2360 3385 4316 6158 7521 9166 | 0379 1691 4387 5981 7062 7965 9250 |
| 0483 2374 3474 4352 6307 7528 9368 | 0433 1822 4585 6085 7074 8067 9264 |
| 0756 2408 3476 4482 6351 7752 9455 | 0475 2034 4587 6205 7162 8099 9463 |
| 0767 2465 3532 4509 6546 7817 9657 | 0604 2556 4654 6250 7195 8150 9564 |
| 0805 2517 3570 4685 6559 7941 9810 | 0651 2642 4685 6387 7210 8156 9613 |
| 0935 2673 3601 5058 6580 7955 9824 | 0921 3102 5107 6435 7378 8636 9963 |
| 1183 2869 3602 5265 6612 7984 9882 | 0986 3103 5141 6681 7487 8727 9972 |
| 1185 2905 3634 5347 6812 8028 | 1006 3121 5162 6775 7565 8839 |
| 1205 2939 3680 5483 7015 8067 | 1028 3313 5193 6787 7570 8840 |
| 1315 2941 3887 5533 7076 8401 | 1260 3467 5312 6832 7600 8935 |
| 1717 2954 3941 5550 7079 8431 | 1393 3475 5475 6940 7749 8979 |
| 1881 3242 3953 5654 7131 8646 | 1483 3634 5484 6952 7775 8999 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:03/05/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:237 | DAY - LION SERIES Dr No:96 |
| 1st Prize Rs.50000/- 697128 | 1st Prize Rs.50000/- 952437 |
| 2nd Prize Rs.7000/- 24480 | 2nd Prize Rs.7000/- 99776 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17657 25641 36479 45652 48790 | 16491 27457 31242 46390 48863 |
| 55723 67349 79146 81704 93475 | 52476 63763 75903 84117 96366 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0134 0597 1088 1825 1950 3164 4171 | 2901 3040 3290 3539 3726 3935 3992 |
| 4207 5048 8817 | 8722 9243 9455 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0094 0402 2395 4034 5273 6198 6837 | 1405 1800 2164 2555 2837 5506 5585 |
| 6936 8044 9766 | 7128 7311 9093 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1539 2618 3820 5266 7373 8516 | 0078 1662 3354 4371 5904 7568 9052 |
| 0158 1596 2741 3890 5620 7475 8698 | 0195 1802 3363 4537 5952 7672 9196 |
| 0200 1795 2751 3907 5674 7496 8859 | 0296 1849 3438 4748 6040 7703 9278 |
| 0398 1807 2790 3909 5780 7535 9021 | 0459 2075 3448 4763 6098 7726 9351 |
| 0548 1892 2905 4087 5897 7579 9105 | 0530 2087 3479 4768 6218 7753 9374 |
| 0596 1991 2995 4107 5967 7663 9139 | 0609 2158 3535 4795 6429 7878 9562 |
| 0775 2050 3082 4108 6057 7667 9525 | 0645 2369 3746 4997 6501 7887 9673 |
| 0785 2051 3200 4366 6093 8093 9790 | 0826 2522 3754 5026 6675 7902 9685 |
| 0945 2132 3212 4399 6247 8256 9944 | 0874 2612 3805 5464 6728 8006 9863 |
| 1049 2134 3392 4645 6940 8257 9970 | 0880 2673 4000 5597 6831 8159 9990 |
| 1165 2204 3525 4857 7178 8275 | 0892 2676 4009 5644 6869 8231 |
| 1169 2206 3627 4997 7179 8297 | 0961 2942 4013 5716 6878 8673 |
| 1228 2302 3748 5144 7246 8444 | 1251 2972 4229 5748 7097 8688 |
| 1364 2354 3757 5168 7252 8445 | 1268 2979 4304 5786 7099 8879 |
| 1502 2390 3798 5234 7354 8491 | 1344 3289 4368 5811 7426 8963 |

# సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

>> కోరుతూ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, పులివెందుల తెదేపా ఎమ్మెల్మే అభ్యర్థి బీటెక్ రవి హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున మురళీధర్‌రావు, గూడపాటి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై జిల్లా కోర్టులో కూడా సునీత తదితరులు అప్పీలు పిటిషన్లు దాఖలు చేశారు. సాధ్యమైనంత త్వరగా ఆ వ్యాజ్యాలపై విచారణ జరిపి, ఈనెల 8వ తేదీలోపు తగు నిర్ణయం తీసుకోవాలని జిల్లా కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

హైకోర్టులో వేసిన వ్యాజ్యాలపై విచారణను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# గాంధీ కుటుంబ విధేయునికి పట్టం కట్టిన కాంగ్రెస్!

**అమేథి, మే 3:** గాంధీ కుటుంబానికి సుదీర్ఘకాలంగా విధేయునిగా కొనసాగిన కిశోరిలాల్‌శర్మ ఈసారి అమేథి నియోజకవర్గంనుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానిపై పోటీకి దిగారు. శుక్రవారం ఉదయం నిర్ణయాన్ని సిఇసి ప్రకటించింది. ఈసారి రాహుల్‌గాంధీ సోనియా నియోజకవర్గం రాయ్‌బరేలినుంచి పోటీచేస్తున్నారు. తనకు టికెట్ ఇవ్వడంపట్ల కిశోరిలాల్‌శర్మ ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంకలకు కృతజ్ఞతలు తెలిపారు. తనలాంటి ఒక చిన్నపాటి కార్యకర్తకు ఎంపిగా పోటీచేసే అవకాశం కల్పించారని, దశాబ్దాలుగా వారి కుటుంబం అధీనంలోనే ఉన్న నియోజకవర్గంనుంచి తనను ఎంపికచేయడం తన అదృష్టం అన్నారు. ఎంతైనా కష్టపడతానని, ఈ నియోజకవర్గంలో 40 ఏళ్లుగా పనిచేస్తున్నానని అందువల్ల గెలుపు పట్లతనకు ధీమా ఉందని అన్నారు. ఓటమి భయం వల్లనే గాంధీ కుటుంబం పరారయిందన్న బిజెపి విమర్శలపై స్పందిస్తూ రాహుల్ గాంధీ దేశం మొత్తంకోసం పోరాటంచేస్తున్నారని ఎక్కడినుంచి అయినా పోటీచేయవచ్చన్నారు. పంజాబ్‌లోని లూథియానాకు చెందిన కిశోరిలాల్‌శర్మను అందరూ కెఎల్‌శర్మ అని పిలుస్తారు. 1987లో అమేథికి వచ్చిన ఆయన పార్టీకోసం నియోజకవర్గంలో అప్పటినుంచి కొనసాగుతున్నారు. కెఎల్‌శర్మ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి అత్యంత సన్నిహితునిగా ఉన్నారు. గాంధీ కుటుంబంతో ఆయనబంధం రాజీవ్‌గాంధీ హత్యతర్వాత మరింతగా పెనవేసుకుపోయింది. 1999లో అమేథినుంచి సోనియా గెలుపు వెనుక కెఎల్‌శర్మ పాత్ర ఎంతో ఉందన్నారు. శర్మ అమేథి, రాయ్ బరేలిల్లో పార్టీ వ్యవహారాలను అప్పటినుంచి చూస్తూ వస్తున్నారు.

**వారం - వర్జ్యం**

తేది : 04-05-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
ఏకాదశి రా.8.39, పూర్వాభాద్ర రా.10.06,
వర్జ్యం ఉ.6.50-8.18
దు.ఉ.5.49-7.28
శుభసమయం ఉ.8.29-9.18, సా.4.15-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

**వార్తాఫలం**

మేషం : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వాహనయోగం పొందుతారు.

వృషభం : ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. దైవ చింతన కలిగి ఉంటారు.

మిథునం: వినోదాలలో పాల్గొంటారు. క్రీడల యందు ఆసక్తి కలిగి వుంటారు. వస్తులాభాలు పొందుతారు.

కర్కాటకం :శుభకార్య చర్చలలో పాల్గొంటారు. దైవ దర్శనం చేసుకుంటారు.

సింహం : వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వాహన యోగ సూచన.

కన్య : ఋణాలు కొంత వరకు తీరుస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

తుల : నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

వృశ్చికం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి.

ధనుస్సు: కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

మకరం : వాహనాలు, స్థిరాస్తులు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. శుభవార్తలు వింటారు.

కుంభం : భూలాభం పొందుతారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

మీనం : విందు,వినోదాలలో, చురుకుగా పాల్గొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నిజాంషుగర్ ఫ్యాక్టరీలు త్వరలోనే ఓపెన్

## వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రూ.43 కోట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే3:** రాష్ట్రంలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలు త్వరలోనే తెరుచుకోనున్నాయి. అధికారం చేపట్టినప్పటి నుంచి నాలుగు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు కొలిక్కి వచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు గురువారం సిఎం కార్యాలయం నుంచి విడుదలైన వివరాల మేరకు చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలను వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. అందుకు బ్యాంకర్లు సమ్మతించటంతో ఫ్యాక్టరీల బబాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రూ.43 కోట్లు విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మూతపడ్డ చక్కెర పరిశ్రమల పునరుద్ధరణకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలో జనవరిలోనే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి పాత బకాయిలు, ఆర్థిక ఇబ్బందులపై ఈ కమిటీ పలు దఫాలుగా చర్చలు జరిపింది. బకాయిలు చెల్లింపులకు వన్ టైమ్ సెటిల్మెంట్ అవకాశం ఇవ్వాలని బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. సెప్టెంబర్ 17 లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.43 కోట్లను విడుదల చేయటంతో త్వరలోనే మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీలు తెరిచేందుకు మార్గం సుగమమైంది.

## రాయ్‌బరేలీలో రాహుల్ నామినేషన్‌కు హాజరైన తెలంగాణ సిఎం రేవంత్

**హైదరాబాద్, మే3,ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు రాహుల్‌గాంధీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరైనారు. బేగంపేట విమానశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ,రేవంత్‌రెడ్డి ఇద్దరు కలిసి వెళ్ళారు. మల్లికార్జునఖర్గే ప్రత్యేక విమానంలో రాయబరేలికి వెళ్ళుతూ హైదరాబాద్ బేగంపేట విమానశ్రయంలో ఆగినారు. ఏఐసిసి అధ్యక్షుడికి ప్రభుత్వసలహాదారు హర్కర వేణుగోపాల్ ఎంపి అనిల్ యాదవ్ స్వాగతం పలికారు.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం: 20 మంది దుర్మరణం

**పెషావర్, మే 3:** పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. కారకోమ్ జాతీయ రహదారిపై బస్సు అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో 20 మంది దుర్మరణం చెందినట్లు పోలీసులు వెల్లడించారు. రావల్పిండి నుంచి గిల్గిత్‌కు వెళ్తున్న బస్సు.. గిల్గిత్-బాల్టిస్థాన్‌లోని దయామర్ జిల్లాలో శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో పర్వత ప్రాంతంలో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ బస్సు అదుపు తప్పిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సైనిక హెలికాప్టర్లతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. క్షతగాత్రులను చిలాస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతులసంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

main-3V:main-3V.qxd 04-05-2024 00:07 Page 1



# చంద్రబాబుకి ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులు వచ్చినట్లే: సజ్జలరామకృష్ణారెడ్డి



**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుకి ఓటు వేస్తే మళ్ళీ చీకటి రోజులు వచ్చినట్లేనని ఇప్పుడే ప్రజలకి నరకం చూపిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. 2019 లో అధికారం ఇవ్వలేదని రాష్ట్ర ప్రజల మీద చంద్రబాబు కక్ష పెంచుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టంపై బీజేపీని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. చేతనైతే ముస్లింలకు 4 శాత రిజర్వేషన్ల రద్దుపై చంద్రబాబు తన విధానాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే అలవాటు చంద్రబాబుకు లేదని సజ్జల ఆరోపించారు. ఇటీవల కూటమి నాయకులు విడుదల చేసిన మ్యానిఫెస్టోలో బీజేపీ సహకారం లేదన్నారు. రాష్ట్రంలో పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చంద్రబాబే కారకుడని మండి పడ్డారు. శుక్రవారం వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుని పడ్డారు. మరోసారి అబద్ధాల మ్యానిఫెస్టోతో ఊదరగొడుతున్నారని మండి పడ్డారు. గతంలో చేసిన నాటకం కంటే గొప్ప నాటకం చంద్రబాబు మొదలు పెట్టారని విమర్శించారు. మా మ్యానిఫెస్టోలో అమలు చేయ గలిగే వాటిని మాత్రమే హామీ ఇచ్చామని తెలిపారు. "చంద్రబాబు సొల్లు హామీలని ప్రజలకి తెలుసు. సూపర్ 6 అని 6 నెలల ముందు నుండే ప్రజలని నమ్మించే ప్రయత్నం చంద్రబాబు చేశారు. కోవిడ్ సమయంలో కూడా అభివృద్ధి, సంక్షేమం ఆగలేదు. జగన్ పథకాలు చూసి రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న టీడీపీ దానికి మించి లక్ష కోట్ల పైగా అబద్ధాల హామీలు చంద్రబాబు ఇస్తున్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందనే చంద్రబాబే అంత సంపద ఎలా తెస్తారో చెప్పలేదు. గతంలో రుణమాఫీ, డ్వాక్రా రుణాల రద్దు, సున్నా వడ్డీపై అనేక హామీలు ఇచ్చి చివరికి షరతులు పెట్టి కోత కోశారు. 26 వేల కోట్ల డ్వాక్రా హామీలు చంద్రబాబు అమలు చేయకపోతే మేము అధికారంలోకి వచ్చాక అమలు చేశాము. చంద్రబాబు హామీలు నమ్మితే కొంపకొల్లేరు అవ్వడమే. పథకాలకి అర్హత ఏంటో ముందే చెప్పే దమ్ము చంద్రబాబుకి లేదు. 2014లో నిరుద్యోగ భృతి అని యువతని మోసం చేశారు. వడపోసి కోటి మంది ఉన్న నిరుద్యోగులకి లక్ష 60వేల మందికి ఇచ్చారు.

## రైల్వే ఐఆర్‌టిఎస్ అధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే, మే 03 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్‌టిఎస్ క్యాడర్‌లో పని చేస్తున్న పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిసిఎంగా పని చేస్తున్న ఎం. బసవరాజేను ఆపరేటింగ్ విభాగం జోనల్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం హైదరాబాద్ డివిజన్‌లోని సీనియర్ డిసిఎంగా పని చేస్తున్న వై.బాలాజీ కిరణ్‌ను సికింద్రాబాద్ సీనియర్ డిసిఎంగా నియమించారు. సికింద్రాబాద్ స్టేషన్‌డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ జెడ్ అనిరుద్ అమరిన్‌ను హైదరాబాద్ సీనియర్ డిసిఎంగా బదిలీ చేశారు.

# తిరుమల సమాచారం

## ఈదురుగాలులతో జోరు వర్షం - కూలిన వృక్షం





**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరులపై శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన బలమైన వర్షం కురిసింది. సుమారు 20నిమిషాలపైగా వర్షం పడటంతో వేడివాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీచాయి. ఈదురుగాలులతో వర్షం మొదలవ్వడంతో ఆలయం పరిసరాల్లో ఉన్న చిన్నపాటి షెడ్లు పైన రూఫ్‌లు లేచాయి. వడగళ్ళతో కూడా వర్షం పడింది. బలమైన వర్షం కురవడంతో ఎండ వేడినుంచి భక్తులు ఉపశమనం పొందారు. రెండవరోజు శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు. రెండురోజులు వరుసగా కురుస్తున్న వానలకు తిరుమలకొండ చల్లబడుతోంది. కౌస్తుభం వద్ద ఓ భారీ వృక్షం నేలకొరిగింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం లేదు. సాయంత్రానికి వాతావరణం చల్లటిగాలులు వీచాయి.

## శ్రీవారి సేవలో ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ నరసమ్మ



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ ఆదాయపుపన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎస్.నరసమ్మ శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'భాష్యం' పేరుతో వ్యాఖ్యానం - శాస్త్రోక్తంగా భాష్యకారుల ఉత్సవం ఆరంభం



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంపరంగా మీమాంస గ్రంధానికి "శ్రీభాష్యం"పేరుతో వ్యాఖ్యానం చేయడంతో భాష్యకారుల ఉత్సవాలు ఆరంభమవుతాయి. 19 రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల్లో 12వతేదీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలో భాష్యకార్ల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రామానుజులు జన్మించిన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది ఆలయంలో ఈ సాత్తుమొర నిర్వహిస్తారు. తొలిరోజు శుక్రవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మొదటి గంట తరువాత రామానుజులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీయంగార్లు దివ్యప్రబంధ గోష్టి చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం అసెంబ్లీ వైఎస్సార్సీపీ అభ్యర్థి కిట్టుపై హత్యాయత్నం కేసు



**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణం అసెంబ్లీ సిట్టింగ్ వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిట్టుపై హత్యాయత్నం కేసు నమోదైంది.ఆయనతో పాటు ఆరుగురిపై మచిలీపట్టణం పోలీసులు మొత్తం ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేసారు.బందరు 8వ డివిజన్‌లో కిట్టు నిన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంలో జనసేన పార్టీకి చెందిన కర్రి మహేష్ ఇంటి సమీపంలో కిట్టు ప్రచారం సాగుతుండగా బాణా సంచాను వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు తారా జువ్వలు ఆకాశంలోకి ముదుతుండగా విసిరారు.ఇక్కడ కిట్టు అనుచరులకు,మహేష్ వర్గాల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది.ఇరువర్గాలు దూషణ.భూషణలకు దిగారు.ఒకరిపై ఒకరు దాడులకు తలపడ్డారు.ఇరువర్గాలకు చెందిన వారు పరస్పరం తోపులాటకు దిగారు.దీంతో కొందరు గాయపడ్డారు.వారిలో ఉభయవర్గాలకు చెందిన వారి బట్టలు చిరిగిపోయాయి. ఇరువర్గాల నడుమ గొడవ తీవ్ర తరమవుతున్నా దశలో ఇది గమనించి పోలీసులు వారిని అదుపు చేసారు.మహేష్ ఫిర్యాదు మేరకు కిట్టు, చిలకలపూడి గాంధీ, చిలంకుర్తి వినయ్, శీనయ్య, ధనబాబు. లంకే రమేష్‌ను నిందితులుగా చేర్చారు. కిట్టు మినహా ఈ కేసులో మిగిలిన అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ కేసులో కిట్టు ఎ-1 నిందితునిగా ఉన్నారు.ఇదే సందర్భంగా జనసేన నాయకుడు కర్రి మహేష్‌పై ఇరువర్గాల ఘర్షణలో కులంపేరుతో దూషించారనే వై,నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది.

# అఖిలాండం వద్ద ఇబ్బందులకుగురిచేస్తున్న వీధి వర్తకులు

**- ప్రైవేటు హోటళ్లలో అధిక ధరలు వసూలు చేస్తున్నారు -'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల ఫిర్యాదు**

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఎంతో భక్తివిశ్వాసాలతో దర్శించుకుని ఆలయం వెలుపల అఖిలాండం వద్దకు వస్తే వీధి వర్తకులు భక్తులను ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు అందింది. వీధి వర్తకులను అదుపుచేయండని సూచించారు. తిరుమలలోని ప్రైవేటు హోటళ్ళలో ఆహా పదార్థాలు అధిక ధరలు వసూలుచేస్తున్నారని విశాఖపట్నంకు చెందిన అప్పన్న ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తిరుమలలో ప్రైవేటు హోటళ్లలో ధరల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని, రాష్ట్ర పర్యాటకశాఖకు తక్కువ అద్దెకు నాలుగు హోటళ్ళు కేటాయించామన్నారు. అఖిలాండం వద్ద వీధి వర్తకులను టిటిడి విజిలెన్స్ అదుపు చేస్తారని తెలిపారు. వరంగల్ నుండి శ్రీనివాస్, లింగపల్లి నుండి మహేశ్, బెంగుళూరునుండి నరసప్ప, హైదరాబాద్ నుండి సాయికృష్ణ మాట్లాడుతూ తిరుమలలో టిటిడి ఏర్పాట్లు బాగున్నాయని, వెండి వాకిలినుండి బంగారువాకిలి వరకు తోపులాట ఎక్కువగా ఉంది,వృద్ధులు దివ్యాంగులు,చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిపై ఇఒ సమాధానంగా శ్రీవారి ఆలయంలో మహద్వారం నుండి బంగారువాకిలి వరకు ఒకే క్యూలైన్ విధానంలో భక్తులను దర్శనానికి అనుమతినిస్తున్నాం. విజిలెన్స్,ఆలయ సిబ్బందికి శిక్షణనిచ్చి భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.



శుక్రవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒలు గౌతమి,వీరబ్రహ్మం, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,సిఇ నాగేశ్వరరావుతో కలసి దేశం నలుమూలలనుండి భక్తులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానాలిచ్చారు. హైదరాబాద్‌నుండి హరినాథరెడ్డి, నెల్లూరునుండి దయాకర్ మాట్లాడుతూ 1975వ సంవత్సరం నుండి ఎంతోమంది ఇఒలు చేపట్టిన కార్యక్రమాలు చూశానని, గతంలో పివిఆర్‌కె ప్రసాద్ లాగే టిటిడి ఇఒగా మీరు(ధర్మారెడ్డి)కూడా భక్తులకు చేస్తున్న పలు సౌకర్యాలు, కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. ఇందుకు సమాధానమిచ్చిన ఇఒ అర్థం చేసుకుని ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు. దీనివల్ల మరింతగా భక్తులకు సేవలందిస్తామన్నారు. నంద్యాలనుండి ఈశ్వర్, హైదరాబాద్‌నుండి రవీంద్ర, రుచితదేవి, లావణ్య, వనపర్తినుండి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ శ్రీవారి సేవకోటా ఆన్‌లైన్‌లో విడుదలైన వెంటనే అన్ని తేదీలు బ్లాక్ అవుతున్నాయి.టాంపరింగ్ అవుతోందని, తద్వారా ఇంకా సామాన్యులకు ఎక్కడో పారదర్శకత లోపించిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై ఇఒ స్పందిస్తూ శ్రీవారి సేవ ఆన్‌లైన్ అప్లికేషన్ ఎంతో పారదర్శకతతో రూపొందించబడింది. ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్‌నుండి నాగేశ్వరరావు మాట్లాడుతూ గోవిందకోటి పుస్తకాలను రెండు సార్లు రాశానని, శ్రీవారి దర్శనం కల్పించాలని కోరారు. దీనిపై సమాధానంగా తిరుమలలోని ఆర్జితం పేష్కార్ కార్యాలయంలో పుస్తకాలను అందజేయాలని, మీకు దర్శనం కల్పిస్తారని తెలిపారు. హైదరాబాద్‌నుండి సూర్య, మహేశ్ మాట్లాడుతూ దర్శనం టిక్కెట్లు బుక్ చేసుకున్నామని, గదులు ఆన్‌లైన్‌లో దొరకలేదన్నారు. ఇందుకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఆన్‌లైన్‌లో 50శాతం గదులు విడుదల చేస్తున్నామని,

గదులు దొరకకపోతే తిరుమలలోని సిఆర్‌ఓ కార్యాలయంలో నమోదు చేసుకుని గదులు పొందవచ్చన్నారు. తిరుపతిలో కూడా గదులు పొందే అవకాశం ఉందన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో కిరణ్‌కుమార్‌రెడ్డిని ఓడించాలి

## రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**మదనపల్లె, మే 3 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రికిరణ్‌కుమార్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం బెంగుళూరు రోడ్డులోని రెడ్డిసంఘం కార్యాలయంలో ఆసంఘం అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన రెడ్డిసంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు కారకుడైన కిరణ్‌కుమార్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పి వైకాపాను ఆదరించాలన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచి కేంద్ర నాయకులతో కుమ్మకై ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన జైలులో పెట్టించడం జరిగిందన్నారు. దొడ్డి దారిన ముఖ్యమంత్రి అయిన ఆయన రాయల సీమకు చేసింది శూన్యం. పదేళ్ళుగా మిథున్‌రెడ్డి రాజంపేట పార్లమెంట్ నియో జకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మదనపల్లెలో బిటి కళాశాలను యూనివర్శిటి, మదనపల్లె-మొలకలచెరువు డబుల్ రోడ్డు నిర్మాణం, మెడికల్ కళాశాల, కేంద్రీయ విద్యానిలయం, హంద్రీ-నీవావెడల్పు, ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.

# జూన్ 1నుండి 5వరకు తిరుమలలో హనుమత్ జయంతి ఉత్సవాలు

**- వేసవిసెలవుల రద్దీకి తగ్గట్లు భక్తులకు ఏర్పాట్లు - టిటిడి ఇఒ ధర్మారెడ్డి**

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలోని మరోఆధ్యాత్మిక క్షేత్రం ఆకాశగంగ వద్ద బాలాంజనేయస్వామి ఆలయంలో జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదు రోజులపాటు హనుమత్ జయంతి ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 1వతేదీ శనివారం వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామికి విశేషంగా తిరుమంజనం, 7వమైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామికి పూజా కార్యక్రమాలు జరుగుతాయి. హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్దఉన్న బాలాంజనేయస్వామికి విశేష అభిషేకం,పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. హనుమంతుని జన్మవిశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలో అంజనాద్రి,ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచారపరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో కలసి వేసవిసెలవుల రద్దీ ఏర్పాట్లు, హనుమత్‌జయంతి ఉత్సవాలు నిర్వహణ, తిరుపతి పరిసరాల్లోని ఆలయాల్లో ఉత్సవాలు వాటిపై వివరించారు. తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో జూన్ 2వతేదీ ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుంది. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేదపండితులు పారాయణం చేస్తారు. వేసవిసెలవుల్లో వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. వైకుంఠమ్ క్యూలైన్ల్లు, కంపార్టుమెంట్లలో భక్తులకు నిరంతరాయంగా పాలు,మజ్జిగ, తాగునీరు. అల్పాహారం, అన్నప్రసాదాలు, వైద్య సౌకర్యాలను అందిస్తున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో,భక్తుల సంచారం ఉండే అన్ని ప్రాంతాల్లోనూ ఎండ వేడినుండి ఉపశమనం కల్పించేందుకు చలువ పందిళ్ళు, చలువసున్నం, కార్పెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటి కప్పుడు నీటిని పిచికారి చేస్తున్నామన్నారు. నారాయణగిరి ఉద్యానవనాలు, ఆలయం పరిసరాల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటుచేసి సేద దీరేందుకు చూస్తున్నాం. టిటిడి విద్యాసంస్థల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. తిరుపతిలోని బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రుల్లో వైద్యసేవలకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అభినందించారన్నారు. ఈనెల 17వతేదీ నుండి 21వరకు పద్మావతి పరిణయోత్సవాలు, మే 21నుండి 23వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. 23న తిరుపతి కపిలేశ్వర ఆలయంలో పత్రపుష్పయాగం నిర్వహిస్తామన్నారు. అన్నమయ్య జయంతి వేడుకలు వైభవంగా జరుపుతామన్నారు. ఏప్రిల్‌నెలలో 20.17లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 101.63కోట్లు రూపాయలు కానుకల రూపంలో హుండీ ఆదాయం లభించింది. 94.22లక్షల లడ్డూలు విక్రయించారు. తిరుమలలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, అందుకు తగ్గట్లు పూర్తి స్థాయిలో సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, ఎస్ఇ2 జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం

## - యువగళం సభలో నారా లోకేష్



యువగళం సభలో నారా లోకేష్‌తో బైరెడ్డి శబరి, ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి:** మెగా డీఎస్సీపైనే తొలిసంతకం చంద్రబాబు నాయుడు చేస్తారని యువనేత నారా లోకేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నంద్యాలలో నిర్వహించిన యువగళం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైజాగ్‌ను ఐటిహాబ్‌గా మారుస్తామని, నంద్యాలను సీడ్ హాబ్‌గా మారుస్తామని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు రూ.3 వేలు నిరుద్యోగభృతి ఇస్తామన్నారు. నంద్యాలలో రూ.1700 కోట్ల అభివృద్ధిపనులతో పాటు టిడ్కో ఇళ్ళు నిర్మించామన్నారు. పోచా బ్రహ్మానందరెడ్డి కల్తీ పత్తివిత్తనాల వల్ల ఎంతో మంది నష్టపోయారన్నారు. సండే ఎమ్మెల్యేను ఇంటికి పంపండని పిలుపునిచ్చారు. ఆంధ్రుడా మేల్కో ఎన్నాళ్ల ఉద్యోగం కోసం హైదరాబాద్, బెంగుళూరు వైపు చుస్తారన్నారు. అభివృద్ధి అంటే బటన్‌నొక్కడం కాదు, పరిశ్రమలు తేవాలి, యువతకు జాబ్ రావాలంటే బాబురావాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో సిఏఏకు అనుకూలంగా వైసీపీ ఎంపీలందరు ఓటు వేశారని ఇప్పుడు బయటకు వచ్చి మైనార్టీలకు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. తనపై వైసీపీ ప్రభుత్వం ఎన్నో తప్పుడు కేసులు పెట్టిందని చంద్రబాబును అన్యాయంగా 53 రోజులు జైల్లో ఉంచారని బాంబులకే భయపడని బాబు జగన్ కేసులకు భయపడతారా అని ప్రశ్నించారు. నంద్యాల అబ్దుల్ కలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా వేధించారని పోలీస్ కానిస్టేబుల్‌ను చంపితే దిక్కులేదన్నారు. మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీకి సాధ్యమన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను నంద్యాల ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగుల కోసం విదేశీ విద్య పథకాన్ని తిరిగి తీసుకువస్తామన్నారు. రైతులకు ఇబ్బందిగా మారే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసి పాతవిధానాన్ని కొనసాగిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

# రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు

## - మంత్రి బొత్స సత్యనారాయణ



**విశాఖపట్నం,మే 3:** చంద్రబాబుకొచ్చేవన్నీ దిక్కుమాలిన ఆలోచనలేనని మంత్రి బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. ప్రస్తుతం జరుగుతున్న పింఛన్ల రాద్ధాంతమే ఇందుకు నిదర్శమని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో విప్లవాత్మక మార్పులతో, సంస్కరణలతో పాలన జరిగిందని స్పష్టం చేశారు. ఇవన్నీ యథాతథంగా కొనసాగాలంటే జగన్‌ని మళ్ళీ సీఎం చెయ్యాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పింఛన్లు సకాలంలో అందకుండా చేసిన వారికీ, చేయించిన వారికీ పింఛన్ల కోసం ఎండల్లో పడిగాపులు కాసి ప్రాణాలు కోల్పోయిన వారి ఉసురు తగులుతుందని బొత్స శాపం పెట్టారు. సినిమాలు చేసుకునే వాళ్ళకి వాస్తవ పరిస్థితులు, పేదల కష్టాలు ఏం తెలుసని, ఎలా తెలుస్తాయని మంత్రి బొత్స వ్యాఖ్యానించారు. తండ్రి పేరు చెప్పి బతికిన వాడు, ఇంకా చెప్పుకుని బతుకుతున్న వాడు బాలకృష్ణకి అసలు ఏం తెలుసని తమ మీద విమర్శలు, ఆరోపణలు చేస్తున్నాడని ప్రశ్నించారు. తమ మీద ఆరోపణలు చేసే ముందు తన పక్కనే ఉన్న అశోక్ గజపతి రాజు కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఏం వెలగబెట్టారో అడిగి తమ గురించి మాట్లాడి ఉంటే బావుండేదని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రా జిల్లాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందీ అంటే అది తమ హయాంలోనే అని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రా జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో తమ ముద్ర అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ చిరస్థాయిగానే ఉంటుందని విస్పష్టంగా పేర్కొన్నారు.

## కిరాణా షాపుల్లో గ్యాస్ సిలిండర్ల నిల్వపై కేసులు నమోదు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 3, ప్రభాతవార్త:** విజిలెన్స్ రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో డోమెస్టిక్ (గృహ) సిలిండరు ్లను అక్రమంగా నిల్వపై కేసులు నమోదు చేశారు. దీనికి సంబంధించి విజిలెన్స్ అధికారులు తెలిపిన ప్రకారం..యూఆర్ఎల్ ట్రేడర్స్ నందు ఐదు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు, శ్రీ సాయి దత్తా కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ నందు మూడు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు, విజయదుర్గా మిల్స్ ఏజన్సీస్ నందు మూడు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు, శ్రీదుర్గా శ్రీనివాస జనరల్ కిరాణా స్టోర్స్ నందు నాలుగు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును, దేవర పేర్రాజు షాపు నందు ఏడు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును మొత్తం ఐదు షాపుల నందు 22 రెండు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును అక్రమంగా నిల్వ ఉంచిన కారణంగా వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మొత్తం 22 సిలిండర్లును సిఎస్‌డిటి శంఖవరం స్వాధీన పర్చుకుని సంబంధిత షాపుల యజమానులపై య/ఎస్ 6ఎ ఆఫ్ ఇ, సీ-చట్టం 1955 అండ్ఎల్పిజ (సరఫరా అండ్ పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసులు నమోదు చేశారు.

# భూ హక్కు చట్టం పై టిడిపి అండ్ కో దుష్ప్రచారం : డిప్యూటి సిఎం రాజన్నదొర

**సాలూరు, మే 3 ప్రభాతవార్త:** చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా భూ హక్కు చట్టంపై తప్పుడు ప్రచారం చేస్తూ వైసీపీ ప్రభుత్వంపై బురద జల్లుతోందని, వారిపై ఎన్నికల కమిషన్ క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17 వేల రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని అందులో ఆరు వేల గ్రామాల్లో బ్రిటీష్ కాలంలో రీ సర్వే చేయడం జరిగిందని దీని వల్ల ఎవరి భూములు వారికి సరిహద్దులతో స్పష్టంగా ఏర్పాటు చేయడానికి వీలవుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. అలాగే ఐవిఆర్ఎస్ వీడియో కాల్స్‌తో ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం చేసిన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు.

# చంద్రబాబు మాటలకు చేతలకు పొంతన ఉండదు: పేర్నినాని

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్రంగా మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. చంద్రబాబు చెప్పేవన్నీ మాయ మాటలేనన్నారు.కూటమి మేనిఫెస్టోలో మోడీ ఫోటో మాయమైందన్నారు.ఇప్పుడు ఇంకొకరిది కన్పించడంలేదన్నారు., మీడియాతో శుక్రవారం పేర్నినాని మాట్లాడుతూ సీఎం జగన్ జనం గుండెల్లో గూడు కట్టుకున్నారని పేర్నినాని అన్నారు. జగన్ సర్కారును కూలదోయడానికి కూటమి ఏర్పడిందని..మాయమాటలతో ప్రజలకు మోసం చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తున్నారని, ఆయన ఎద్దేవా చేశారు. చంద్ర బాబు ముగ్గురు ఫోటోలతో కూటమి అని బయల్దేరాడని..మేనిఫెస్టో నాటికి మూడు ఫోటోలు కాస్తా రెండు ఫోటోలయ్యా యన్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఫోటో కుడా లేదన్నారు. అప్పుడే వెన్నుపోటు స్టార్ట్ అయిందన్నారు. సూపర్ 6 అంటూ ఇంటింటికీ పాంప్లెట్లు పంచారని..ఇప్పుడేమో మేనిఫెస్టోకు బీజేపీ ఆర్థిక అనుమతులు లేవంటున్నాడన్నారు.

చంద్రబాబు ఇచ్చిన ప్రకటనల్లో ఇప్పుడు పవన్ ఫోటో మాయం చేశాడని ఆయన అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలో ఫోటోలతో పాటు హామీలు కూడా ఒక్కొక్కటి మాయమవుతాన్నాయని ఎద్దేవా చేశారు. నాలుగు వేల పెన్షన్ అంటూ ఇంటింటికీ తిరిగి ఇచ్చిన ప్రకటనలో అసలు పెన్షనే లేకుండా ఎత్తేశారని పేర్ని నాని ఎద్దేవా చేశారు.

వార్త

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

-ఎమర్సన్

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఏదో రూపంలో అవినీతి పెరుగుతుందే తప్ప తగ్గడంలేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే కొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగువేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశవ్యాప్తంగా కానీ తెలుగు రాష్ట్రాల్లో కానీ అవినీతిని అదుపు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పదేపదే పాలకులు ప్రకటిస్తున్నారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు నడుం బిగించినట్లు చెప్పుకుంటున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో అవినీతి పెరిగిపోతున్నది. కింది స్థాయిలో చిరు ఉద్యోగుల్లో ఉన్న అవినీతిని అదుపు చేసేందుకు దాడులు చేసి, వల పన్ని పట్టుకొని కొన్ని చర్యలు తీసుకుంటున్నా ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. అవినీతి రెండు,మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతును బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ అది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతి అరికట్టడానికి పాలకులు కొంత కష్టపడాల్సి వస్తుంది. మరొకరకం అవినీతి బాహాటంగా ప్రజల ముందు వికృత రూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అదే ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుంది. గతంలో పాలించిన నేతలు కొందరు అలా అప్రతిష్ట పాలైన విషయం అందరికి తెలిసిందే.ఏయే విభాగంలో బహిరంగ అవినీతి జరుగుతుందో పాలకులకు తెలియంది కాదు. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో అవినీతి పెరగడం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చి పెడుతుంది. కష్టపడకుండా వీలైనంత తొందరగా లక్ష్మీపతులు కావాలని దురాశే ఉన్నతస్థాయిలో పెరిగిపోవడం కొందరి అధికారుల్లో ఆశ మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలో పడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. రాజకీయ అండ దండలుంటే తమను ఏమీ చేయలేరనే ధైర్యం కొందరిలో పెరిగిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇందులో పరువు, ప్రతిష్ట గురించి ఆలోచించడం లేదు.దానికి తగ్గట్టుగా ఈ విషయంలో పాలకులు మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో నిక్కచ్చిగా వ్యవహరించకపోవడం వల్ల అవినీతిపరులకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. దిగజారిపోతున్న ఈ మానవతా విలువల పట్ల నిజాయితీపరులు అధికారుల వేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. పోలీసు, రెవెన్యూశాఖలతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి కూడా భిన్నంగా లేదు.ధర్మాస్పత్రుల్లో ఉచిత చికిత్స కరవైపోతున్నది. ఇక ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కరవు వచ్చినా, వరదలు వచ్చినా చివరకు సంక్షేమ కార్యక్రమాల్లో కూడా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులున్నా ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాల్లో ఉన్న లొసుగులు, దర్యాప్తుల్లో జరుగుతున్న జాప్యం అవినీతిపరులకు కల్పతరువులుగా మారుతున్నాయి. అవినీతి శాఖ అధికారులు కూడా చిన్నచిన్న ఉద్యోగులనే వలవేసి పట్టుకుంటున్నారే తప్ప పెద్దపెద్ద చేపల జోలికి వెళ్లే సాహసం చేయడం లేదు. అందుకు చట్టపరంగా వారికి ఉన్న ఇబ్బందులు వారికి ఉన్నాయి. ఈ అవినీతిని కొంతవరకైనా నియంత్రించాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే ఉన్నతస్థాయి నుంచే ఈ శుద్ధి ప్రారంభించాలి. పెద్దపెద్ద పదవుల్లో కీలకస్థానాల్లో ఉన్న అవినీతిపరులపై చర్యలు తీసుకోగలిగితే కిందిస్థాయిలో కొంత భయం భక్తులు ఏర్పడతాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతి అరికట్టేందుకు ప్రయత్నం జరిగింది. ఆ ప్రభావం కొంతకాలం కన్పించింది. ముఖ్యమంత్రికి తెలుస్తుందేమోనన్నభయం ఆనాటి నాయకుల్లో ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల ఆర్థికపరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. వేలాది రూపాయలు వడ్డీ రూపేణ చెల్లిస్తున్నారు. ఇందులో ప్రతిపైసా ప్రజలే చెల్లిస్తున్నారనే వాస్తవాన్ని పాలకులు విస్మరించరాదు. ఇలా అప్పులు తెచ్చుకుంటున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.అవినీతి అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా, పన్నుల రూపేణా ప్రజల ముక్కుపిండి ఎన్ని వేలకోట్ల రూపాయలు వసూలుచేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.



మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య గానీ, గొప్ప అధికారంగానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

ప్లినీ



అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

శ్రీ రమణ మహర్షి

## ప్రజావాక్కు



### తిరుమలకు పోటెత్తుతున్న భక్తజనం

నిత్యం వేలాదిమంది అశేష జనభక్తకోటి సందర్శించే తిరుమల తిరుపతి దేవస్థానం వైభవాన్ని,అత్యంత మహిళానితమైన ఆ ఏడుకొండలవాడు, తెల్లనామాల వాడు, వడ్డీ కాసులవాడు, ఎల్లరు ఏలేటి వాడు, శంఖు చక్రాలవాడు ఇక్కడ అవతరించిన అత్యంత అపూరమైన గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రం.నిత్యం లక్ష మంది భక్తుల దాకా సందర్శించే ఈ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అశేష జనభక్త సముహరానికి ఉచిత కాలేజీ, ఉచిత దర్శనం, ఉచిత భోజనం, ఉచిత ప్రసాద వితరణ, తాగునీరు ఇలా ఎలాంటి ఇబ్బందులు, లోటులేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఎంతోఅంకితభావంతో, దృఢదీక్షతో తమ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమధ్యకాలంలో కరోనా తగ్గుముఖం పట్టడంతో తిరిగి మళ్లీహిందూ భక్త ప్రభంజనం ఈ ఏడుకొండలవాని, నారాయణుని వద్దకు పోటేత్తడం ప్రారంభమైంది.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో జూన్ నుండి వ్యవసాయ పనులు ప్రారంభం కానున్నాయి. ఈలోపు రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ బిసి మహిళ రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించాలి. ఒకఎకరం భూమి కలిగిన ఎస్సీ,ఎస్టీ మహిళా రైతులకుప్రాధాన్యత కల్పించాలి.వ్యవసాయరంగంలో నూతన సంస్కరణలో భాగంగా అధిక దిగుబడులు సాధించడానికి గాను సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందించాలి.

-రాపాక రవీందర్, జనగామ

### ఆలోచించి ఓటు వేయాలి

ఎన్నికలు జరిగే ప్రతిసారీ రాజకీయపార్టీలు మతిపోయే హామీలు ఇస్తుంటారు. ఈ హామీలు చాలా వరకు నీటి మూటలేనని మనలో చాలా మందికి తెలుసు. నిజంగా వీటిని అమలు చేయాలంటే కావాల్సిన కోట్లాది రూపాయలు కావాలి. ఏ ఒక్కపార్టీ కాని, ఏ ఒక్క నాయకుడికి, వ్యక్తిగత లేదా పార్టీ సంపదలోంచి ఖర్చు చేయరని అందరికీ తెలుసు. ఎప్పటికైనా ఈ ఖర్చు అంతా ప్రత్యక్షంగా, పరోక్షంగా పన్నుల రూపంలో ప్రజలే చెల్లించాలి. అందుకే పోటీ చేస్తున్న అభ్యర్థులలో మంచి వాళ్లకి ఓటు వేస్తే మన ఓటు సార్థకం అవుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మద్యానికి బానిసవుతున్న యువత

ఈ మధ్యకాలంలో యువత విపరీతంగా మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటూ ఉన్నారు. ఒకప్పుడు నలుగురు మిత్రులు కలిస్తే టీ,కాఫీ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ ఆనందించేవారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. నలుగురు మిత్రులు కలిస్తే డజన్ బీర్లు, లేదా ఫుల్ బాటిల్ గుంజుడే అయింది. ఆల్కహాలు తాగేవారు వారు ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రాణాంతకర వ్యాధుల బారిన పడు తుండటం జరుగుతుందని డాక్టర్స్ హెచ్చరిస్తూ ఉన్నారు. ముఖ్యంగా మద్యపానం మితిమీరి సేవించే వారికి వారి కాలేయం అత్యంత త్వరితగతిన దెబ్బతినడం ఖాయం. దీనినే లివర్ సిర్రోసిస్ అని అంటారు. దీని బారిన పడిన వారిని కాపాడటం కష్టం అని, కొన్నిసార్లు కాలేయ మార్పిడి సైతం చేయాల్సి వస్తుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణులు చెబుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### జనాభా నియంత్రణే మార్గం

ఇటీవల యుఎంఎఫ్‌పిఏ వారు భారత జనాభా 144 కోట్లకు చేరిందని త్వరలో ప్రథమస్థానానికి కూడా భవిష్యత్తులో చేరవచ్చని తెలియచేశారు.అందులో వయస్సులవారీగా శాతం ఇచ్చారు. కరోనా, ఇతర ప్రాణాంతక వ్యాధులతో జనం మరణాలు జరిగినా, సహజ ఆయుర్దాయం తగ్గినా ఈ పరిస్థితి ఉంది. అయితే ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు దేశంలో నిరుద్యోగ పరిస్థితిపై అవగాహనలోపం, అంధ విశ్వాసాలు, కుటుంబ పరిమితులు, నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, మగ సంతానంపై మోజు, అనారోగ్య కారణాల వల్ల వృత్తిలో ప్రతికూలత ప్రధాన వాస్తవ కారణాలుగా ఉంటోంది. కుటుంబ నియంత్రణ పాటించే ఉద్యోగులకు ఇస్తున్న పారితోషికం పెంచడం మంచిదే. ప్రతి పౌరుడు కర్తవ్యం అని గుర్తెరగడం ఎంతో జనాభా నియంత్రణకు సహకరిస్తుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ప్రతి ఇంటికి ఇంకుడు గుంత

ఈ వేసవికాలం నీటి కొరతతో ప్రజానీకం ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం ఎండలు తీవ్రతరం కావడంతో బోరు బావులు ఎండిపోతున్నాయి. దీంతో గ్రామీణ,పట్టణప్రాంతాలలో నీటి సమస్య ఏర్పడింది. భూగర్భజలాలు రోజురోజుకి అడుగంటిపోతున్నాయి. ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలి. అంటేప్రతిఇంటికి ఇంకుడుగుంత తప్పనిసరి చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎన్నికల కమిషన్ ప్రతిష్టను దిగజార్చొద్దు!

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పాక్షికతలపై నీలినీడలు కమ్ముకోవడం అత్యంత ప్రమాదకరం. ఎన్నికల నిర్వాహణలో యధేచ్ఛగా జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేసే ప్రయత్నాలకు ఎక్కడో ఒక దగ్గర శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుందేమో.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారే కాదు నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ ప్రహసనంగా మారిపోతున్నది. ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడితే గలవారిదే బర్రె అన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలని ఆరాటపడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బు ఉన్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నది. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపు లేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో మద్యం ఏరులా పారించో అవీఇవి కాకపోతే భయపెట్టి, బతిమాలో, ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకల విన్యాసాలు చేస్తున్నారు. ఆ పార్టీ, ఈపార్టీ అనికాదు. అవకాశం ఉన్న చోట దాదాపు అన్ని రాజకీయ పార్టీలు అదేపంథాలో నడుస్తున్నాయి. అంతేకాదు అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమతమ ఆస్తులను కాపాడుకునేందుకు కొందరు విస్తరించేందుకు ఇంకొందరు, సంఘంలో గౌరవ ప్రతిష్టలు ఉంటాయనే భావంతో మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారే తప్ప త్రికరణశుద్ధిగా ప్రజాసేవ తపనతో అడుగు పెట్టేవారు కనుమరుగైపోతున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటి వారికే కొన్నిసందర్భాల్లో పార్టీకి కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నారు. ఆర్థిక, అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితి కన్పించడం లేదు. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలిచ్చే పార్టీ నేతలే టికెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లో వారికున్న కులబలమెంత? ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సమగ్రంగా సేకరించి వాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు. ఇక కప్పదాట్లకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. ఎప్పుడు ఎవరు ఏ పార్టీ నుంచి ఎటు దూకుతారో? ఎవరు ఎవరితో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటారో రాజకీయ పండితుల ఊహలకు కూడా అందడం లేదు.ఎంతో రాజకీయ అనుభవం ఉందని సీనియర్లుగా చెప్పుకుంటున్న నేతలుకూడా చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలు మార్చివేస్తుండడంతో ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు. ఫలితంగా రాజకీయ రూపురేఖలే మారిపోతున్నాయి. పార్టీ టిక్కెట్టుతో నామినేషన్ దాఖల్ చేసి స్క్రూటినీ, అంతా ముగిసిన తరువాత నామినేషన్ ఉపసంహరించుకొని ప్రత్యర్థి పార్టీతో చేతులు కలిపి ఏకగ్రీవ ఎన్నికకు చేయూతనిచ్చే కొత్తరకం నేతలను ఏమనాలి? ఇలాంటి నేతలుంటే ప్రజాస్వామ్యం ఎలా బతికి బట్టకడుతుంది? పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాటపోరాటాల్లో నేతలు చేయని అక్రమాలంటూ ఉండవు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎక్కడ, ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఎంతపెద్దన ఎత్తున డబ్బులు వెదజల్లుతున్నారో మద్యం పారిస్తున్నారో అందరికి తెలిసిందే. వాస్త వంగా ఆర్థికస్తోమతతో సంబంధం లేకుండా అభ్యర్థులందరికి సమాన అవకాశాలు కల్పించేలా చూడడానికి వారి ఎన్నికల ప్రచార ఖర్చుపై ఎన్నికల కమిషన్ నియంత్రణ పెట్టింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 77 (1) ప్రకారం అభ్యర్థులు తమ ప్రచార ఖర్చులకు సంబంధించిన లెక్కలు పక్కాగా నిర్వహించాలి. నామినేషన్ వేసిన తేదీనుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటిని కొనసాగించాలి. ఎన్నికలు ముగిశాక ఇసికి సమర్పించాలి. స్వతంత్ర భారత తొలి సార్వత్రిక ఎన్నికలు 1951-52లో జరిగాయి. ఆ మొదటి ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థికి ఖర్చు పరిమితి ఇరవైఐదువేలుగా ఈశాన్య రాష్ట్రాల్లో పదివేలుగా నిర్ణయించారు.1971లో ముప్పైఐదువేలకు పెరిగి 1980లో లక్షకు చేరుకున్నది. ఆ తర్వాత 1984లో పెద్ద రాష్ట్రాల్లో



ఒకటిన్నర లక్ష, చిన్న రాష్ట్రాల్లో ఒక లక్షముప్పైవేలుగా నిర్ధారించారు. కేంద్రపాలిత ప్రాంతాల్లో మాత్రం యాభై వేలకే పరిమితం చేశారు. 1996 లో దీన్ని పెద్ద రాష్ట్రాల్లో నాలుగున్నర లక్షలు, 1998లో ఏకంగా పదిహేను లక్షలకు పెంచారు. 2004లో ఇరవైఐదు లక్షలకు చేరింది. ఆ తర్వాత దశాబ్దకాలం పాటు పెరగకపోయినా 2014లో డెబ్బైలక్షలకు పెరిగింది. మళ్లీ 2022లో ఈ పరిమితి తొంభైఐదు లక్షలుగా నిర్ధారించారు. అరుణాచల్ ప్రదేశ్, గోవా, సిక్కిం రాష్ట్రాల్లో డెబ్బైఐదు లక్షలకు పెంచారు. అలాగే పెద్ద రాష్ట్రాల్లో అసెంబ్లీ అభ్యర్థి నలభైలక్షలు, చిన్న రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది లక్షలు ఖర్చుపెట్టవచ్చు. అయితే వాస్తవంగా పెడుతున్న ఖర్చు ఎంతో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. కొన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో రెండు, మూడు వందలకోట్ల ఖర్చు పెరిగిపోతున్నది. పంపిణీ చేస్తున్న మద్యం విలువ కూడా దేశవ్యాప్తంగా వేల కోట్లల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో ఈ అక్రమాలు జరపకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులు ఉన్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని, చట్టాలకు మరింత పదును పెట్టాలని డిమాండ్ చాలా కాలంగానే ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? ఎన్నికల కమిషన్ రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నది. అయితే వాస్తవంగా ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ కమిషన్ నిర్వహణలో జరుగుతున్నాయి. ఆదిలో ఏకసభ్య కమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు?ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాలు స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. అయితే ఈ నియమావళిని దాదాపు చాలా కాలంపాటు అటు ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారని చెప్పొచ్చు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎక్కడలేని గుర్తింపు,ప్రాముఖ్యత వచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతి నిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపెట్టారు. 1990 డిసెంబరు నుంచి 96 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న టి.ఎన్.శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు తీసుకువచ్చారు. ఇసిస్వయం ప్రతిపత్తి, సమ గ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలుపట్టించారు. చివరకు కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూల నుంచి కనిపెట్టి వారు చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనూ, వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు.నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం ఎవరు వ్యవహరించినా చర్యలు తీసుకో వడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజ వేయలేదు.ఆ మధ్య ఎన్నికల కమిషన్ ఎంపికకు కొలీజియం అనే వ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వాజ్యాన్ని విచారిస్తూ శేషన్ నిర్భయత్వాన్ని, నిష్పాక్షికతను ప్రశంసిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్.జోసఫ్ ప్రస్తావించారు. అటువంటి ప్రధాన ఎన్నికల కమిషన్ మళ్లీ రావాలని వ్యాఖ్యానించారు.ఎన్నికలు వచ్చినప్పుడల్లా శేషన్ ప్రస్తావన వస్తూనే ఉన్నది. ఆయన ఆనాడు తీసుకున్న చర్యలపై చర్చ జరుగుతూనే ఉన్నది. ఏదిఏమైనా శేషన్ ముందుగాని, ఆ తర్వాత వచ్చిన ఎన్నికల కమిషనర్లు అంత సమర్థవంతంగా వ్యవహ రించలేకపోయారనే చెప్పొచ్చు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పాక్షికతలపై నీలినీడలు కమ్ముకోవడం అత్యంత ప్రమాదకరం.ఎన్నికల నిర్వాహణలో యధేచ్ఛగా జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేసే ప్రయత్నాలకు ఎక్కడో ఒక దగ్గర శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుందేమో. ●

# ఏక పక్షంగాలేని ఎపి రాజకీయం

శిరందాసు నాగార్జున

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు ఈసారి ఎవరి అంచనాలకు అందని విధంగా ఉన్నాయి. వివిధ సంస్థల సర్వేల ఫలితాలు నమ్మే విధంగా లేవు. కొన్ని ఏకపక్షంగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆయా పార్టీల తరపున ఆ సర్వేలు ప్రకటిస్తున్నట్లుంది. టిడిపి, బిజెపి, జనసేనతో జతకట్టి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పొత్తుతో పోటీ చేస్తోంది. వైసీపీ మాత్రం గతంలో మాదిరే ఒంటిరిగానే పోటీ చేస్తోంది. ఎన్నికలంటే విమర్శలు, ప్రతివిమర్శలు, వ్యక్తిగత విమర్శలు తారాస్థాయిలో వస్తుంటాయి. ఈ మధ్యకాలంలో ఎపిలో రాజకీయ విమర్శల్లో భరించలేని బండబూతులు కూడా వచ్చేశాయి. ఈ ఎన్నికలు ధనవంతులకు, పేదలకు మధ్య యుద్ధం. తాము సిద్ధం' అని వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీని ఓడించాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. ఏదిఏమైనా ఈసారి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రాజధాని అమరావతి, మూడు రాజధానుల అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని మనకు స్పష్టంగా తెలుస్తోంది. వివిధ పార్టీల ఆలోచనలు క్లుప్తంగా పరిశీలించినట్లయితే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన పేదలతోపాటు క్రైస్తవులు, ముస్లింలు,బిసిలు, ఎస్టీలు, ఎస్సీలు, కాపులు, సిఎం సామాజిక వర్గంవారు, వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది మాకు ఓట్లు వేస్తారు. బిసి, ఎస్టీ, ఎస్సీలలోని అన్నికులాల వారిని గుర్తించి, ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పించాం. ఉప ముఖ్యమంత్రి దగ్గర నుంచి రాజ్యసభ,శాసనమండలి సభ్యుల పోస్టులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో సామాజిక న్యాయం పాటించాం. అభివృద్ధి వికేంద్రీకరణ, మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం. లోక్‌సభ, శాసనసభ సీట్ల విషయంలో కూడా బిసిలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమేగాక, ఎస్సీ,ఎస్టీ, ముస్లింలు, మహిళల విషయంలో కూడా సామాజిక న్యాయం పాటించాం. వారికి 50శాతం సీట్లు కేటాయించాం. ఇవే మమ్మల్ని రెండవ సారి విజయతీరాలకు చేరుస్తాయి అని వైసీపీ భావిస్తోంది. ఉద్యోగులు, పోలీసులు, ఉపాధ్యాయులు, బిసిలు, ఎస్టీలు, ఎస్సీలు కాపులు చంద్రబాబు సామాజిక వర్గం వారు, మధ్య, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు మాకు ఓట్లు వేస్తారు. మూడు రాజధానుల పేరుతో ఏపికి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి. అమరావతితోపాటు రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. వైసీపీ పాలనలో అవినీతి రాజ్యమేలుతోంది. ఇసుక, మద్యం, మైనింగ్, గంజాయి ద్వారా వైసీపీ నేతలు కోట్ల రూపాయలు గడించారు. అన్నివర్గాల ప్రజలకు వేధింపులు ఎక్కువైపోయాయి. పోలీసుల రాజ్యం కొనసాగుతోంది. విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి, ఉపాధి టిడిపితోనే సాధ్యం. ఈఅంశాలే మమ్మల్ని గెలిపిస్తాయి అని టిడిపి నమ్మకంతో ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని ఎపిలో పెద్దగా లెక్కలోకి తీసుకోవలసిన అవసరం లేదు. పార్లమెంట్ తలుపులు మూసి, చర్చ లేకుండా అన్యాయంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీవిభజించిందన్న అభిప్రాయంతో ఎపిప్రజలున్నారు. అలాగే కమ్యూనిస్టుల పరిస్థితిరాష్ట్రంలో బాగాదిగజారిపోయింది. వారు ఒక్కస్థానంలో కూడా గెలిచే పరిస్థితిలేదు. రాజకీయ, సామాజిక, ట్రేడ్‌యూనియన్, విద్యార్థి యూనియన్, అన్ని వర్గాలలో ఉద్యమాల తీవ్రత తగ్గడం, అత్యధిక మంది నేతల ప్రవర్తన తదితర కారణాల వల్ల సిపిఐ, సిపిఎం బాగా క్షీణించాయి. టిడిపి,బిజెపి, జనసేన పొత్తుల విషయానికి వస్తే అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. బిజెపితో పొత్తు పెట్టుకోవడం టిడిపిలో, రాష్ట్ర ప్రజలలో ఎక్కువమందికి ఇష్టంలేదు. ఈ పొత్తు వల్ల ముస్లింలు అత్యధికమంది టిడిపికి దూరమయ్యే అవకాశం ఉంది. ప్రత్యేకహోదా ఇవ్వకపోవడం,విశాఖస్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, వంటి అంశాల విషయంలో రాష్ట్ర ప్రజలు బిజెపి అంటే మండిపడుతున్నారు. అంతేకాకుండా వైసీపీతో బిజెపికి లోపాయికారీ ఒప్పందం ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఎవరి బలాబాలాలు వారికి ఉన్నాయి. ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయారు. అభివృద్ధి సంక్షేమం కంటే కులాల ప్రభావంకూడా ఎప్పటి మాదిరిగానే ఈసారిఉంటుంది. ఈ ఎన్నికలు చాలా పోటాపోటీగా జరుగుతాయి. ●

# అప్రమత్తతే ఆపదకు అడ్డుకట్ట

ఎక్కలూరి నాగార్జున్ రెడ్డి

నాగరికత నేర్చుకునే క్రమంలో మనిషి కనుగొన్న వాటిల్లో ఒకటి నిప్పు. మనుషుల జీవిత ప్రయాణంలో అనేక విధాలుగా ఉపయోగపడుతున్న ఈ నిప్పు ఏమరుపాటుగా ఉంటే ప్రాణాలను సైతం తీస్తుంది. యేటా లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటోంది. ముఖ్యంగా పరిశ్రమల్లో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు అత్యంత ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. పరిశ్రమలు మాత్రమే కాదు గృహ,వ్యాపార సముదాయాల్లో తరచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాలు మేలుకోవాల్సిన అవసరాన్ని చాటి చెబుతున్నాయి. ప్రజల కోసం అగ్నిమాపక సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించి, వారిని గౌరవించడం కోసం ప్రతియేడాది మే 4న 'అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం' జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాధారణంగా వేసవిలోనే అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వాటిని నివారించడం మన చేతుల్లోనే ఉంది. విద్యుత్ వినియోగంతోపాటు దీపాలు వెలిగించడంలోనూ జాగ్రత్తగా ఉండాలి. అలాగే వంట చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపకూడదు. ఒక్కోసారి ఒకరింట్లో జరిగిన ప్రమాదంతో చుట్టుపక్కల ఇళ్లు అగ్నికి ఆహుతవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే గడ్డివాములు, పూరిళ్లు ఉన్నప్పుడు ఈ కాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. సిగరెట్టో, చుట్టో, బీడీనో, తాగి ఆ పీకలు నిర్లక్ష్యంగా విసిరేస్తుంటారు. ఇలాంటివి సైతం భారీ అగ్ని ప్రమాదాలకు దారితీస్తాయి. ఇది ప్రపంచం, దేశం, రాష్ట్రం, జిల్లా గ్రామం, చివరకు మన నివాస ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగడం చూస్తుంటాం. అందుకే అప్రమత్తంగా ఉంటేనే అగ్ని ప్రమాదాల్ని అరికట్టవచ్చు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు. ఎండల ప్రభావం కారణంగా ఇళ్లు, గడ్డివాములు, అడవులు, దుకాణ సముదాయాలు, మిల్లుల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. దీంతో ఆస్తినష్టమేకాక ప్రాణనష్టం జరిగే ప్రమాదముంది. యేటా ఎక్కడో ఒకచోట ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండగా సర్వస్వం కోల్పోయిన కుటుంబాలు వీధినపడుతాయి. అయితే ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవడమేకాక అగ్నిమాపక శాఖకు సమాచారం ఇస్తే ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశముంటుంది. వారోత్సవాల్లో భాగంగా భారీ అగ్నిప్రమాదాల తీవ్ర



తను తగ్గించి ఆస్తులు, ప్రాణాలను కాపాడేందుకు మాక్డ్రిల్తో అగ్నిమాపక శాఖ అప్రమత్తం చేస్తుంది. ఇదే సమయాన అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అధైర్యపడకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి. అందుకోసం పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయి. వీటి పరిధిలోని ఆయా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖలకు చెందిన సిబ్బంది ఎనలేనికృషి చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసాధారణమైన ధైర్యసాహసాలను ప్రదర్శిస్తుంటారు. ఎంత ప్రమాదకరమైన స్థితిలో అయినా ఆపదలో ఉన్న వారిని రక్షించే ప్రయత్నం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సాహసాలకు, త్యాగాలకు నివాళులర్పించేందుకు 1944లో జాతీయ స్థాయిలోనూ, 1999లో ఆస్ట్రేలియాలోని విక్టోరియల్ లింటన్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మరణించారు. వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా మే 4వ తేదీన అంతర్జాతీయంగా అగ్నిమాపక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాల్లో తమ ప్రాణాలను కోల్పోయిన వారిని స్మరిస్తూ యేటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరంతరం మన చుట్టూ ఉండే పరిసరాలు, ప్రాంతాల్లో మానవ తప్పిదాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి. అలాగే నీరు, వాయువు కాలుష్యంతోనూ పరిశ్రమల్లో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల వివిధ కారణాలతో అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఏ కారణాలతో జరిగినా అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, వ్యాపార కూడళ్లు, ఫ్యాక్టరీల్లో అగ్నిప్రమాదాలు జరిగే సందర్భాల్లో ప్రాణనష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో అగ్నిమాపక శాఖకు వెంటనే తెలియచేయడం ద్వారా చాలావరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు. అయితే ప్రతి ఒక్కరికి ప్రమాదాలకు సంబంధించిన కనీస పరిజ్ఞానం అవసరం. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రమాదాలకు అవకాశం ఎక్కువ ఉంటున్నా కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.ప్రజలు ఇళ్లల్లో ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల నుంచి విద్యుత్ వినియోగం వరకు ప్రతీ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి. లేనిపక్షంలో అగ్ని ప్రమాదం జరిగితే వడగాలులకు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి భారీ నష్టం జరిగే అవకాశముంది. ఊరేగింపులు, వివిధ కార్యక్రమాల సందర్భంగా కాల్చే టపాసులు గడ్డివాములు, ఇళ్లపై పడి అగ్నిప్రమాదాలు, ప్రాణహాని జరుగుతుంటాయి. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అప్పుడే అగ్నిప్రమాదాలను సాధ్యమైనంతవరకు నివారించే అవకాశముంటుంది. ●

# రాహుల్ ముందే ఓటమి ఒప్పుకున్నారు: స్మృతి ఇరానీ



**అమేథీ,మే3:** అమేథీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోర్‌లాల్ శర్మ పేరును ఆ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో గాంధీ కుటుంబంపై కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ వ్యంగ్య బాణాలు సంధించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆమె మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగడం అమేథీ ప్రజల విజయమని ఆమె అభివర్ణించారు. రాయ్‌బరేలీ నుంచి రాహుల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగడంతో.. ఎన్నికలు జరగకముందే ఆమేథి నియోజకవర్గంలో ఆయనకు ఓటమి తప్పదనే విషయాన్ని.. కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నట్లు అయిందన్నారు. అందుకే గాంధీ కుటుంబంలో ఏ ఒక్కరు అమేథినుంచిబరిలో దిగలేదని స్మృతీ ఇరానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీకి.. ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం సరిపోలేదన్నారు. అందుకే ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారని చెప్పారు. ఇదే విషయాన్ని తాను పార్లమెంట్‌లో ప్రస్తావించిన విషయాన్ని స్మృతి ఇరానీ గుర్తు చేశారు. ఇక ఇప్పటికే వాయనాడ్‌లో పోలింగ్ పూర్తయిందని.. అయితే ఆస్థానం నుంచి బరిలో దిగి కాంగ్రెస్ పార్టీలోని కీలకనేత రాహుల్ గాంధీకి ఓటమి తప్పదనే విషయం ఆయనకు బాగా అర్థమైందన్నారు. అందుకే మరో నియోజక వర్గం నుంచి ఆయన బరిలో దిగాలని నిర్ణయించుకున్నారని.. ఆ క్రమంలో అమేథీ వదిలి రాయ్‌బరేలీని ఎంచుకున్నారని స్మృతీ ఇరానీ వివరించారు. మరోసారి కేంద్రంలో మోడీ ప్రభత్వం ఏర్పాటవుతుందని స్మృతీ ఇరానీ ధీమా వ్యక్తం చేశారు. త ద్వారా మోడీ ప్రభుత్వం అమేథి ప్రజల అభివృద్ధి కోసం పాటు పడతామని స్పష్టం చేశారు. కేంద్రంలో మళ్లీ మోడీ ప్రభుత్వం వస్తుందని తెలిసే.. రాహుల్ గాంధీ అమేథ నుంచి రాయ్‌బరేలీకి పరుగెత్తారని ఆమె వ్యంగ్యంగా అన్నారు. అయితే ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లో అమేథి లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే 2019లో అమేథి నుంచి స్మృతీ ఇరానీ పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఆమె చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఇక రాయ్ బరేలీలో రాహుల్ గాంధీకి ప్రత్యర్థిగా బీజేపీ నాయకుడు దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో నిలిచారు.

# హెచ్‌డి రేవణ్ణ, ప్రజ్వల్‌పై కిడ్నాప్, అత్యాచారం కేసులు

**బెంగళూరు, మే 3:** కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్న లైంగిక వేధింపుల అంశంపై కేసులు నమోదయ్యాయి. జెడిఎస్ అధినేత హెచ్‌డి దేవెగౌడ కుమారుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌పై సిట్ బృందం అపహరణ, అత్యారారం కేసులు నమోదు చేసింది. పలుమార్లు అత్యాచారానికి పాల్పడటం, బెదిరింపులు, కోరిక తీర్చమని బలవంతపెట్టడం, మహిళలపై దాడికి పాల్పడటం, అశ్లీల చిత్రాలను అప్‌లోడ్ చేయడం వంటి నేరాలకు సంబంధించిన సెక్షన్లు పెట్టారు. రేవణ్ణ కుటుంబానికి చెందిన ఇల్లు, ఫామ్‌హౌస్‌లో రాజు అనే వ్యక్తి, అతడి తల్లి ఆరేళ్లు పని చేశారు. మూడేళ్లక్రితం పని మానేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు రేవణ్ణ అనుచరుడు సతీష్



రాజు తల్లిని ఏవో కారణాలు చెప్పి తీసుకెళ్లాడు. ఎన్నికల తర్వాత ఆమెను ఇంటికి పంపించాడు. ఒకవేళ పోలీసులు అక్కడికి వస్తే వారిని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని సూచించాడు. అవసరమైతే వేరే ప్రదేశానికి తీసుకెళతానని పేర్కొన్నాడు. ఏప్రిల్ 29న మళ్లీ సతీష్ ఆ ఇంటికి వెళ్లి రాజు తల్లిని బలవంతంగా తీసుకెళ్లాడు. అంతేకాదు రాజుపైనే కేసు పెడతానని బెదిరించాడు. ఆ తర్వాత అతడి తల్లి వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ అంశం విషయంలో హెచ్‌డి రేవణ్ణ, ప్రజ్వల్‌పై తాజాగా కిడ్నాప్, అత్యాచారం కేసులు నమోదయ్యాయి. లైంగిక దౌర్జన్యాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న రేవణ్ణ, ఎంపి ప్రజ్వల్‌కు సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసిందని నిన్న రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు.

వారు హాజరు కాకపోతే దర్యాప్తు అధికారులు అరెస్టు చేసి విచారించే అవకాశం ఉందన్నారు. విచారణకు గురువారం ఈ తండ్రి కుమారులు హాజరుకాలేదు.

# బెంగాల్ గవర్నర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు

## స్పందించిన రాజ్‌భవన్

**కోల్‌కతా, మే 3:** పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. రాజ్‌భవన్ ఉద్యోగినే ఈ ఆరోపణలు చేశారు. అయితే వీటిని రాజ్‌భవన్ తీవ్రంగా ఖండిస్తూ వరుస ట్వీట్లు చేసింది. 'ఇద్దరు అసంతృప్త ఉద్యోగులు కొన్ని రాజకీయ పార్టీలకు ఏజెంట్లుగా మారి అసత్య కథనాలు ప్రచారం చేశారు. నిజం గెలుస్తుంది. సృష్టించిన కథనాలకు నేను భయపడను. ఎవరైనా నన్ను కించపరిచి ఎన్నికల ప్రయోజనాలు పొందాలనుకుంటే వారిని దేవుడే చూసుకుంటాడు. కానీ బెంగాల్‌లో అవినీతి,



హింసకు వ్యతిరేకంగా నా పోరాటాన్ని వారు నిలువరించలేరు' అని రాజ్‌భవన్ కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రదానిమోడీ బెంగాల్ పర్యటనకు ముందు ఈ ఆరోపణలు రావడం గమనార్హం. షెడ్యూల్ ప్రకారం గురు, శుక్రవారాలు మోడీ పర్యటన సాగనుంది. రాజ్‌భవన్‌లో తాత్కాలిక విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఉద్యోగిని గురువారం మధ్యాహ్నం గవర్నర్ హౌస్ ప్రాంగణంలోని పోలీస్‌పోస్టులో ఈ వేధింపు గురించి చెప్పినట్లు పోలీసులు తెలిపారు. దాంతో ఆమెను స్థానికంగా ఉన్న స్టేషన్‌కు తరలించగా అక్కడ ఆమె ఫిర్యాదు చేశారు. ఉద్యోగం విషయంలో ప్రయోజనాలు చేకూర్చుతానన్న నెపంతో గవర్నర్ తనను పలుమార్లు వేధించారని అందులో ఆరోపించారు. ఈ ఘటనపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'ఆ వార్తలు విని మేం షాక్‌కు గురయ్యాం. సందేశ్‌ఖాలీలో మహిళా హకునకల గురించి మాట్లాడిన వ్యక్తే ఇప్పుడు ఇలాంటి అవమానకరమైన చర్యలో భాగమయ్యారు. గవర్నర్ పదవికి అప్రతిష్ట తెచ్చారు అంటూ విమర్శలు గుప్పించారు. ఇటీవల బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ గ్రామం వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు, మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై గవర్నర్ తీవ్ర విమర్శలు చేశారు. షాజహాన్ షేక్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖా పత్రాకు బిజెపి టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# బరిలో ఇద్దరుమాజీ సీఎంలు, కేంద్రమంత్రి

## ఉద్దండుల కోటలో బాహాబాహీ

**గ్వాలియర్, మే 3:** మధ్యద్రేశ్‌లో జరిగే ఎన్నికలు ఈసారి అత్యంత కీలకంగా పరిగణిస్తున్నారు. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ప్రస్తుతకేంద్ర మంత్రి ఒకేసారి ఈనెల 7వ తేదీ జరిగే ఎన్నికల్లో పోటీకి దిగారు. గ్వాలియర్ చంబల్ ప్రాంతంపై బిజెపి పట్టుకోసం ఈసారి మరింతగా వ్యూహాలను అమలుచేస్తోంది. ఈప్రాంతంలోని తొమ్మిది స్థానాలకు మధ్యప్రదేశ్ ఓటర్లు తమతమ అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. మూడోదశ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సాంప్రదాయంగా తాను ఉండే విదిశా నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నారు. 20 ఏళ్ల తర్వాతమళ్లీ ఇపుడు పోటీకి వచ్చారు. మరొక మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ వృద్ధనేత దిగ్విజయ్‌సింగ్ తన సొంత నియోజకవర్గం రాజ్‌ఘర్‌నుంచి 30 ఏళ్ల తర్వాత పోటీకి దిగారు. అలాగేప్రస్తుత కేంద్రమంత్రిజ్యోతిరాదిత్య సింధియా 2019లో తన కుటుంబం ప్రాతినిధ్యం వహించిన గుణ స్థానంలో ఓటమి చవిచూసిన తర్వాత మళ్లీ ఇపుడు అదే స్థానంనుంచి పోటీచేసి తన పట్టునునిరూపించుకోవాలని తపనపడుతున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తే ఈసారి ఆయన బిజెపి టికెట్‌పై పోటీకి దిగారు. ఈసారి మూడో విడత జరిగే ఎన్నికలు మహారాజ, మామా, డిగ్గిరాజాలకు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. గుణ స్థానంనుంచి రాజ్‌మాతా విజయా రజేనుంచి మాధవరావ్, జ్యోతిరాదిత్య ఇలా నాలుగుసార్లుగెలిచారు. గత ఎన్నికల్లో ఏకంగా 1.25 లక్షల ఓట్ల నష్టంతో ఓటమి చవిచూసారు. అందువల్లనే సింధియా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరి హీరో అయ్యారు. గుణాలో నిర్వహించిన ర్యాలీల్లో సింధియాను మహరాజ్‌గా పేర్కొంటూ నినాదాలుచేసారు. బిజెపి కెపి యాదవ్ భవిష్యత్తును చూసుకుంటుందని అపోహలు వద్దంటూ ఓటర్లకు భరోసా ఇచ్చారు. మీకు ఇపుడు ఇద్దరు నాయకులని, జోనయతిరాదిత్య, కెపియాదవ్ అని అన్నారు. అమిత్‌షా ప్రచారం నిర్వహించినా గుణా సింధియాకు అంత తేలికేమీ కాదు. యాదవ్ ఓటుబ్యాంకు ఆయన్ను గతంలో సవాల్‌చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి రావ్ యాదేవంద్రసింగ్‌యాదవ్ మాజీ



బిజెపి కార్యకర్త జనసంఘ్‌నుంచి ఉన్న వ్యక్తి. ఆయన తండ్రి దేశ్‌రాజ్‌సింగ్ యాదవ్ చంబల్ ప్రాంతంలో కాషాయం పార్టీకి ప్రాధాన్యతను పెంచారు. 2002లో సింధియాను కూడా సవాల్‌చేసారు. హెలికాప్టర్‌ప్రమాదంలో మాధవరావు సింధియా మృతిచెందిన తర్వాత ఉప ఎన్నికల్లో ఆయన గెలిచారు. సానుభూతి పవనాల్లో జ్యోతిరాదిత్య దేశ్‌రాజ్‌ను నాలుగు లక్షల ఓట్లతో ఓడించారు. 1999లో మాధవరావుపైనా దేశ్‌రాజ్ పోటీచేసారు. ఆయన కుమారుడు ఇపుడు కాంగ్రెస్ వైపు వెళ్లారు. ఇక దిగ్విజయ్‌సింగ్ సొంత నియోజకవర్గం రాజ్‌ఘర్‌కు 30 ఏళ్లతర్వాత వచ్చారు. 1984, 1991ల్లో ఆయన పోటీచేసి గెలిచారు. 1989లో జనసంఘ్ నాయకుడు ప్యారేలాల్ ఖండేల్ వాల్‌చేతిలో ఓటమి పాలయ్యారు. 1991లోమళ్లీ డిగ్గిరాజా ఖండేల్‌వాల్‌ను ఓడించి గెలిచారు. 1993 లో సిఎం అయిన తర్వాత దిగ్విజయ్ రాజ్‌ఘర్ స్థానం ఖాళీచేసి ఆయన సోదరుడు లక్ష్మణ్‌సింగ్ ఉప ఎన్నికలో గెలిచారు. అయితే 2004నుంచి బిజెపి అభ్యర్థి గెలుస్తూ వస్తున్నారు. తిరిగి తనసోదరుడు లక్ష్మణ్‌పై అమ్లావేపోటీచేసి గెలిపించుకున్నారు. రాఘవ్‌ఘర్ రాయల్ కుటుంబం ఈ స్థానంనుంచి ప్రాతినిధ్యం వహించింది. మోడీ వేవ్‌లో రాజ్‌ఘర్ 2014నుంచి 2019వరకూ బిజెపినుంచి స్థానిక వ్యాపారి రాడ్మల్ నాగర్ గెలుస్తూ వచ్చారు. 2019లో భోపాల్ ఓటమి తర్వాత మళ్లీ ఇపుడు సొంత నియోజకవర్గానికితిరిగి వచ్చారు. రాజ్‌ఘర్‌లోని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు బిజెపి ఎమ్మెల్యేల అధీనంలోనే ఉన్నాయి. కేవలం రెండే కాంగ్రెస్‌పరిధిలోఉన్నాయి. రాఘోఘర్‌నుంచి ఆయన కుమారుడు జైవర్థన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సుస్నేర్ స్థానంలో ఎమ్మెల్యేగా భైరంసింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మాజీ సీఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్ తన సొంత నియోజకవర్గం ఉన్న విదిశానుంచే పోటీకి దిగారు. 1984 ఈస్థానంనుంచి గెలిచింది. 1991నుంచి 2006 వరకుకూడా ఆయన విదిశా స్థానంనుంచే పోటీ చేసి గెలిచారు. 1991లో ఈస్థానాన్ని అటల్ బిహారి వాజ్‌పేయి వదిలివెళ్లారు. తిరిగి చౌహాన్ తన లోక్‌సభ స్థానానికి 18 ఏళ్లతర్వాత వచ్చి పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌భాను శర్మ పోటీలో ఉన్నారు. విదిశా స్థానంలో ఆయన 1980,1984ల్లో కూడా గెలిచారు. ఇదే స్థానం నుంచి దివంగత కేంద్రమంత్రి సుష్మస్వరాజ్ నాలుగులక్షల ఓట్ల మెజార్టీతో 2009, 2014లో కూడా గెలిచారు. 2019లో రమాకాంత్‌భార్గవ ఐదు లక్షల ఓట్ల తేడాతో గెలిచారు. 16 ఏళ్లపాటు సీఎంగా కొన సాగిన మామా శివరాజ్ పాపులారిటీ లాడ్లీ బెహ నాయోజనాతో భారీగా పెరిగింది. ఇపుడు ఎనిమిదిలక్షల ఓట్లమెజార్టీపై దృష్టిపెట్టారు. బేతుల్‌లోజరిగిన బహిరంగసభలో తాను శివరాజ్‌ను పార్లమెంటు తీసుకెళుతున్నానని స్పష్టం చేసారు. మోడీ చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే మధ్యప్రదేశ్‌లో ఇక చౌహాన్ శకం ముగిసిందని, చౌహాన్ ఇక కేంద్ర రాజకీయాల్లో కీలకం అవుతున్నట్లు తెలుస్తోంది.

## శివసేన నేతను తీసుకెళ్లాల్సిన హెలికాప్టర్‌కు ప్రమాదం


**ముంబయి, మే 3:** శివసేన నేత సుష్మా అంధారేకు ప్రమాదం తప్పింది. ఆమెను తీసుకెళ్లేందుకు బయలుదేరిన ఓ ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలింది. ల్యాండింగ్ చేస్తున్న సమయం



లో ఈ ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు వెల్లడించారు. రాయ్‌గఢ్‌లోని మహద్ పట్టణంలోని ఓ ప్రదేశంలో ల్యాండ్ అవడానికి ప్రయత్నిస్తుండగా అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో కుప్పకూలింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన పైలట్ బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో సుష్మా అంధారే తన కారులో ఎన్నికల ప్రచారానికి బయల్దేరారు.

# రాయ్‌బరేలితో పెనవేసుకున్న గాంధీ కుటుంబం

**రాయ్‌బరేలి, మే 3:** ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నియోజకవర్గంతోగాంధీ కుటుంబం పెనవేసుకుని పోయింది. వివిఐపి నియోజకవర్గంగా చెపుతున్న ఈ నియోజకవర్గంనుంచి మొట్టమొదటిసారిగా రాహుల్‌గాంధీ తాతగారయిన ఫిరోజ్ గాంధీపోటీ చేసారు. స్వాతంత్ర్యం తర్వాత వచ్చిన రెండు ఎన్నికల్లోను ఆయనే గెలిచారు. రెండుసార్లు గెలిచి నియోజకవర్గంలో గట్టిపునాదులు ఏర్పాటుచేసిన ఫిరోజ్ తర్వాత ఆయన భార్య మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ పోటీచేసారు. 1967,1971,1980 ఎన్నికల్లో ఆమె ఈ నియోజకవర్గంనుంచి గెలిచారు. 1980లో రాయ్‌బరేలి, తెలంగాణలోని మెదక్‌ల నుంచి కూడా పోటీచేసారు. 1980లో జరిగిన ఉప ఎన్నికలో అరుణ్‌నెహ్రూ ఇక్కడినుంచి గెలిచారు. ఆ తర్వాత 1984లో కూడా ఆయనే గెలిచారు. అరుణ్‌నెహ్రూ దివంగతప్రధాని రాజీవ్‌గాంధీ కుడిభుజంగా మెలిగారు. ఆ తర్వాత గాంధీ కుటుంబానికి విధేయురాలయిన షీలాకౌల్‌కూడా ఇక్కడినుంచే లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1960 నాటి ఉప ఎన్నికలో ఆర్పీ సింగ్ ఎన్నికయ్యారు. ఫిరోజ్‌గాంధీ మరణానంతరం ఆయన ప్రాతినిధ్యం వహించారు. ఆయన తర్వాత 1962లో బైజ్‌నాథ్ కురీల్ ప్రాతినిధ్యం వహించారు. ఇందిరాగాంధీ అత్తగారయిన షీలాకౌల్ 1989, 1991లో రాయ్‌బరేలి



ఎంపిగా గెలిచారు. 1999లో గాంధీ మిత్రుడు సతీష్‌శర్మ రాయ్‌బరేలినుంచి పోటీచేసారు. 1977లో అత్యవసరపరిస్థితి వంటి కారణాలతో ఆ ఒక్కసారి మాత్రమే జనతాపార్టీకి చెందిన రాజ్‌నారాయన్ ఇందిరాగాంధీపై పోటీచేసి గెలిచారు. ఆ తర్వాత బిజెపి చెందిన అశోక్‌సింగ్ 1996, 1998లో గెలిచారు. క్రియాశీల రాజకీయాల్లోకి సోనియా వచ్చినతర్వాత ఆమె ముందు అమేథినుంచి పోటీచేసారు. ఆతర్వాత ఆమె రాహుల్‌కోసం ఆసీటును వదులుకుని 2004నుంచే రాయ్‌బరేలికి వచ్చారు. 2004 నుంచి 2019వరకూ అక్కడినుంచే ఎన్నికవుతూ వచ్చారు. అయితేక్రమేపీ ఆమె ఆధిక్యత తగ్గుతూ వస్తుండటం, వయోభారంతోనూ ఆమె ఈసారి లోక్‌సభ కు కాకుండా రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈసారి అమేథి కంటే రాయ్‌బరేలియే బెటర్ అని భావించి కాంగ్రెస్ పార్టీ రాహుల్‌ను అక్కడినుంచి పోటీకి దించిందని పార్టీ వర్గాల భోగట్టా. 2019 ఎన్నికల్లో నేటి కేంద్రమంత్రి స్మృతి ఇరాని రాహుల్‌గాంధీపై సుమారు 50 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. అమేథిని వీడి రాయ్‌బరేలికి వెళ్లిపోయారని, ఓటమి భయంతోనే వెళ్లారన్న బిజెపి విమర్శలపై పార్టీ స్పందించింది. రాయ్‌బరేలి చరిత్రాత్మకమైన నియోజకవర్గం అని ఎన్నికల రాజకీయాల్లో గాంధీ కుటుంబానికి అత్యంత ప్రాధాన్యం ఉన్న సీటు అని అమేథికంటే రాయ్‌బరేలికే ఎ క్కువ ప్రాముఖ్యత ఉందని అందువల్లనే గాంధీ కుటుంబప్రతినిధిగా రాహుల్ రాయ్‌బరేలికి వచ్చారని అన్నారు. వయోభారం, ఆరోగ్య కారణాలరీత్యా తాను రాయ్‌బరేలి నియోజకవర్గంనుంచి పోటీచేయలేకపోతున్నానని గత ఫిబ్రవరి 15వతేదీ సోనియా నియోజకవర్గ ప్రజలకు స్పష్టంచేసారు. 2004నుంచి తననే ఎన్నుకున్న ప్రజలతో తన అనుబంధం ఎంతో ఉందని, అయితే ఎప్పటికీ ఈ నియోజకవర్గం గాంధీ కుటుంబీకులదే అవుతుందని ఆమె చెప్పారు. ఆనాటి వ్యాఖ్యలకు అనుగుణంగానే ఇపుడు రాహుల్‌ను పోటీకి దించారు. దీనికితోడు మొట్టమొదటిసారిగా సోనియాగాంధీ రాజ్యసభలో ప్రవేశించారు. గతంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కూడా ఎగువసభకు ప్రాతినిధ్యం వహించారు.

1964నుంచి 1967 వరకూ ఆమె రాజ్యసభ ఎంపిగా కొనసాగారు. నియోజకవర్గ ఓటర్లకు లేఖరాసిన సోనియా రాయ్‌బరేలితో తనకు గాఢమైన బంధం ఉందని, మొట్టమొదటిసారిగా తన మామగారు ఫిరోజ్ గాంధీని లోక్‌సభకు పంపించారని, తనఅత్త ఇంది రాగాంధీ, ఆ తర్వాత తనభర్తను ఆదరించి నట్లేతనను కూడా సుదీర్ఘకాలంపాటు ఆదరిం చారని, నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ తనజీవితంలో మరువలేనని, అందు వల్లనే ఇపుడు తన తనయుడికి ఆబాధ్యతలు అప్పగించానని అన్నారు.

# 'పోల్' పదనిసలు



శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ లోక్‌సభకు నామినేషన్ వేస్తున్న రాహుల్ గాంధీ

## రాయబరేలీ నుంచి రాహుల్ గాంధీ నామినేషన్

**రాయబరేలీ, మే 3:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయన వెంట సోనియా గాంధీ, సోదరి ప్రియాంక వాద్రా, బావమరిది రాబర్డ్ వాద్రా హాజరయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం రాయబరేలీ నుంచి రాహుల్, అమేథి నుంచి గాంధీ కుటుంబ సన్నిహితులైన కిషోరీ లాల్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. రాయబరేలి నియోజక వర్గానికి సోనియా గాంధీ రెండుదశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహించగా, అంతకు ముందు ఇందిరాగాంధీ, ఫిరోజ్‌గాంధీ ప్రాతినిధ్యం వహించారు. అమేథీ, రాయబరేలి నియోజక వర్గాలకు మే 20న జరిగే ఐదో విడత ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరగనుంది. కాగా రాహుల్ గాంధీ ఇప్పటికే కేరళలోని వయనాడ్ నుంచి పోటీ చేస్తున్నారు.

## అమేథీలో నామినేషన్ వేసిన కిషోరీలాల్ శర్మ

**లక్నో, మే 3:** అమేథీ లోక్‌సభస్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీలాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేథీ, రాయ్‌బరేలీ నుంచి రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే



అమేథీ,రాయ్‌బరేలినుంచి రాహుల్, ప్రియాంక బరిలోకి దిగారంటూ మొన్నటివరకు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇంకా చెప్పాలంటే గాంధీ కుటుంబానికి ఈరెండు లోక్‌సభస్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరి బరిలో దిగుతున్నారంటూమీడిలో ఓ ప్రచారం వైరల్ అయింది. ఆ క్రమంలో అమేథీ, రాయబరేలీ 'అభ్యర్థుల 'ఎంపిక పై పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రకటించారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన కిషోరీ లాల్ శర్మను అమేథీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయబరేలీ నుంచి రాహుల్‌గాంధీ పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. ఆలోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీఎంపీ అభ్యర్థిగా గాంధీ కు టుంబంలోని వ్యక్తినికాకుండా బయటవ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్‌పార్టీ బీజేపీ అగ్రనే తలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేఠీనుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషం గాం ధీ కుటుంబానికి అర్థమైందని అంటున్నారు. అందుకే వారు మరోస్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. ఎన్నికలముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబానికి అర్థమైందని బీజేపీ నేతలంటున్నారు. ఇక అమేఠీనుంచి బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్ని కల్లో అంటే 2019లో రాహుల్ బరిలోకి దిగి స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలయిన సంగతి తెలిసిందే.

## ఇక్కడ కాంగ్రెస్ ప్రచారం నోటాకే




**ఇండోర్(మధ్యప్రదేశ్),మే 3:** లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా తమ పార్టీ అభ్యర్థులకు,కూటమి అభ్యర్థులకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మాత్రం నోటాకే ఓటేయాని ఓటర్లను కోరుతూ ప్రచారం నిర్వహిస్తోంది. ఇక్కడ తాము నిలబెట్టిన అభ్యర్థి చివరి నిమిషంలో పోటీ నుంచి బీజేపీలో చేరడమే ఇందుకు కారణం. ఇండోర్ బీజేపీసిట్టింగ్‌ఎంపీ శంకర్ లాల్వానీకి పోటీగా అక్షయ్ కాంతి బామ్‌ను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది. అయితే ఆయన నామినేషన్ ఉపసంహరణకు చివరి రోజున కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు. నామినేషన్ విత్‌డ్రాచేసుకుని కాషాయ పార్టీలోకి చేరారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నియోజకవర్గానికి నాలుగోదశలో మే 13న పోలింగ్ జరుగనుంది. గత మున్సి పల్, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండోర్ ఓటర్లు బీజేపీకి భారీవిజయాన్ని అందించారు. అయినప్పటికీ,కాషాయ పార్టీ తమ అభ్యర్థిబామ్‌ను అన్యాయంగా ప్రలోభపెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఓటర్లు నోటాకు ఓటేసి బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి' అని కాంగ్రెస్ సీనియర్ నేత శోభా ఓజా పిటీఐతో అన్నారు. తమ పార్టీ అభ్యర్థికి మద్దతివ్వదని, బీజేపీని శిక్షించేందుకు ఓటర్లకు నోటీ అవకాశం ఉందని ఎంపీ కాంగ్రెస్ చీఫ్ జితు పట్వారీ అన్నారు. అయితే నోటాకు ఓటేయాలని ప్రచారం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రజా స్వామ్యంలో 'ప్రతికూల వ్యూహాలను' అవలంభిస్తుందని బీజేపీ అభ్యర్థి లాల్వానీ అన్నారు.

## నారీ శక్తి నినాదాలు రాజకీయాల్లో వర్తించవా?

### ఎన్నికల బరిలో అతి తక్కువగా మహిళా అభ్యర్థులు



**న్యూఢిల్లీ, మే 3:** నారీ శక్తి నినాదాలతో ఊదరగొట్టే నేతలు రాజకీయాల్లో మాత్రం వారి ప్రమేయం లేకుండా ఉండాలని చూస్తున్నాయా అంటే అవుననే సంకేతాలు ఇస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు ఈ విషయంలో అన్ని పార్టీలు ధోరణి అవలంబించడం మహిళా లోకానికి నచ్చట్లేదు. దేశవ్యాప్తంగా 2024 లోక్‌సభ ఎన్నికలు ఏడుదశల్లో జరుగుతున్నాయి. 543లోక్‌సభ నియోజక వర్గాలకు గాను బీజేపీ 434 స్థానాలు ప్రకటించగా కాంగ్రెస్ 317 స్థానాల్లో అభ్యర్థులను పోటీలో దింపింది. అయితే రెండు ప్రధాన పార్టీలు అతి తక్కువ సంఖ్యలో మహిళా అభ్యర్థులను బరిలో దింపాయి. ఇప్పటి వరకు ప్రకటించిన మొత్తం అభ్యర్థుల్లో కాషాయ పార్టీలో మహిళ అభ్యర్థుల వాటా 16శాతం కాగా, కాంగ్రెస్ 14శాతం మహిళా అభ్యర్థులను నిలిపింది. అంటే బీజేపీ లో ప్రతి ఒక్కరు, కాంగ్రెస్ 6మందిలో ఒక్క మహిళా అభ్యర్థి. 2004, 2009మధ్యకాలంలో 1,934 మంది పురుష ఎంపీలు, 248మంది మహిళా ఎంపీలు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దేశంలోని మొత్తం 543సీట్లలో 349స్థానాలోల గడిచిన 20ఏళ్లలో ఎన్నడూ మహిళా అభ్య ర్థులు ఎన్నిక కాలేదు. గత నాలుగు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 99మంది మహిళా ఎంపీలను పార్లమెంట్‌కు పంపగా, కాంగ్రెస్ 46,టీఎంసీ 25, బీజేడీ 8, సీపీఎ 7, వైఎస్ఆర్ కాంగ్రెస్ 6,శివసేన 6, డీఎంకే 6, బీఎస్పీ 6, ఏఐఏడెంకే 4,జేడీయూ 3,స్వతంత్రులు 3,బీఆర్ఎస్ 3,ఎల్‌జేపీ 2,పీడీపీ 2, ఆర్ ఎల్‌డీపార్టీనుంచి ఇద్దరు చొప్పున మహిళా ప్రజాప్రతినిధులు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు.

## రాహుల్‌గాంధీ పేరుందని పోటీ వద్దంటే ఎలా?

### పిటిషనర్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, మే 3:** ఎన్నికల్లో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు ఒకే స్థానం నుంచి పోటీ చేయకుండా నిషేధం విధించాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజకీయ నేతల పేర్లతో ఉన్న వ్యక్తులు స్వతంత్రంగా పోటీ చేయకుండా తాము ఆపలేమని స్పష్టం చేసింది. ఒక నియోజకవర్గంలో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు, డూప్లికేట్ అభ్యర్థులను అనుమతించకుండా ఎన్నికల సంఘానికి ఆదేశాలివ్వాలని కోరుతూ సాబు స్టీఫెన్ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, కీలక స్థానాల్లో ఓటర్లను తప్పుదోవ పట్టించేందుకు చాలా కాలంగా ఈ ట్రిక్కులు పాటిస్తున్నారని పిటిషనర్ ఆరోపించారు. ప్రత్యర్థుల అవకాశాలను దెబ్బకొట్టేందుకు అదే పేరుతో ఉన్న స్వతంత్రులను బరిలోకి దించుతున్నారని అన్నారు. అభ్యర్థి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటు కీలకమేనని, అందుకే ఈ సమస్యను పరిష్కరించేలా సమర్థవంతమైన పరిశీలన, తగిన మెకానిజం తీసుకురావాలని అభ్యర్థించారు. ఈ పిటిషనను పరిశీలించిన సర్వోన్నత న్యాయస్థానం దీన్ని విచారించేందుకు తిరస్కరించింది. ఈ కేసు ఎలాంటిదో మీకు తెలుసా? తల్లిదండ్రులే ఆ పేర్లను పెట్టినప్పుడు ఎన్నికల్లో పోటీకి అదెలా అడ్డంకి అవుతుంది? ఒకవేళ ఎవరైనా రాహుల్‌గాంధీ, లాలూప్రసాద్ యాదవ్ వంటి పేర్లను పెట్టుకుంటే వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎలా ఆపగలం? అది వాళ్ల హక్కులను ఉల్లంఘించినట్లు కాదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. అనంతరం కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త





నర్సాపురంలో జరిగిన ముఖ్యమంత్రి జగన్ పర్యటన బహిరంగ సభ జయప్రదం అయ్యాయి. పార్లమెంట్ అభ్యర్థి గూడూరు ఉమాబాల, నరసాపురం అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు లను గెలిపించాలని జగన్ కోరారు. ఫ్యాన్ గుర్తుకు రెండు బటన్లో నొక్కలన్నారు ప్రభాతవార్త నరసాపురం

# దటీజ్.... నిమ్మల రామానాయుడు



ప్రభాతవార్త పాలకొల్లు : ఎన్నికల్లోనే కాదు. ఎమ్మెల్యే రామానాయుడు స్టైలే వేరుగా ఉంటుంది. ఆసుపత్రిలో న్యాయం జరగకపోతే అక్కడ బై టా ఇస్తారు. స్మశానం లో నిద్ర పోతారు. గీత కార్మికులకు కనపడితే సేవిస్తారు. రిక్షా తోపుడు బళ్ళ కార్మికులతో కలిసి రిక్షా తొక్కుతారు. తెల్లవారుజామున లేచి పేపర్ బాయ్ ల పేపర్ వేస్తారు. ఈ కార్యక్రమాల వల్ల ప్రజల సమస్యలు తనకి ఎన్నో తెలుసా యని చెబుతారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే కూటమి

## - దూలం నాగేశ్వరావు దూల తీర్చేద్దాం
## - కామినేని శ్రీనివాస్ ను గెలిపించుకుందాం.
## - జనసేన అధ్యక్షులు కొణెవల పవన్ కళ్యాణ్



కైకలూరు.మే 3(ప్రభాతవార్త) :ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కలసి కూటమిగా ఏర్పడ్డాయ్యని జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ తెలిపారు. శుక్రవారం కైకలూరు తాలూకా సెంటర్లో ఎన్డీయే కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ అహ్వానం మేరకు వారాహి విజయభేరి సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. ప్రధమంగా హెలిపాడ్ ప్రాంఘణం వద్ద కైకలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి మహేష్ యాదవ్లు పవన్ కళ్యాణ్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం సభలో పవన్ మాట్లాడుతూ కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దూలెక్కి కొట్టుకుంటున్నారని జరగనున్న ఎన్నికల్లో దూల తీర్చేద్దామన్నారు. దూలెక్కి కొట్టుకుంటున్న దూలం కావాలా మంచి మనిషి కామినేని శ్రీనివాస్ కావాలా మీరే మంచి ఆలోచన చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ వైసిపి ఎమ్మెల్యే కి, వారి కొడుకలకి మనం బయపడాలసిన పని లేదన్నారు.దశబ్ద కాలం నుంచి మీ కోసం రాజకీయాలలో అనేక అవమానాలు భరించానని, ఇప్పుడు కూడా మీ అందరి భవిష్యత్తు కోసం రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో నరేంద్ర మోడీతో కలిసి కూటమి ఏర్పాటు చేశానన్నారు. కైకలూరు నియోజకవర్గంలో ఈ ఎమ్మెల్యే కొడుకు చేసిన అవినీతి, అక్రమాలు, ఎన్డీయే ప్రభుత్వం రాగానే బయటకు తీసి వారికి బుద్ధి చెబుతామన్నారు. ముఖ్యంగా కొల్లేరు సమస్య పరిష్కారం చేయాలంటే ఒక్క రాష్ట్ర అనుమతి చాలదని అందుకే ఇక్కడ కేంద్ర ప్రభుత్వం తరుపున డాక్టర్ కామినేని శ్రీనివాస్ ని ఎన్నికల్లో నిలబెట్టానన్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉద్యానం సమస్య చెప్పగానే ఆ సమస్య పైన అధ్యాయనం చేసి పరిష్కార మార్గం చూపించారని అభినందించారు.అదేవిదంగా భవన నిర్మాణ కార్మికులు కోసం మన ఎన్డీయే కూటమి రాగానే ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో కొల్లేరు సమస్య పరిష్కారం,కలిదిండి మండలంలో ఒక్క అగ్నిమపకకేంద్రం, రైతు బజారు, ముదినేపల్లి మండలంలో రైతుల ధాన్యం గోడమ్స్, డిగ్రీ కాలేజీ, ESI హాస్పిటల్, గరిసిపూడి అండర్ టెన్నల్ పైన రెగ్యులేటర్ నిర్మాణం, ముఖ్యంగా కొల్లేరు గ్రామాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వం నిధులతో స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని హామీలు ఇచ్చారు.ఈ జగన్ ఇసుక, మట్టి దోచేస్తాడు, ఇప్పుడు ల్యాండ్ గ్రాఫిక్ యాక్ట్ ద్వారా మీ భూములు కూడా లాగేసుకుంటున్నాడు, జగన్ కైకలూరు నుంచి చెపుతున్న నీ అవినీతి కోటలు బద్దలు కొడతానని సవాల్ విసిరారు.రాష్ట్రంలో అక్కచెల్లమ్మలకు భద్రత లేదు, కార్మికులుకు ఉపాధి లేదు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు లేవు, మద్యం మాత్రం నిషేదిస్తాను అని, సొంత కల్తీ మద్యం ప్రజలకు ఇచ్చి వారి కష్టాన్ని దోచుకుంటున్నాడు అని మండిపడ్డారు.భవిష్యత్తులో మీ జీవితాలు బాగుండాలి అంటే కైకలూరు నియోజకవర్గంలో అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ కామినేని శ్రీనివాస్ ని, ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ ని అత్యంత మెజారిటీతో గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావ్,జనసేన నాయకులు, వీరామహిళలు, ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి,

రేపు 04.05.2024 తేదీన, 33/11 సబ్స్టేషన్స్ నర్సాపురం కొత్త లైన్స్ వేయుట గురుంచి నరసాపురం లో గల ప్రాంతాలు రుస్తుంబాద, బల్లకట్టు, గాంధీ బొమ్మ, కృష్ణ బాబు కాలనీ మరియు కొత్త కాలువ ఏరియా లో ఉదయం 07.00 గంటల నుండి 12.00 గంటల వరకు విద్యుత్ నకు అంతరాయము ఏర్పడును .కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సురేష్ కుమార్ తెలియజేసారు. ప్రభాతవార్త నరసాపురం

# 10 వరకు డెల్టాకు కాలువలు



ప్రభాతవార్త నరసాపురం : పశ్చిమ డెల్టా లో కాలువ లను ఈనెల పదవ తేదీ వరకు ఉంచుతామని గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీర్ ఆర్ సతీష్ కుమార్ తెలిపారు. అవసరమైన వరి చేలకు తాగునీటి అవసరాలకు కాలువలు అవసరాన్ని గుర్తించి పదో తేదీ వరకు ఉంచుతున్నట్లు తెలిపారు. వరి పంట చివర స్థాయికి చేరిందని నీటి అవసరాన్ని గుర్తించి ఇవ్వడం జరిగిందన్నారు.

# 13వ తేదీన ఎన్నికల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

## సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో మే, 13వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో జిల్లాల వారీగా జిల్లా ఎన్నికల అధికారులు చేస్తున్న ఏర్పాట్లను న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్, ఆయా జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్పీలు, ఎన్నికల సాధారణ వ్యయ పరిశీలకులతో సమీక్షించారు. ముఖ్యంగా ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నియంత్రించేందుకు, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్ ఎ.రామన్, జిల్లా పోలీసు పరిశీలకులు టి.శ్రీధర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు టి.జోర్డాన్ బూటియా, పి.కీర్తి నారాయణ్, మేశ్రమ్ గౌరవ్ మధుకర్, జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా జిల్లాలో ఏర్పాటు చేసిన 1,744 పోలింగ్ కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, ప్రధమ చికిత్సా కేంద్రంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో అర్హులైన ప్రతిఓటరు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే దిశగా విస్తృత ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# హెూం-ఓటింగ్ ప్రారంభం



పెనుమంట్ర, మే-03, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని లక్ష్యంతో హెూం- వోటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి స్వామి నాయుడు తెలిపారు. నియోజకవర్గంలో హెూం-ఓటింగ్ కి 86 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఆయా మండలాల ఎంపీడీవోల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం అధికారులు ఓటర్ల ఇంటి దగ్గరే తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని అన్నారు. బండారు సోమాలమ్మ బంతు వారి పాలెం ఆచంట మండలం కు చెందిన దివ్యాంగ మహిళ తమ ఓటు హక్కును వినియోగించుకున్న, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నియోగించుకుందన్నారు. నియోజకవర్గంలో 85 ఏళ్లు నిండిన ఓటర్లు, దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి తమ ఓటు వేసేందుకు ఫారం-12-డి ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు గతంలోనే అనుమతి ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గంలో 85 ఏళ్లు పై బడిన ఓటర్లు 39 మంది 40% పైబడిన వైకల్యం కలిగిన దివ్యాంగ ఓటర్లు 47 మంది ఉన్నారని, వీరితో ఓట్లు వేయించేందుకు ఉద్యోగులు, పోలీసులతో కూడిన 4 బృందాలు వారి ఇంటికి వెళ్లాయని అన్నాడు ఈ రోజు హెూం వోటింగ్ వినియోగించుకోని వారికి ఈనెల 5న మరో అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ ఈ రెండు సందర్భాల్లో ఓటు హక్కు వినియోగించుకోని వారు ఈనెల 13న జరిగే పోలింగ్ లో ఓటు వేసే అవకాశం కోల్పోతారని అన్నారు.

# మొక్కజొన్న సీడు రైతులను నట్టేట ముంచిన వ్యాపారులు

## - చిన్నంపేట లో బోరుమంటున్న రైతులు - 4 లక్షలు ఎగనామం పెట్టారంటున్న అన్నదాతలు



చాట్రాయి, మే 3, ప్రభాతవార్త : మొక్కజొన్న నకిలీ సీడ్ ఇవ్వటంతో రైతులు నట్టేట మునిగారు. అధిక దిగుబడి వస్తుందని చెబుతూ నకిలీ సీడ్ ఇచ్చారని చాట్రాయి మండలం చిన్నంపేటకు చెందిన రైతులు బోరున విలపిస్తున్నారు. ఆసియన్ సీడ్స్ పేరుతో విత్తనాలను రైతులకు అందజేశారని దిగుబడి తగినంతగా రాలేదని దీనికి వ్యాపారి బలుసు రాము సమాధానం కూడా చెప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి అధికంగా వస్తుందని ఎకరాకు మూడు టన్నులు దిగుబడి వస్తుందని తన్ను 28000 చొప్పున ఎకరాకు 80 వేల వరకు వస్తుందని అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేశారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండిన పంటను సైతం తీసుకెళ్లకుండా సుమారు నాలుగు లక్షల రూపాయలు రైతులు ఇవ్వకుండా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నంపేటకు చెందిన తుంగా నాగేశ్వరరావు, మాలావతు వాసు, కొమ్ము చంటి, కొమ్ము కుటుంబరావు సుధీర్, జ్యోతి,గొల్లమందల ప్రసన్న పలువురు రైతులకు అన్యాయం జరిగిందని విలపిస్తున్నారు. ఎకరాకు టన్ను కూడా దిగుబడి రాలేదని రైతులను మోసం చేశారని దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని పలువురు వేడుకుంటున్నారు.

# కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి డిఎన్నార్ కి స్వల్ప అస్వస్థత



కైకలూరు మే 3 (ప్రభాతవార్త) :కైకలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్) అస్వస్థతకు గురయ్యారు.శుక్రవారం తెల్లవారు జామున గుండె పోటు రావడంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా విజయవాడ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఏలాంటి కథనాలు, ఉదంతులను నమ్మవద్దని,రెండు రోజులు రెస్ట్ తీసుకుని యధావిధిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎమ్మెల్సీ జయమంగళ తెలిపారు.విజయవాడ ఆయుష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డిఎన్నార్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆయుష్ ఆసుపత్రి మెడికల్ అధికారి కే ఎల్ వి ప్రసాద్ తెలిపారు. వడదెబ్బకి గురవ్వడం వలన అస్వస్థకు గురైనట్లు పేర్కొన్నారు.మరో 48 గంటలు పరిశీలనలో ఉంచి అన్ని విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని హాస్పిటల్ మీడియా బుల్ టెన్ విడుదల చేసింది.

# ఏలూరులో జోరుగా హెూం ఓటింగ్ ప్రారంభం : ఆర్ఓ ముక్కంటి



ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఏలూరులో శుక్రవారం హెూం ఓటింగ్ ప్రారంభమైయింది. తొలిరోజు కార్యక్రమాన్ని ఏలూరు రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి ప్రారంభించి ఆయా ప్రాంతాల్లో హెూం ఓటింగ్ తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాల పైబడిన వారు 70 మంది ఓటర్లు, దివ్యాంగులు 31 మంది మొత్తం 101 మంది ఓటర్లు హెూం ఓటింగ్ కు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి హెూం ఓటింగ్ సదుపాయం కల్పించేందుకు 4 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సంబంధిత గృహాలను సందర్శించి ఫారం-12డిలో ధరఖాస్తు చేసుకున్నవారికి హెూం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు. ఈ కార్యక్రమం మే 4వ తేదీ శనివారం కూడా నిర్వహించబడుతుందన్నారు. ప్రతి టింలో పివో, ఎపివో, మైక్రో అబ్జర్వర్, ఆర్మ్ పోలీస్ గార్డ్, వీడియోగ్రాఫర్ ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత సెక్టార్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారన్నారు.

# ఆటో యూనియన్ సభ్యుల తో ఆత్మీయ సమావేశం.



అత్తిలి -మే 3 ( ప్రభాత వార్త ) ఇరగవరం మండలం రేలంగిలో మాటలంబ అమ్మవారి దేవాలయం వద్ద రేలంగి ఆటో యూనియన్ సభ్యులతో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఎల్లప్పుడూ వారికి అందుబాటులో అండగా ఉంటానని తెలిపారు. కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు. ఆఅరిమిల్లి తో ఆటో యూనియన్ సభ్యులు ,టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ పాలన వస్తుంది -బిజెపి జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ

పెనుమంట్ర మే 3 ( ప్రభాత వార్త ) : డబల్ ఇంజన్ సర్కార్ పాలన రాష్ట్రంలో వస్తుందని అభివృద్ధి సంక్షేమం ఫలాలు ప్రజలకు అందుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ అన్నారు. పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామాల్లో పితాని సత్యనారాయణ కోడలు నాగ సాహితీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో పాల్గొన్న తాతాజీ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు ఆదరిస్తున్నారని అన్నారు. పితాని సత్యనారాయణ కోడలు నాగసాహితి ప్రచారంలో సూపర్ సీక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ ముందుకు సాగారు అవ్వ తాత వచ్చే నెల నుండి పెన్షన్ 4000 రూపాయలు ఇంకెవరికి పట్టుకొచ్చి ఇస్తారు ఈ మూడు నెలలకు మూడు వేల రూపాయలు జత చేసి ఇస్తారంటూ బిజెపి తెలుగుదేశానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు,18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు 1400,అమ్మకు వందనం పథకంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.అలాగే మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా కింద 20 వేల రూపాయలు ఆక్వా రైతులకు రూపాయి నరకే యూనిట్ విద్యుత్ సరఫరా ఓటమి ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు అవినీతి అరాచక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపి జగన్మోహన్ రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు అనూహ్య స్పందన లభిస్తుందని స్వచ్ఛందంగా ప్రజలే ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపిస్తామని చెబుతుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు రాబోయేది కూటమి ప్రభుత్వమేనని చంద్రబాబు ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ప్రధానిగా డబల్ ఇంజన్ సర్కార్ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి లత మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను పేరు మార్చి జగన్ రెడ్డి అమలు సరే తప్ప ఒక్క రూపాయి సంపద సృష్టించిన పాపాన పోలేదని మండిపడ్డారు సైకో జగన్ రెడ్డి సాధనప్పేందుకు ప్రతి ఒక్కరు ఓటమి ప్రభుత్వానికి ఓటేసి గెలిపించాలని కోరారు నరసాపురం పార్లమెంట్ సభ్యుడు భూపతి శ్రీనివాస్ వర్మ కమలం గుర్తుకు ఆచంట అసెంబ్లీ అభ్యర్థి పితాని సత్యనారాయణ ఓటేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు .

# 6వ తేదీ నుంచి 'దోస్త్' దరఖాస్తులు

**25 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్**
**15నుంచి వెబ్ ఆప్షన్ల ప్రారంభం**
**జూన్ 3న సీట్ల కేటాయింపు**
**జూలై 8 నుంచి క్లాసులు ప్రారంభం**
**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం**




శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, బుర్రా వెంకటేశం తదితరులు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 దరఖాస్తు లను ఈ నెల 6 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. 15 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 3న మొదటి విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కళాశాల విద్య కమిషనర్ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, ఉన్నత విద్యా మండలి ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది దోస్త్ ద్వారా మొదటి విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను సోమవారం(మే 6) నుంచి ప్రారంభిస్తున్నట్టు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 6 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 03న చేపట్టి.. జూన్ 4 నుంచి 10 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించ నున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1,066 డిగ్రీ కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ యేడాది బీఎస్సీలో బయో మెడికల్ సైన్స్‌తోపాటు బీఏలో హిస్టరీ-ఎకనామిక్స్- పొలిటికల్ సైన్స్, బీఏ- పబ్లిక్ పాలసీ ఎండ్ గవర్నెన్స్, బీకామ్ ఫైనాన్స్ కోర్సును ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టీ యాప్ పోలియో మొబైల్ యాప్ ద్వారా ఫోటో అథెంటికేషన్‌ను చేసుకోవ డానికి వీలవుతుంది. ఈసారి దోస్త్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్టు తెలిపారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు.

**రిజిస్ట్రేషన్ వివరాలు..**

మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 6 నుంచి 25 వరకు. వెబ్ ఆప్షన్లు మే 15 నుంచి 27 వరకు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 3న. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 4 నుంచి 10 వరకు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 4 నుంచి 13 వరకు. వెబ్ ఆప్షన్లు జూన్ 4 నుంచి 14 వరకు. సీట్ల కేటాయింపు జూన్ 18. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 19 నుంచి జూన్ 25 వరకు.

మూడో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 19 నుంచి జూన్ 25 వరకు. వెబ్ ఆప్షనున జూన్ 19 నుంచి జూన్ 26 వరకు. సీట్ల కేటాయింపు జూన్ 29. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 29 నుంచి జూలై 3 వరకు. మూడు విడతల్లో ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో అలాట్ అయిన కాలేజీల్లో జూన్ 19 నుంచి జులై 5 వరకు సమర్పించాల్సి ఉంటుంది. స్టూడెంట్స్ ఓరియంటేషన్ ఇన్ కాలేజెస్‌ను జులై 1 నుంచి 6 వరకు నిర్వహించి.. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించ నున్నట్టు దోస్త్-2024 షెడ్యూల్‌ను ప్రకటించారు.

## రాహుల్ నామినేషన్ కోసం రాయ్‌బరేలికి మల్లికార్జునఖర్గేతోపాటు రేవంత్ పయనం



బేగంపేటకు చేరుకున్న మల్లికార్జునఖర్గేకు స్వాగతం పలుకుతున్న అనిల్‌కుమార్‌యాదవ్.

**హైదరాబాద్ (బేగంపేట), మే 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే శుక్రవారం బేగంపేట విమానాశ్రయానికి ఉదయం గం 9.15 లకు చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు ప్రభుత్వ సలహా దారు వేణుగోపాల్, ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం బేగంపేట నుంచి గం.9.50 నిలకు ప్రత్యేక విమానంలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని వెంటబెట్టుకుని ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలికి బయలుదేరి వెళ్లారు. రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలికి వెళ్లారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గం 5.15నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి జగిత్యాల ధర్మపురి జిల్లా రాజారాంపల్లికి హెలికాప్టర్‌లో బయలుదేరివెళ్లారు. ఈ సందర్భం గా బేగంపేట విమానాశ్రయంలో పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.

## కాంగ్రెస్ ఘర్‌వాపసీల నిలిపివేత

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త :** ఘర్‌వాపసీ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అదిష్ఠానం తాత్కాలికంగా ఆంక్షలు విధించింది. ఆదిలాబాద్ జిల్లా నాయకులు మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆదిలాబాద్ నియోజకవర్గ నాయకులు గండ్రత్‌సుజాత సంజీవ రెడ్డిలు కాంగ్రెస్‌పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కిసాన్‌కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి సమక్షంలో మంగళవారం చేరారు. ఆదిలాబాద్ సీనియర్ నేతలు గతంలో కంది శ్రీనివాసరెడ్డికి అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో అలకవహించి పార్టీకి రాజీనామాచేశారు. వారి చేరిక సందర్భంగా టిపిసిసివర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఘర్‌వాపసీగా అభివర్ణించారు. ఈ నాయకుల వల్ల ఆదిలాబాద్ నుంచి మొదలుకొని అలంపూర్ వరకు కాంగ్రెస్‌పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఇరువై ఏళ్ళ తరువాత ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిగా గెలుపొందే అవకాశం ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో అక్కడ జగ్గారెడ్డి వూహించిన దానికంటే భిన్నంగా లుకలుకలు ఏర్పడుతు న్నాయి. ఆదిలాబాద్ ఇంచార్జీగా మంత్రి సీతక్క ఆరుగాలం కష్టించి నిర్మించిన సామ్రాజ్యం వీరి రాకతో సంస్థాగతంగా బలహీనపడుతుం డటంతో ఘర్‌వాపసీలను తాత్కాలికంగా చేరికను నిలిపివేశారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ చేరికల కమిటీ మెంబర్ జగ్గారెడ్డి ఇటీవల చేరిన ఆదిలాబాద్ జిల్లా మాజీ డిసిసి నాయకడు సాజిద్‌ఖాన్ సుజత, సంజీవరెడ్డిల అనివార్య కారణాల వల్ల ఎఐసిసి ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ సూచనల మేరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించారు.

## 'తాత నీకు టాటా'

**బిజెపిపై సరికొత్త విడియో విడుదల చేసిన కాంగ్రెస్**

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్ళుతున్న కాంగ్రెస్‌పార్టీ తాజాగా మరో వీడియోను విడుదల చేసింది. విభజన చట్టాల అమలులో వైఫల్యాలు వరంగల్, కరీంనగర్ స్మార్ట్‌సిటి పనులు నిర్లక్ష్యం, 2020లో హైదరాబాద్ వరదల సమయంలో కేంద్రం ఎలాంటి సాయం అందించకపోవడంతో ఐటిఐఆర్ లాంటి అనేక అంశాల్లో తెలంగాఖు బిజెపి అన్యాం చేసిందని వీడియోలో పేర్కొన్నారు, పదేళ్ళు తెలంగాణకు ద్రోహం చేసిందిచాలు తాతా నీకు టాటా అంటూ రూపొందించిన వీడియో వైరల్‌గా మారింది.

## ఐదు నెలల్లో 38,155 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా

**డిప్యూటీ సిఎం, విద్యుత్ మంత్రి విక్రమార్క**

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది డిసెంబరు నుండి ఏప్రిల్ నెలాఖరు వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 38155 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేసినట్లు ఆ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క వెల్లడించారు. ఒకే రోజు గరిష్టంగా 15497 మెగావాట్ల పీక్ డిమాండ్‌ను అధిగమించిన చరిత్ర తమదేన న్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో గత ప్రభుత్వ హయంలో 36207 మిలియన్ యూనిట్లు మాత్రమే వినియోగం జరిగిందని చెప్పారు. అయితే బిఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కడా విద్యుత్ కోతలు లేవని స్పష్టం చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చినప్పటి నుండి నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సాంకేతిక కారణాలతో అంతరాయం ఏర్పడితే వెంటనే సిబ్బంది అక్కడ కరెంటును పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. ఈ వేసిలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరడంతో సహజంగానే కరెంట్ డిమాండ్ పెరిగి లోడ్ పెరిగితే ట్రిప్పు కావడం సహజమన్నారు.

## మోడీ వసూలు చేస్తున్న పన్నులు సంపన్నుల కోసమే

**మళ్లీ అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారు**

**టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్**




మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 3, ప్రభాతవార్త:** దేశంలో ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోడీ టాక్స్ నడుస్తున్నదని దేశప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు 21 మంది పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తున్నారని టి-పిసిసి క్యాంపెయిన్ కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్‌లు ఎత్తివేసేందుకు, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలో భాగంగానే తమకు 400 సీట్లు ఇవ్వాలని మోడీ ప్రజలను కోరుతున్నారని ఆరోపించారు. సంపన్నులు, బడా కార్పొరేట్లకే తప్ప పేదప్రజలకు మోడీ ఏంచేశారో చెప్పలేనిస్థితిలో ఉన్నారని ఆయన విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజె) ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. మోడీ హయంలో అదానీ, అంబానీల ఆస్తు లు ఏవిధంగా పెరిగాయో అందరికి తెలుసునని, దేశంలో అత్యంత ధనిక పార్టీగా బిజెపి ఎదిగిదంటే కార్పొరేట్ సంస్థలను బెదరించడం లేక లబ్ధి చేకూర్చే ఎలక్ట్రోలర్ బాండ్ల ద్వారా బిజెపి వసూలు చేసిందని ఆరోపించారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఆదేవిధంగా అక్రమ మార్గంలో నడిచిందని దేశంలో మూడో అతిపెద్ద సంపన్న పార్టీగా ఎదిగిందన్నారు. అభివృద్ధి గురించి చెప్పుకోలేని మోడీ ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోపై మోడీ పచ్చి అబద్దాలు ఆడుతున్నారని ఒకే వర్గం వారికి తమ మ్యానిఫెస్టో మెయిల్ చేస్తుందని ప్రధాని దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ తోడేళ్లు నక్కలనే కాదు రాబంధులను తినేవారని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం రావడం ఖాయమని సేద వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పోరాటం కొనసాగిస్తున్నారని ఆయన వివరించారు. కార్య క్రమానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ అధ్యక్షత వహించగా, సీనియర్‌జర్నలిస్టు ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చడానికి స్థలం అమ్మాలంటూ భర్తపై ఒత్తిడి

**గొలుసులతో కట్టేసి గదిలో నిర్బంధం.. ఘట్‌కేసర్‌లో అమానవీయ ఘటన**



గొలుసుతో భర్త నరసింహను నిర్బంధించిన భార్య భారతి, గొలుసును విప్పుతున్న పోలీసు

**ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త:** ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చడానికి ప్లాట్ అమ్మాలంటూ భర్తపై ఒత్తిడి చేసి గొలుసులతో గదిలో నిర్భంధించిన అమానవీయ ఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. భార్య, ఇద్దరు కుమారులు కలిసి తండ్రిని చిత్రవధ చేసి మూడు రోజులుగా నిర్భంధించడాన్ని స్థానికుడొకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడంతో విషయం బయటకు వచ్చింది. ఈఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు భార్య, ఇద్దరు కుమారులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్ నగర్ బుడగజంగాలకాలనీకి చెందిన పత్తి నరసింహ (50)కు భార్య భారతీ, ఇద్దరు కుమారులు గణేశ్, రాజు, ఇద్దరు కుమార్తెలు ఉండగా వారి వివాహాలు జరిగాయి. బుడగజంగాల కాలనీలో భార్య, భర్తలకు ప్లాట్లు ఉండగా భార్య పేరు మీద ఉన్న స్థలంలో ఇల్లు నిర్మించుకోగా నరసింహ పేరు మీద 115 గజాల ఖాళీస్థలం ఉంది. నరసింహ్మ భవన నిర్మాణ సెంట్రింగ్ పని చేస్తుండగా కుటుంబంలో అప్పులు కావడంతో ప్లాట్ అమ్మాలని నరసింహను గత ఐదు నెలలుగా భార్య, కుమారులు ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆస్తి విషయంలో భార్య, కొడుకులతో గొడవలు జరుగుతుండటంతో ఇంట్లో నుంచి వెళ్లి పోయి యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటిసోమారంలో నరసింహ గత సంవత్సర కాలంగా తన తల్లి సంగమ్మతో కలిసి ఉంటున్నాడు. ఆచూకి తెలుసుకున్న 30న భార్య భారతీ, కుమారులు ఏప్రిల్ 30న నరసింహ ఉంటున్న ఇంటికి వెళ్లి పట్టుకొని ఘట్‌కేసర్‌లోని తమ ఇంటికి తీసుకువచ్చి బయటకు వెళ్లకుండా ఒ గదిలో చేతులతో మెడకు గొలుసులతో కట్టేసి నిర్బంధించారు. తన పేరు మీద ఉన్న స్థలం కూడా అమ్మితే తనను పట్టించుకోకుండా ఇంట్లో నుంచి వెళ్ల గొడుతారనే భయంతోనే నరసింహ వారికి దూరంగా ఉంటున్నాడని తెలిపారు. మూడు రోజులుగా గదిలో నిర్బంధించిన విషయాన్ని స్థానికుడు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి మాజీ ఎంపిటిసి గడ్డం మహేశ్‌కు తెలియజేయడంతో ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మహేశ్, పోలీసులు చేరుకొని భార్య భారతీని మందలించి నరసింహను గొలుసుల నుంచి విడిపించి విముక్తి కల్పించి ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుడు నరసింహ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని భార్య భారతి, కుమారులు గణేశ్, రాజుపై కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీకాంత్ మరో కొంత మందిని విచారిస్తున్నారు. ఈమేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ సీఐ సైదులు పేర్కొన్నారు.

## హెచ్‌సియులో మళ్లీ రోహిత్ వేముల ఆత్మహత్య అంశం..

# పోలీసుల నివేదికపై విద్యార్థి సంఘాల ఆందోళన

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎనిమిదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి రోహిత్ వేముల వివాదం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. సెంట్రల్ యూని వర్సిటీ కుల వివక్ష కారణంగానే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని, రోహిత్ వేముల ఆత్మహత్య యూనివర్సిటీ చేసిన హత్యగా విద్యార్థులు నాడు ఆందోళనకు దిగారు. విద్యార్థుల ఆందోళనకు దేశవ్యాప్తంగా మద్దతు లభించడం, ఆందోళన రాజకీయ కోణం తీసుకోవడంతో రోహిత్ ఆత్మహత్య దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా హైకోర్టుకు పోలీసులు సమర్పించిన నివేదిక మరోసారి విద్యార్థుల ఆందోళనకు దారి తీసింది. రోహిత్ వేముల ఆత్మహత్యకు కుల వివక్ష కారణం అనేందుకు ఎటువంటి కారణాలు లభించలేదని, విసి అప్పారావుకు ఈ ఆత్మహత్యతో ఎటువంటి సంబంధం లేదని శుక్రవారం పోలీసులు హైకోర్టుకు తుది నివేదిక సమర్పించారు. కుల సర్టిఫికేట్ విషయంలో రోహిత్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నివేదికలో తెలిపారు. పోలీసుల నివేదికతో హైకోర్టు విచారణను ముగించింది.



వర్సిటీ ప్రధానగేటు ముందు ఆందోళన చేపడుతున్న విద్యార్థులు

**హెచ్‌సియులో విద్యార్థుల ఆందోళన**

రోహిత్ వేముల ఆత్మహత్యపై గచ్చిబౌలి పోలీసుల నివేదిక, హైకోర్టు విచారణ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. వర్సిటీలోని వెలివాడ నుంచి ప్రధాన గేటు వరకు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## మోడీపై తప్పుడు ఆరోపణలు సరికాదు

**రేవంత్ భాష ఎంతవరకు సమంజసం**


**బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ ప్రచార సభలలో ప్రధానమంత్రి నరేంద్రమోడిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, సంస్కారం లేని భాషను ఉపయోగిస్తున్నారని బిజెపి సీనియర్ నేత, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శుక్ర వారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిందన్నారు. ఉచిత బియ్యం, వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధర, రైతులకు సబ్సిడీపై ఎరువులను అందించిన విషయాన్ని వివరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి రుణామాఫీ పేరు రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డుని ఇస్తున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోడీపైన, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి తనపైన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో రిజర్వేషన్‌లు కొనసాగించనున్నట్లు తెలిపారు. సమావేశంలో బిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్, చేవెళ్ల పార్లమెంటు కన్వినర్ మల్లారెడ్డితో పాటు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సునీత, పోరెడ్డి కిషన్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకం

**బిజెపి ఎంపి డా.లక్ష్మణ్**



**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అని, నెహ్రూకి నచ్చలేదని, అందుకే ఆయన్ను ఓడించారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపుకోసం కాంగ్రెస్ అబద్దాలతో అడ్డదారులు తొక్కుతుందన్నారు. ఎలాగైనా గెలవాలని వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నా రన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అనుకూల వ్యతిరేక వర్గాలను ఏర్పాటు చేసి ఘర్షణ వాతావ రణం సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి మార్పు ఉండదని చెప్పినప్పటకీ కాంగ్రెస్ తప్పుదారి పట్టిస్తున్నా రన్నారు. ప్రధానమంత్రి మోడినే స్వయంగా చెప్పినా కూడా రేవంత్‌రెడ్డి పదేపదే రిజర్వేషన్ల విషయం ముందు వేస్తున్నాడు. తొమ్మిది సంవత్సరాల అధికారం తరువాత కెసిఆర్‌కు గర్వం పెరిగితే, కేవలం 90 రోజుల అధికారంలోనే రేవంత్‌రెడ్డికి గర్వం పెరిగిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని నీ అవమానపరిచే విధంగా మాట్లాడటం సరికాదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మోడీ ప్రభుత్వంలో అకాశాన్నంటిన పెట్రోల్, డీజిల్ ధరలు :మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 3, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి పాలనలో పెట్రోల్,డిజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం అడ్డగుట్ట రోడ్‌షోలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ పట్టించుకోలేదన్నారు. సికింద్రాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అభివృద్ధికి ఒక్క రూపాయికూడా పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక సెస్‌ల పేర్లతో 30 లక్షల కోట్లు మోదీ ప్రభుత్వం వసూల్ చేసిందన్నారు. అందులో రూ.1.50 లక్షల కోట్లు అంబానీ వంటి కార్పొరేట్ పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టారన్నారు. 4 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో జిహెచ్‌ఎంసీలో 16 సీట్లు బారీ మెజార్టీతో బిఆర్ఎస్ కైవసం చేసుకుందన్నారు. అదే విధంగా సికింద్రాబాద్ నుంచి 46 వేల మెజార్టీతో పద్మారావును గెలిపించుకున్నారన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ బడే బాయ్ బడా మోసం చేస్తున్నాడని, రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి చోటా బాయ్ చోటా మోసం చేస్తున్నాడని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, నీళ్ల కష్టాలు వచ్చాయన్నారు. ప్రజల దీవెనెలతోనే కార్పొరేటర్‌స్థాయి నుంచి ఢిల్లీ పార్లమెంట్ పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎసికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి టీ.పద్మారావు గౌడ్, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, బిఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట రోడ్‌షోలో ప్రసంగిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, అభ్యర్థి పద్మారావుగౌడ్

## కార్మికుల హక్కుల సాధనలో ఐఎన్‌టియుసిది కీలక పాత్ర

**ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి**

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 3, ప్రభాతవార్త:** దేశంలో కార్మికుల హక్కులను పరి రక్షించడంలోనూ, డిమాండ్లు సాధించడంలో ఐఎన్‌టియుసియే నేటికి కీలక పాత్రను పోషిస్తున్నదని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి చెప్పారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం కేంద్రంలోని కాంగ్రెస్ పాలనలో కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మికుల భద్రత, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం, కార్మికుల రక్షణకు సంబంధించిన చట్టాలను రూపొందించడంలో ఐఎన్‌టియుసి కీలక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. ఐఎన్‌టియుసి 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ హయంలో ఆనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఐఎన్‌టియుసి అమలు చేయిస్తూ వస్తున్నదని, 2014లో వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ నిరంకుశ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. మోదీ ప్రభుత్వ పాలనలో శ్రామిక వర్గంపై తీవ్ర ప్రమాదకరమైన దాడులు జరుగుతున్నాయని, బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అందరిని ఐక్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగంను అదుపు చేయకుండా మోడీ మతవిద్వేషాలను రెచ్చగొడుతూ లోక్‌సభ ఎన్నికల్లో అడ్డగోలుగా గెలిచేందుకు దేశయాత్ర చేస్తున్నారని ఆయన ధ్వజమె త్తారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించి తగిన బుద్ధి చెప్పా లని ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడానికి కార్మిక లోకం కృషి చేయాలని అంబటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈ సభకు ఐఎన్‌టియుసి రాష్ట్రఅధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, నాయకులు జి.ఐలయ్య, ఎ.వి.జేమ్స్, చాంద్ పాషా, నడిమిటి నాగరాజు, రమేష్‌యాదవ్, అనిల్‌రెడ్డి, భాస్కర్, గురు ప్రసాదరావు, ఎం.కృష్ణారెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




సభలో ప్రసంగిస్తున్న అంబటి కృష్ణమూర్తి

# ధనుష్-శేఖర్ కమ్ముల 'కుబేర' నుంచి కింగ్ నాగార్జున ఫస్ట్‌లుక్...



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, నేషనల్ అవార్డు విన్నర్, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల రూపొందిస్తునన సోషల్ డ్రామా కుబేర. మైథలాజికల్ పాన్‌ఇండియన్ చిత్రంగా రాబోతున్న ఈసినిమాలో టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా కింగ్ నాగార్జున ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రివీల్ చేశారు. స్టార్ స్పోర్ట్స్ వేదికగా ఐపిఎల్ 2024 ప్రసారం మధ్యలో విడుదల చేసిన నాగార్జున ఫస్ట్‌లుక్, గ్లింప్స్ సినిమాపూ క్యూరియాసిటీని పెంచింది. సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ గేమ్ సమయంలో కింగ్ నాగార్జున ఫస్ట్‌లుక్‌ను టెలికాస్ట్ చేశారు. ఈ ఇంటెన్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వర్షం పడుతుండగా గొడుగు పట్టుకుని కళ్లద్దాలు పెట్టుకుని మ్యాన్లీగా నాగార్జున కన్పించారు. ఈచిత్రంలో రష్మిక మందన్న, జిమ్ సర్భ్‌తోపాటు భారీతారాగణం నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్లపై సునీల్ నారంగ్ పుస్కుర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమాను ఏకకాలంలో తమిళ, తెలుగు, హిందీ, భాషల్లో చిత్రీకరిస్తున్నారు.

## ' ఓ మంచి ఘోస్ట్'

దెయ్యం సినిమా అంటే జనాల్లో ఓ రకమైన ఇంట్రెస్ట్ చూస్తుంటాం.. అన్నివర్గాల ఆడియెన్స్ ఘోస్ట్ సినిమాలను ఇష్టపడుతుంటారు. సరిగ్గా అదే ఫార్ములాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది 'ఓ మంచి ఘోస్ట్' హారర్ సన్నివేశాలకు



హాస్యం జోడించి నేటితరం ఆడియెన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్తగా ఈసినిమాను రూపొందిస్తున్నారు. మార్క్‌సెట్ నెట్వర్క్స్ బ్యానర్‌పై హాస్యభరితమైన హారర్ సినిమాగా ఓ మంచి ఘోస్ట్ (ఓఎంజి) రానుంది.ఇటీవల విడుదలైన ఫస్ట్‌సాంగ్ లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా విడుదలైన గ్లింప్స్, కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేశాయి. ఓ మంచి ఘోస్ట్ కాన్సెప్ట్ పోస్టర్‌లో సినిమా థీమ్ ఎలా ఉంటుందనే విషయాన్ని స్పష్టం చేశారు..

## 'కృష్ణమ్మ' హిట్ కావాలని కోరుకుంటున్నా: రాజమౌళి



వెర్సటైల్ హీరో సత్యదేవ హీరోగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. వివి గోపాలకృష్ణ ఈసినిమాకు దర్శకత్వం వహించారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచలం క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మాలపాటి ఈ మూవీని నిర్మించారు.. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్ సినిమాను మే 10న భారీ ఎత్తున విడుదల చేస్తు న్నారు. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరా బాద్‌లో నిర్వహించారు.. పాన్‌ఇండి యా డైరెక్టర్ ఎస్ఎస్ రాజ మౌళి , స్టార్ డైరెక్టర్స్ కొర టాల శివ, అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని పాల్గొన్నారు. వీరు ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం రాజమౌళి మాట్లాడుతూ, ఈమూవీతో సమర్పకుడిగా మారుతున్న కొరటాల శివగారిని మనస్ఫూర్తిగా అభినం దనలు తెలియజేస్తున్నానని , ఆయన ఈ సినిమాను ప్రజెంట్ చేస్తున్నారంటే అందరికీ స్పెషల్ ఎట్రాక్షన్ ఉంటుందన్నారు. శివగారితో ఈసినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటు న్నానని, టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు కొరటాల శివ, సంగీత దర్శకుడు కాలభైరవ, హీరోయిన్ అతీరా రాజ్, హీరోయిన్ అర్చనా అయ్యర్, బివిఎస్ రవి, చిత్ర దర్శకుడు వివి గోపాలకృష్ణ, మైత్రీ మూవీ మేకర్స్ యలమంచిలి రవిశంకర్, హీరో సత్యదేవ్ మాట్లాడారు

## 'జితేందర్‌రెడ్డి' ట్రైలర్

ముదుగంటి క్రియేషన్స్‌పై ముదుగంటి రవీందర్‌రెడ్డి నిర్మాతగా, విరించి వర్మ దర్శకత్వంలో నటుడు రాకేష్ వర్రె లీడ్‌రోల్‌లో నటించిన సినిమా జితేందర్‌రెడ్డి. 1980 నాటి



కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతోంది.. వైశాలి రాజ్, రియా సుమన్, ఛత్రపతి శేఖర్ తదితరులు నటించారు. గతంలో ఈసినిమాకు సంబంధించిన టైటిల్‌ఫస్ట్‌లుక్ పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచేశాయి.. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.

## ప్రతిభావంతులకు ఆహ్వానం

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్'తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన తర్వాత సీక్వెల్ జైహనుమాన్‌తో ప్రేక్షకులకు గ్లోబల్ ఎక్స్‌పీరియన్స్ అందించబో తున్నారు.



ప్రశాంత్ వర్మ తన తదుపరి ప్రణాళికలను రివీల్ చేశారు. తన నెక్స్ట్ పాన్ ఇండియా ప్రాజెక్టు కోసం ప్రశాంత్‌వర్మ, బిగ్ స్టార్‌తో కలిసి పనిచేయనున్నారు. జైహనుమాన్ ఫ్లోర్ పైకి వెళ్లే ముందు ఇది ప్రారంభం కానుంది. తెలుగు సినిమా చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రతిభావంతులందరినీ తన పివిసియులో

## 'ది ఇండియన్ స్టోరీ' ప్రీరిలీజ్ ఈవెంట్



రాజ్ భీమ్‌రెడ్డి, జరా ఖాన్ హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా ది ఇండియన్ స్టోరీ. చమ్మక్ చంరద, ముక్తార్ ఖాన్, రామ రాజు, సమీర్, సివిఎల్ నరసింహారావు, అనంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానిన ది భీమ్‌రెడ్డి క్రియేషన్స్ బ్యానర్‌పై రాజ్ భీమ్‌రెడ్డి నిర్మించారు.. మన సమాజంలో మత సామరస్యం ఉండాలనే మంచి సందేశంతో అన్ని కమర్షియల్ అంశాలు కలిపి ఈసినిమాను దర్శకుడు రాజశేఖర్‌రెడ్డి రూపొందించారు.. ఈచిత్రం రిలీజ్‌కు వస్తోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను రామానాయుడు స్టూడియోస్‌లో నిర్వహించారు. నిర్మాత, హీరో రాజ్‌భీమ్‌రెడ్డి మాట్లాడుతూ, ఈసినిమాను మేం నిర్మించటం వెనుక ఎలాంటి రాజకీయ శక్తులు లేవన్నారు. ఒక మంచి సందేశాత్మక సినిమా కమర్షియల్ అంశాతో రూపొందించే ప్రయత్నం చేశామన్నారు. సెన్సార్ విషయంలో చాలా ఇబ్బందులు పడ్డామని చెప్పారు. టీం అంతా ఎంతో కష్టపడిందన్నారు. సీరియస్ సబ్జెక్టుతో ఉండదని, కామెడీ, యాక్షన్, డ్రామా అన్ని అంశాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రాజశేఖరరెడ్డి, జరాఖాన్, సహనిర్మాత కమల్‌హాసన్ పాత్రుని, ఎడిటర్ జెపి వన్‌మీడియా పార్థు తదితరులు మాట్లాడారు.

## 'కౌసల్య తనయ రాఘవ'

ఫీల్‌గుడ్, వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీలకు ఎపుడూ ఆదరణ ఉంటుందనే సంగతి తెలిసిందే.. అలాంటి కథా చిత్రంగా రాజేష్ కొంచాడా, శ్రావణి



శెట్టి హీరో, హీరోయన్లుగా నటించిన చిత్రం కౌసల్య తనయ రాఘవ' అనే మూవీ రాబోతోంది.. ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కుటుంబ సమేతంగా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతంది.. 1980 నేపథ్యలో జపరిగే ఓ అందమైన కుటుంబ ప్రేమ కథగా రూపొందింది.. అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం వహిస్తున్నారు.

## ఘనంగా 'సర్పంచ్' మూవీ ప్రారంభం



జ్ఞాన ఆర్ట్స్ వారి ప్రేక్షక ఫిలిమ్స్ బ్యానర్‌పై జట్టి రవికుమార్ ఎంఎ దర్శకుడిగా వ్యవహరిస్తూ నిర్మిస్తున్న చిత్రం సర్పంచ్.. ఈ చిత్రం ప్రారంభోత్సవ వేడుక శుక్రవారం ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. బోయినపల్లి హనుమంతరావు, సీతారామస్వామి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ పెండ్యాల సత్యనారాయణ, హైకోర్టు అడ్వకేట్ కుడికాల ఆంజనేయులు, బి.రమేష్, అంజనీ, జట్టి రజిత, అక్షర జ్ఞాన, అనోగ్న, జ్ఞాన సిద్ధార్థ, అంబేద్కర్ శాస్త్రి, బంటు ప్రవీణ్, పోతరాజు, ప్రశాంత్, సంతప్, బంటు అశ్రిత , ఉమామ మేశ్వరరావు తదితరులు నటిస్తున్నారు.

## నేడు తెనాలిలో సినిమా దర్శకుల దినోత్సవం

### - తొమ్మిది మంది దర్శకులకు పురస్కారాల ప్రదానం

తెనాలిలో శనివారం సినిమా దర్శకుల దినోత్సవం జరుపుతున్నట్టు 'మా-ఎపి' వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు.. తొలిసారిగా తెనాలిలో తొమ్మిది మంది దర్శకులకు ఒకే వేదికపై దర్శకరతన్న దాసరి నారాయణరావు పేరిట పురస్కారాలు అందజేస్తున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు రత్న పార్ట్యూన్ కళ్యాణ మండపంలో జరుగుతుందన్నారు. దివంగత దాసరి నారాయణరావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ దర్శకుడు సి.ఉమామహేశ్వరరావుకు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా సూపర్‌స్టార్ కృష్ణపురస్కారాన్ని బోయపాటి కామేశ్వరరావు, ఇదే వేదికపై ఆంధ్ర దర్శకులు భరత్ పారేపల్లి, అచ్చన శ్రీనివాసయాదవ్, ఓం సాయి, డాడి శ్రీనివాస్, బి.సోమసుందరం, చలువాది శివ ప్రసాద్, సువశ్రీ ముఖర్జీ లకు పురస్కారాల ప్రదానం ఉంటుందన్నారు.

## సీన్స్ షాకింగ్‌గా ఉంటాయి: హీరో సుహాస్

సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వై.కె దర్శకత్వం వహిస్తున్నారు. జెఎస్ మణికంఠ, టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. పాయల్ రాధాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లుగా



నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 3న ఈ సినిమా విడుదలై హిట్ టాక్ అందుకుంది. ఈ సందర్భంగా హీరో సుహాస్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే. దర్శకుడు చెప్పిన కాన్సెప్ట్ చాలా బాగా నచ్చిది. ఆయన అనుకున్న స్క్రీన్‌ప్లే, డ్రామా, క్లైమాక్స్ అదిరిపోయాయి. కథ విన్న వెంటనే చేసేద్దామని ఫిక్స్ అయ్యాను.. ఇందులో ఆర్జేగా పనిచేస్తాను.. కుర్రాడి పాత్రే. అయితే తనకున్న ఫేస్ బ్లైండ్‌నెస్ కారణంగా ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుంటాడు? ఆ సమస్యలను ఎలా పరిష్కరించకుంటాడనేది క్యారెక్టర్. ఈ పాత్ర కోసం పదిరోజులపాటు వర్క్‌షాప్ చేశాం. దర్శకుడితో కూర్చుని పాత్ర ఎలా ఉండాలి., ఆ పాత్ర బౌండరీలు ఏంటి? ఇవన్నీ వర్క్‌షాప్‌లో ప్రిపేర్ అయిన తర్వాత షూట్‌కి వెళ్లాం. అర్జున్‌తో పనిచేయటం చాలా హ్యాపీగా ఉంది. తనకి దర్శకుడిగా తొలి చిత్రమే అయినా సుకుమార్ గారితో ఆయ పెద్దపెద్ద సినిమాలకు పనిచేశారు. తనకి చాలా అనుభవం ఉది. చాలా అనుభవం ఉన్న దర్శకుడిలానే ఈ సినిమాను అద్భుతంగా చేశారు. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే దిల్‌రాజు గారి నిర్మాణంలో జూలైలో ఓ సినిమా విడుదల కానుంది. అది చాలా కొత్త కామెడీ ఎంటర్‌టైనర్. కేబుల్‌రెడ్డి షూట్ జరుగుతోంది. అమెజాన్ ప్రైమ్‌లో కీర్తి సురేష్‌గారితో చేస్తున్న ప్రాజెక్టు షూట్ స్టార్ట్ అవ్వాలి. కార్తిక్ సుబ్బరాజ్‌గారితో ఒక సినిమా ఉంది. అలాగే ఆనందరావు అడ్వంచర్స్‌తో పాటు మరికొన్ని కథలు ఉన్నాయి.

## జీవితాలు బాగుండాలంటే చదువే మార్గం..

**తమ జీవితాలు బాగుండాలంటే చదువే మార్గం అనుకున్నారు. అడుగడుగునా ఎదురైన సవాళ్లను దాటి మేటిగా నిలిచారు. తాజాగా విడుదలైన తెలుగు రాష్ట్రాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పేదింటి అమ్మాయిలు.**



**సౌకర్యాలు లేకున్నా... మంచి మార్కులతో...** జీవితం అందరికినఈ వడ్డించిన విస్తరి కాదు. దాన్ని అందుకోవాలంటే చదువే సరైన మార్గం అంటోంది దుంప శ్రావణి. ప్రాణాలనుపణంగా పెట్టి పనులు చేసే అమ్మానాన్నలకు అండగా నిలవడమే లక్ష్యం. అంటూ చదువుల్లో ముందుకు దూసుకుపోతోంది. మా స్వస్థలం.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని రహీంఖాన్‌పేట. ఉన్న ఊరిలో ఉపాధి అవకాశాలు లేక ఆ కుటుంబం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తికి వలసొచ్చింది. నాన్న రవి, అమ్మ విజయ.. ఇద్దరూ మట్టి కార్మికులు. వ్యవసాయ బావుల తవ్వకాలు, పూడికతీత పనులు చేస్తుంటారు. నిత్యం ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని చేసే పనులు ఇవి. ఇంత చేసినా వచ్చే ఆదాయం అరకొరే. అద్దె ఇంట్లో జీవినం. ఒళ్లు హూనమయ్యేలా పనిచేసేది మా కోసమే అని గుర్తొచ్చినప్పుడల్లా ఎంతో బాధ కలిగేది. ముగ్గురు పిల్లల్లో నేను చివరిదాన్ని. బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేయగలిగితేనే వాళ్ల శ్రమను తగ్గించగలిగేది. దీనికి తోడు పల్లెల్లో వైద్య సౌకర్యాలు లేకపోవడంతో వైద్య విద్య చదవాలనుకున్నా. స్థానికంగా పదో తరగతి చదివి 9.5 గ్రేడ్ అందుకున్నా. ఇంటర్ న్యాలకొండపల్లి ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో చదివా. బైపిసిలో 1000కి 973 మార్కులు సాధించా. తరగతిలో పాఠాలు శ్రద్ధగా వినడం, నోట్స్ రాసుకుని ఇంటి దగ్గర రివిజన్ చేసుకోవడం వల్లే నేను సాధించగలిగా. నీట్‌లోనూ మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ వైద్యురాలిగా పేదలకు వైద్యం చేయాలనుకుంటున్నా.



**ప్రభుత్వ సంస్థల్లో చదివి...** ఏదైనా సాధించాలనుకునేవారికి పేదరికం అడ్డుకాదని నిరూపిస్తోంది కాపెర్ల సాయి శ్వేత. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేదని ప్రభుత్వ కళాశాలలో చేర్పిస్తే.. కార్పొరేట్ విద్యార్థులకు పోటీనిస్తూ 968 మార్కులు సాధించింది. తోటివారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. మాది అన్నమయ్య జిల్లాలోని మారుమూల గ్రామం మిట్ట కమ్మపల్లి. నాన్న కాపెర్ల సుబ్బరాయుడు రైతు. అమ్మ అంజనమ్మ. ఏడో తరగతి వరకు మా ఊళ్లోని ప్రైవేటు పాఠశాలలోనే చదివా. తరవాత ఆర్థిక సమస్యల కారణంగా తమ్ముడిని కొనసాగించి.. నన్ను మా ఊరికి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. చదువుపై నాకున్న శ్రద్ధను చూసి, మా హిందీ టీచర్ సత్తార్ హుస్సేన్ పుస్తకాలనూ ఉచితంగా ఇచ్చారు. ఆ ప్రోత్సాహానికి మరింత పట్టుదలగా చదివి పదో తరగతిలో 530 మార్కులు సాధించా. కానీ వ్యవసాయం కలిసి రాక ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. మమ్మల్ని సరిగా చూసుకోలేకపోతున్నామని అమ్మానాన్న బాధపడేవారు. ఇలాగే కొనసాగితే అప్పుల భారం పెరుగుతుందని సమీప పట్టణం రాజంపేటకి చేరుకున్నాం. నాన్నకి ఎలక్ట్రిక్ పనులపై అనుభవం ఉంది. ఆ పనులు చేస్తూ సంపాదన మొదలుపెట్టారు. అంతా బాగుంది అనుకునేంతలో కరోనా. మూడు పూటలా తిండికీ ఇబ్బంది పడ్డ రోజులున్నాయి. ఆ కష్టాలన్నీ బాగా చదవాలన్న కసిని నింపాయి. రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసిలో చేరా. తొలిరోజు నుంచీ స్టడీ అవర్, సాయంత్రాలు ఆరోజు పాఠాలపై పరీక్షలు, ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహించేవారు. ఇవన్నీ సబ్జెక్టులన్నింటిపై పట్టు సాధించడానికి కారణమయ్యాయి. 968 మార్కులతోపాటు కాలేజీ టాపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది. కళాశాలలో ఉచితంగా ఎంసెట్ కోచింగ్‌కి హాజరవుతున్నా. ఇంజినీరింగ్ చేయాలనుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయ్యి అమ్మా నాన్నలను బాగా చూసు కోవా లన్నది నా కల. □

చెలి

## ఆకలి-2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**రకాలు : కడుపుకి సంబంధించిన ఆకలి:** దీన్నే ఫిజికల్ మెడికల్ ఆకలి అంటారు. ఇది అవసరాన్ని బట్టి తినడం వల్ల ఉంటుంది. **నోటి ఆకలి:** రకరకాల రుచులకోసం,కొన్ని పదార్థాల మీద ఇష్టంతో అధికంగా తినాలనే కోరిక ఉండడంతో వచ్చే ఆకలి. **సంతృప్తి హార్ట్‌ఫుల్ ఆకలి:** ఇది ఎమోషనల్స్ బిహేవియర్ ప్రాబ్లమ్స్, వత్తిడి, పొద్దుపోకపోవడం, కాలక్షేపం కోసం వచ్చింది తినాలనుకోవడంతో వచ్చే ఆకలి. **కంటి ఆకలి :** ఆహార పదార్థాల్ని, బేకరీ ఫుడ్స్, స్వీట్స్‌ని కంటితో చూడగానే, తినాలనుకోవడంతో వచ్చే ఆకలి. **ఆకలి ముక్కుద్వారా కల్గడం :** ఆహార పదార్థాల వాసన, మసాలాల్లో అఘ్రాణించడం ద్వారా వాటిని తినాలనుకోవడంతో వచ్చే ఆకలి. **సెల్యులార్ హంగర్:** ఆహారం తిన్న తర్వాత కణాల్లో తిన్నది వంటబట్టి గ్లైకోజిన్ నిల్వవలు, గ్లూకోజ్ వినియోగం జరిగి శక్తి విడుదల కావడం వల్ల కణాల చురుకుదనానికి కలే ఆకలి. **మైండ్ హంగర్:** మానసికంగా ఏదైనా అసహజమైన వాటిని లేదా ఆహారన్ని వేళాపాళా లేకుండా తినాలనిపించడంతో కల్గే ఆకలి. **కంటిన్యూ హంగర్ :** డయాబెటిస్, హైపర్ థైరాయిడిజిమ్, గర్భం దాల్చడం, డిప్రెషన్, హైపోథాలమస్ లోపాల వల్ల ఎప్పుడూ ఆకలిగా ఉండడం జరుగుతుంది. **ఆకలి లక్షణాలు :** నీరసం, చిరాకు తల నొప్పి, వణుకు, కడుపులో ఖాళీగా నొప్పిగా ఉండడం, ప్రేవుల్లో శబ్దాలు కావడం, ఏ పని చేయలేక పోవడం, నిద్ర పట్టక పోవడం, నర్వస్‌నెస్, చెమటలు పట్టడం, అలసట మల, మూత్ర విసర్జన తగ్గడం, కళ్ళు తిరగడం, వికారం, వంటి ఇతర లక్షణాలు కల్గుతాయి. ఇవి ఒకరిలో ఉన్నట్లు మరొకరిలో ఉండవు. **ఆకలి ప్రభావితం చేసే అంశాలు :** వత్తిడి, ఒంటరితనం, విసుగు, సైకాలిజికల్ ఫ్యాక్టర్స్, గ్రెలీన్, లెప్టిన్ హార్మోన్ల ఇంబాలెన్స్, రక్తహీనత, థైరాయిడ్, కౌన్సర్స్, గుండెజబ్బులు దయాబెటిస్, హెచ్ఐవి. కిడ్నీ వ్యాధులు, జెనిటిక్స్, వంశ పారంపర్యత, గొంతునొప్పి, మలబద్ధకం, విరేచనాలు, తలనొప్పి జ్వరాల వంటి ఇన్ఫెక్షన్స్, ఆసిడ్ రిఫ్లెక్స్, డిప్రెషన్, ఆహారం అలవాట్లు, బద్ధకం, నబ్రెయిన్ కెమికల్ ఇంబాలెన్స్, మందులు కడుపులో పురుగులుండడం, ఉపవాసం, అలగడం, కోపం, దంతాలు వచ్చేటప్పుడు ఎలర్జీలు, ఫుడ్ సెన్సివిటీ, అధిక మానసిక శారీరక పరిశ్రమ చేయడం, శ్వాసకోశ, జీర్ణకోశ సమస్యలు, పేదరికం, వాతావరణం విటమిన్లు, పోషకాహార లోపం, ఆహారంపై అనాసక్తి వంటి అనేక అంశాలు ఆకలిపై ప్రభావం చూపుతాయి.



**జాగ్రత్తలు :** రెండు గంట కొకసారి నీళ్ళు రెగ్యులర్‌గా త్రాగాలి. టైమ్ ప్రకారం ఆహారం కొద్ది కొద్దిగా తీసుకోవడం వల్ల ఆకలి పెంపొందుతుంది. పిల్లల కిష్టమైన విధంగా పోషకాహారాన్ని ఇవ్వాలి పిల్లలు, పెద్దలు నడక, యోగా, సైక్లింగ్, ఎక్సర్‌సైజ్‌లు, ఆటపాటలు అలవరుచుకోవడం వల్ల తిన్న ఆహారం వంటబట్టి శక్తి వినియోగం జరిగి చురుకుగా ఉంటారు. ఆకలి అవుతుంది. జింక్‌ఫుడ్, ప్రాసెస్ట్ ఫుడ్, వేపుళ్ళు, మసాలాలు తగ్గించాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాల్ని, సూప్స్‌ని బాగా తీసుకోవాలి. ఆకలి కారణాన్ని బట్టి ఏ రకమైన ఆకలి అని గ్రహించి తగిన జాగ్రత్తలు అవసరమైతే తగిన మందుల్ని వాడాల్సి ఉంటుంది. **ఆకలికి ఉపయోగపడే హోమియో మందులు :** రోగి లక్షణాలు, శారీర తత్వన్ని బట్టి నగ్రాఫైటిస్, అయోడియమ్, కారీకార్బ్, సల్ఫర్, సైలీషియా అల్యూమినా, ఫాస్ఫరస్, సోరినం, కాస్టికం మందుల్ని వైద్య పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. ఉదయాన ఆకలిగా ఉంటే: ఎస్కులస్, కాలీబైక్, అల్యూమినా, కార్బొవెజ్. మధ్యాహ్నం ఆకలిగా ఉంటే : సల్ఫర్, పాస్పరస్, జింకమ్, నేట్రంకార్బ్ **సాయంత్రం :** సెపియా, కాల్కేంయాఫాస్, అంబ్రానగ్రేసియా, ఓలి యాండర్. **అర్థరాత్రి :** రూస్టాక్స్, మెగ్నీషియాకార్బ్, లైకో, పెట్రియం, టారెంట్యులా. □

ఆరోగ్య భాగ్యం

## సత్సాంగత్యం..



నారదమహర్షి సత్సాంగత్య ఫలం గురించి చెప్పమని శ్రీకృష్ణుణ్ణి అడిగాడు. అదేమిటో అనుభవ పూర్వకంగానే చెప్పాలనుకున్నాడు. నారదా! మొదట తూర్పు వైపు వెళ్లి ఒక పశువులశాలలో పేడపురుగును, పశ్చిమదిశగా వెళ్లి పాడుపడిన దేవాలయంలో పావురాన్ని అడిగి నీ సందేహం తీర్చుకో అన్నాడు. నారదుడు వాటిని అడగ్గానే అవి ఆయన పాదాల మీద పడి ప్రాణాలు విడిచాయి. మహర్షి చింతిస్తూ శ్రీకృష్ణుడికి విషయం నవించగా.. అయితే ఈసారి ఉత్తరదిక్కుకు వెళ్లు. అక్కడి సంస్థానంలో రాజు బిడ్డ పుట్టాడు. అతడు నీ సందేహాన్ని తప్పక తీర్చగలడు అన్నాడు. మళ్లీ ఏమవుతుందోనని నారదుడు సంకోచించడం చూసి ఎలాంటి సందేహాలూ అవసరం లేదు. ఈ సారి నిర్భయంగా వెళ్లు! అంతా శుభమే అన్నాడు శ్రీకృష్ణుడు. నారదుడు రాజ మందిరంలో శిశువును ప్రశ్నించిన మరుక్షణం ఆ పసికందు ఒక దేవతగా మారి నారదునికి ప్రణమిల్లి దేవర్షీ అలా ఆశ్చర్యపోతున్నారేమిటి? మీరు చూసిన పేడపురుగును నేనే. తమరి దివ్య సందర్శనంతో పావురంగా జన్మించాను. మరోసారి తమరి దర్శనభాగ్యంతో రాకుమారుడిగా జన్మించా. ఈసారి మీ దర్శనంతో దైవత్వం లభించింది. మహాత్ముల సాంగత్య మహిమ ఇంతటిది అంటూ దేవలోకానికి వెళ్లిపోయాడు. జగద్గురువు ఆదిశంకరాచార్యులు. □

ఆధ్యాత్మికం

## ఓట్స్ వడలు రుచిగా..



◆. మన తెలుగు వారి ఇళ్లల్లో తరచూ చేసే మసాలా వడల్లా ఉత్తరాదివాళ్లు ఓట్స్ మసాలా వడ చేస్తారు. ఇవి తక్కువ నూనె పీలుస్తాయి కనుక ఆరోగ్యానికి మంచిది.

◆. శనగపప్పును ఎక్కువగా నానబెట్టకూడదు. రెండు గంటలు నానితే 80% నాని, మిగిలింది పలుకుగా ఉంటుంది. అలా ఉంటేనే వడలు కరకరలాడతాయి.

◆ పప్పును బరకగా రుబ్బి.. అందులో ఓట్స్, ఉల్లిపాయ ముక్కలు పచ్చిమిర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి.

◆ ఎక్కువ నీళ్లు పోయకుండా.. అవసరం మేరకు చెంచాతో కొద్ది కొద్దిగా పోస్తూ.. పిండిని గట్టిగా కలపాలి. వడలు సరిగా రాకుండా.. పొడి పొడిగా అయిపోతుంటే ఇంకొన్ని నీళ్లు పోయండి.

◆ ముందు హైఫ్లేమ్ మీద నూనెను కాగనివ్వాలి. సలసలా కాగిన తర్వాత.. వడలు వేసి మంటను కాస్త తగ్గించి ఎర్రగా వేయించాలి.

## ఎండల్లో తాజాగా..

**ఎండలు దంచేస్తున్నాయి. ఈ వేడికి చెమట చిరాకు చాలదన్నట్లు దాంతో వచ్చే దుర్వాసనా భయపెడుతుంది. దాన్నుంచి తప్పించుకుని, ఎప్పుడూ తాజాగా ఉండాలా.. అయితే ఈ చిట్కాలు పాటించండి.**

★ ఉదయం, సాయంత్రం తప్పక స్నానం చేయాలి. మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా గోరువెచ్చని నీటినే ఇందుకు ఉపయోగించాలి. రసాయనాలుండే సబ్బులకు దూరంగా ఉండటమే మేలు. గాఢత తక్కువుండే, పరిమళాలు లేని క్లెన్సర్లు, బాడీవాష్‌లు ఎంచుకోవాలి. లేదంటే చర్మం సహజ నూనెలు కోల్పోయి దుర్వాసనకు దారితీస్తుంది.

★ చెమట.. దానికితోడు శరీరంపైకి చేరే దుమ్ము, బ్యాక్టీరియా అలర్జీలకు కారణమవ్వడమే కాదు దుర్వాసనకీ దారితీస్తాయి. అందుకే వారానికోసారి స్క్రబ్ చేయడం తప్పనిసరి. అయితే మృదువుగా చేయడం మాత్రం మర్చిపోవద్దు.



★ చెమట ప్రభావం శరీరానికే పరిమితం కాదు. మాడుపైనా కనిపిస్తుంది. కాబట్టి, వారానికి మూడుసార్లు తలస్నానం తప్పక చేయాలి. మరీ పొడి జుట్టు అయితే రెండుసార్లు చేస్తే సరిపోతుంది. రోజూ వ్యాయామం చేసేవారు, జిడ్డు త్వరగా పట్టేవారు రోజుమార్చి రోజు చేయడం మేలు. □




# తెలంగాణపై దృష్టిపెట్టిన బిజెపి అగ్రనాయకత్వం

హైదరాబాద్, మే 3 (ప్రభాతవార్త): తెలంగాణలో ఎక్కువ పార్లమెంటుస్థానాలను గెలిచేందుకు బిజెపి అగ్రనాయకత్వం దృష్టిసారించింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు క్షేత్ర స్థాయిలో కసరత్తు ముమ్మురం చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు కేంద్రహోంమంత్రి అమిత్ షా వంటి పలువురు పర్యటనలు కొనసాగిస్తున్నారు. ఇద్దరు అగ్రనేతలు వారం ఒక్కసారైనా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని లోకసభ సెగ్మెంట్‌లలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి 10 స్థానాలను గెలవడమే లక్ష్యంగా ప్రణాళిక చేస్తున్నారు. రాష్ట్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు కూడా పాల్గొంటున్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి కూడా ప్రత్యేకంగా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో పర్యటన కంటే కూడా ఎక్కువగా ప్రధాని పర్యటనలు చేస్తున్నారు. ప్రధాని తన పర్యటనలో ప్రజలను ఉత్సాహపరచడంతో పాటు నేతల్లో జోష్ నింపుతున్నారు. ఇప్పటికే పలుసార్లు రాష్ట్రంలో పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, రోడ్ షోల లో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంటు సెగ్మెంట్ల లో బిజెపి జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. అందులో భాగంగానే ప్రతి ఒక్క ఓటు కీలకం అని, అన్ని ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి, ఓటర్లనుసతమవైపు తిప్పుకునేందుకు కృషి చేయాలంటూ నేతలకు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో పెరిగిన ఓటు బ్యాంకు ఆధారంగా చేసుకుని, దానిప్రకారం పక్కా ప్రణాళికతో ముందుకువెళ్తున్నారు. ఓటుబ్యాంకు తక్కువగా ఉన్న పలు ప్రాంతాలలో దృష్టిసారించడంతో పాటు ఆ ప్రాంతాలలో ఇంచార్జ్‌లను నియమించారు. క్షేత్రస్థాయి నుంచి ప్రచారాలను ముమ్మురం చేయాలంటూ జాతీయ నాయకత్వం ఎప్పటికప్పుడు సూచనలు చేస్తుంది. తెలంగాణ నుంచి 10స్థానాలను గెలుపే లక్ష్యంగా బిజెపి ముందుకు వెళ్తుంది. రాష్ట్రంలో ఉన్న 17 స్థానాలలో కనీసం 10 స్థానాలను టార్గెట్ పెట్టుకున్నారు. సర్వేలు, అంతర్గత సర్వేల ప్రకారం ఆరు లోకసభ సెగ్మెంట్లను సులువుగా గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కొంతమేర శ్రమిస్తే మరోరెండు, మరింత కష్టపడితే మరో రెండుస్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయంటూ సర్వే నివేదికలు వస్తున్నాయి. ఈ క్రమంలో నేతలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలంటూ అగ్ర నాయకత్వం ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూనేఉన్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలలో ఉన్న బిజెపి నేతలు, ఆర్ఎస్ఎస్ నేతలను ఈ ప్రాంతాలలో పర్యటలను చేయిస్తున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు క్షేత్రస్థాయిలోశ్రమిస్తున్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటన కంటే ముందు, పర్యటన తరువాత పరిస్థితులు మారుతున్నాయి. ఎక్కువశాతం ఓటర్లను ఆకట్టుకుంటూ మోడీ పర్యటన సాగుతుంది. కేంద్రంలో బిజెపిప్రభుత్వం వస్తే ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వివరిస్తున్నారు. ఏప్రిల్ 30న రాష్ట్రంలో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని అల్లాదుర్గ్‌లో నిర్వహించిన మోడీ సభ విజయవంతం అయింది. ఈ బహిరంగ సభ విజయవంతం కావడంతో, మరో రెండుసభలు నిర్వహించేందుకు బిజెపి నేతలు ప్రణాళికసిద్ధం చేశారు. అందులో భాగంగానే మే 8, 10తేదీలలో రెండురోజుల పాటు బహిరంగసభలు నిర్వహించనున్నారు. మే 8వ తేదీన వేములవాడలో, మే 10వ తేదీన హైదరాబాద్ ఎల్‌బిస్టేడియంలో బహిరంగ సభలలో పాల్గొనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. జహీరాబాద్ ఎంపి అభ్యర్థిగా బిబి పాటిల్‌ను, మెదక్ ఎంపిఅభ్యర్థిగా రఘునందన్‌రావును గెలిపించాలని మోడీ కోరడంతో పాటు ఈ ప్రాంతానికి సంబంధించి కేంద్రంలోని తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడంపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. ఈ బహిరంగ సభ ఊహించిన దాని కంటే కూడాసక్సెస్ కావడం తో పాటునేతలు, కార్యకర్తల్లో జోష్‌నింపింది. దీంతో మరోరెండు నియోజకవర్గాలలో ఈ సభలను నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ మరోసారి 8, 10తేదీలలో రాష్ట్రానికి వస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో మరోసారి పర్యటించనున్నారు. బుధవారం హైదరాబాద్ రోడ్‌షోలో పాల్గొన్న అమిత్ షా మరోసారి ఈనెల 5వతేదీన పర్యటించనున్నారు. మూడు నియోజకవర్గాలలో పర్యటనలు ఖరారయ్యాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గాలపరిధిలో పర్యటించనున్నారు. ఉదయం11.30 గంటలకు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సిర్పూర్ కాగజ్‌నగర్‌లో బహిరంగ సభ, మధ్యాహ్నం1.30గంటలకు నిజామాబాద్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 4గంటలకు మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో జరగనున్న బహిరంగ సభలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోఅమిత్‌షా పాల్గొని ప్రసంగించనున్నారు. అదేవిధంగా ఈనెల 6వ తేదీన జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్‌నడ్డా ఉదయం 11గంటలకు పెద్దపల్లిలో, మధ్యాహ్నం 1గంటలకు భువనగిరిలో 3.30గంటలకు నల్గొండలో జరగనున్న బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొంటారు.







# అభ్యర్థులను కలవరపెడుతున్న ఫేక్ వీడియోలు

(ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్) ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న అభ్యర్థులకు ఫేక్ వీడియోలు తలనొప్పిగా మారాయి. తాము చెప్పని మాటలను మార్ఫింగ్ చేసి నకిలీ వీడియోలు పెద్దఎత్తున వైరల్ చేయడం సమస్యగా మారింది. తాము అలా చెప్పలేదని వివరణ ఇచ్చేలోగా ఈ నకిలీ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక పక్క ప్రచారం నిర్వహించడం, ఓటర్లను నేరుగా కలవడం, ఎన్నికల్లో విజయానికి ప్రణాళికలు సిద్దం చేసుకోవడం వంటి పనులలో అభ్యర్థులు తలమునకలు అవుతుండగా ఇలాంటి ఫేక్ వీడియోలు వారికి సమస్యగా మారుతున్నాయి. ఇలాంటి వీడియోలను నిజం అని నమ్మి ఒక వర్గం కాని, ఒక ప్రాంతం ఓటర్లు కాని దూరం అయ్యే ప్రమాదం ఉండటంతో అభ్యర్థులు, పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. కేంద్రం హోంమంత్రి, బిజెపీ కీలక నేత అమిత్‌షాపై ఒక నకిలీ వీడియో విస్తృతంగా ప్రచారం అయ్యింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తామని అమిత్‌షా మాట్లాడినట్లు వీడియోలో ఉంది. ఈ విషయం అమిత్‌షా దృష్టికి వెళ్లేసరికే దేశవ్యాప్తంగా ఈ వీడియో చక్కర్లు కొట్టింది. ప్రతిపక్షాలు సైతం దీనిపై వ్యాఖ్యలు చేశారు. బిజెపిని గెలిపిస్తే రిజర్వేషన్లు ఉండవని ప్రకటనలు గుప్పించారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం ఈ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసినట్లు ఢిల్లీ పోలీసులు అభియోగాలు మోపుతూ నోటీసులు జారీ చేశారు. మరోపక్క ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్న వీడియోలు వైరల్‌అయ్యాయి. అదేసమయంలో హైదరాబాద్‌కు వచ్చిన మోహన్ భగవత్ దీనిపై వివరణ ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని అన్నారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా ఆర్ఎస్ఎస్‌ను అపప్రతిష్టకు గురిచేయాలని ఇలాంటి ఫేక్ వీడియోలు రిలీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫ్యాన్, సైకిల్ గుర్తులపై మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ నకిలీ వీడియోను విడుదల చేశారు. వాస్తవానికి ఆయన ఫ్యాన్‌ను ఇంట్లో ఉంచుకోవాలని, సైకిల్‌ను గుమ్మం బయట ఉంచాలని మాత్రమే వ్యాఖ్యానించారు. అప్పటికే సైకిల్ గుర్తుపై ఆయన చేయని ఆరోపణలు వీడియో వైరల్ అయ్యింది. ఇక తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ను హత్య చేస్తే ఏమీ చేయలేరని చెప్పినట్లు ప్రచారం జరిగింది. చంద్రబాబు మాటలను వక్రీకరించి మార్ఫింగ్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. వాస్తవానికి జగన్ బాబాయి వివేకానందరెడ్డిని హత్య




చేశారని, సామాన్యులను కూడా హత్య చేస్తే ఎవరు దిక్కని ఆయన వ్యాఖ్యానించారు. అయితే కృత్రిమ మేథను ఉపయోగించి మాటలను వక్రీకరించి వీడియో విడుదల చేశారు. ఇదే కాకుండా కొన్ని పత్రికల్లో, టీవీ ఛానల్స్‌లో రాని వార్తలను నకిలీవి తయారుచేసి వైరల్ చేస్తున్నారు. దీనితో ఈ వార్తను దినపత్రికలో ప్రచురించారనో, టీవీలో ప్రసారం చేసారనో ఓటర్లు భావిస్తున్నారు. దీనివల్ల తప్పుడు వార్తను వాస్తవమని భావించి ఆయా అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో వ్యతిరేకతకు అవకాశం కలుగుతోంది. అమిత్‌షాకు సంబంధించిన వీడియోను పశ్చిమ బెంగాల్‌లో తయారు చేసినట్లు గుర్తించారు. ఆ రాష్ట్రంలో ఈ కేసుకు సంబంధించి ఒక వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. తప్పుడు వార్తలు వీడియోలుగాను. పత్రికల్లో వచ్చినట్లుగానే సందేశం అందిన వెంటనే ముందుగా అది వాస్తవామా కాదా అన్నది నిర్ధారించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంటుంది. వచ్చిన సందేశాన్ని గాని, వీడియోను గాని నిర్ధారించుకోకుండా ఇతర గ్రూపుల్లోనో, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌లలో పోస్ట్ చేయకూడదు. ఇలా చేస్తే నకిలీ వీడియోలను, వార్తలను తయారుచేసిన వారితో పాటు దానిని పోస్ట్ చేసినందుకు ఆయా వ్యక్తులపై కూడా కేసులు నమోదు అవుతాయి. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి జరగడంతో పోలీసులు తక్కువ సమయంలో నేరస్థులను పట్టుకుంటున్నారు. నకిలీ వీడియోలు వైరల్ అయినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏయే ఫోన్‌ల నుంచి ఈ వీడియో వైరల్ అయ్యిందని గుర్తించగలుగుతున్నారు. సైబర్ క్రైం విభాగం పోలీసులు ఇలాంటి ఫేక్ వీడియోలు వార్తలపై ప్రత్యేక దృష్టి కేటాయిస్తున్నారు.

# విలక్షణ రాజకీయ నేపథ్యం గిద్దలూరు

(ప్రభాతవార్త / గిద్దలూరు టౌన్) గిద్దలూరు నియోజక వర్గ చారిత్రక, పురావస్తు నేపథ్యాల్లో ఎంతో విశిష్టతను సంతరించుకుంది. ఈనియోజక వర్గం పచ్చదనం పరువళ్ళ నడుమ నల్లమల అడవికి సమీపంలో ఆహ్లాద కరమైన వాతావరణంలో ఉంది. రాజుల చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా పురావస్తు ఆలయాలు, అరుదైన శిల్పాలున్నాయి. అంతే కాక మధ్యయుగం నాటి చరిత్రకు సాక్ష్యాధారాలు లభ్యం అయ్యాయి. స్వాతంత్ర్యమంలో సిపాయిల తిరుగుబాటుకు ముందే గిద్దలూరు ప్రాంతంలోని అడవి లో తెల్లదొరలను ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి ధీరోదాత్తులు పోరాడిన పురిటిగడ్డ ఉద్యమాలకు స్ఫూర్తిని ఇస్తోంది. సినీ, సంగీత, నిర్మాణ రంగ ప్రముఖులకు ఆలవాలంగా నిలిచింది. సినీనటుడు రామకృష్ణ గిద్దలూరు ప్రాంతంవాడే. త్యాగ రాజు స్వస్థలం అర్ధవీడు మండలం కాకర్ల గ్రామం. ఇంజనీరింగ్ ప్రముఖుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులది బేస్తవారిపేట మండలం మోక్ష గుండం. గిద్దలూరు పట్టణం నుండి పడమటివైపు కేవలం 10కి.మీ దూరం వెళ్ళి నల్లమల అడవి అందచందాలను కనులారా వీక్షించవచ్చు.

**తెలుగు తెల్ల దొరలను ఎదిరించింది ఇక్కడే:** భారతదేశాన్ని పరిపాలిస్తున్న ఆంగ్లేయులపై సిపాయిలు 1857లో తిరుగుబాటు చేయడానికి ముందే ఈ ప్రాంతంలో సాయుధ విప్లవ ఉద్యమాన్ని పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టారు. కర్నూలు జిల్లా రూపనగుడి గ్రామంలో జన్మించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రప్రథమంగా ఆంగ్లేయులపై తిరుగుబాటు చేశారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి 10సంవత్సరాల ముందే ఆంగ్లేయులపై ఈ దాడి జరిగింది. దీనికి గిద్దలూరు ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నిర్మించిన శిథిలమైన కోటలు, బురుజులు, ఫిరంగులు నాటి చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నేటికి గిద్దలూరు మండలంలోని కొత్తకోట గ్రామంలోని బురుజుపై నాటి ఫిరంగి దర్శనం ఇస్తోంది. గిద్దలూరులో తన సైన్యంతో ఉన్న కెప్టెన్ వాట్సన్‌పై 1846 జులై 23న పాలెగాడు నరసింహారెడ్డి దాడి చేశాడు. ప్రస్తుతం ఆ వీధిని నేడు కోటగడ్డ వీధిగా పిలుస్తున్నారు. అనంతరం నల్లమలకొండల్లో బ్రిటీష్‌సైన్యం గాలించి ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని పట్టుకొని 1847 ఫిబ్రవరి 22న కోట గుమ్మానికి ఉరితీసింది. బ్రిటీష్‌వారిని ఎదురొడ్డి పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తెగువపై నేటికి పల్లెల్లో జనపదాలు వినిపిస్తుంటాయి. 'అడుగడుగో నరసింహారెడ్డి వచ్చెరా... తెల్లవారి గుండెలను చీల్చెరా...' అంటూ ప్రజలు కీర్తించుకుంటారు. నాటి ఆ నాయకుని ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

**గిద్దలూరు పూర్వనామం సిద్దలూరు :** గిద్దలూరును పూర్వం సిద్దలూరుగా వ్యవహరించేవారు. దాన్నే మనం ఇప్పుడు గిద్దలూరుగా పిలుస్తున్నాము. సగిలేరునది (స్వర్ణబాహు)కు వెంట వెలసిన శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయం ఎంతో ప్రాచీనమైంది. కాలజ్ఞానాన్ని వ్రాసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేశయాటన చేస్తూ శ్రీ పాతాళ నాగేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. 1930లో కామ్మియడ్, బర్కెట్ అనే పురావస్తు శాస్త్రవేత్తలు గిద్దలూరు పరసర ప్రాంతాల్లో పాతరాతియుగం నాటి మానవులు నివసించినట్లు ఆధారాలు ఉన్నాయని గుర్తించారు. నాటి మానవులు రాతిపనిముట్లు వినియోగించినట్లు ఆధారాలను సేకరించారు. ప్రకాశం జిల్లా కేంద్రానికి 140 కి.మీ. దూరంలో నల్లమల అటవి ప్రాంతానికి చేరువలో ఉన్న గిద్దలూరు పట్టణం రాయలసీమ సంస్కృతీ సంప్రదాయలకు నెలవుగా విరాజిల్లుతోంది. చారిత్రకంగా, రాజకీయంగా జిల్లా లో గిద్దలూరు ప్రత్యేకతను సంతరించుకున్నది. 1950వ దశకం తరువాత గిద్దలూరు రాజకీయాల్లో తలపండిన రాజకీయవేత్తగా స్వర్గీయ పిడతల రంగారెడ్డి క్రియాశీలక భూమికను పోషించారు. పిసిసి అధ్యక్షునిగా, శాసనమండలి చైర్మన్‌గా, మంత్రిగా, స్పీకర్‌గా ఎన్నో పదవులను అలకంరించి వాటికి వన్నె తెచ్చారు. 20వ శతాబ్ధంలోనే గిద్దలూరు నియోజవర్గంలో అన్నిగ్రామాలకు మౌలిక వసతులను కల్పించడంలో ఆయనకు ఆయనే సాటిగా నిలిచారు. రాజకీయాలను పార్టీలను కాసేపు పక్కన పెడితే పాల కునిగా రాజనీతిదక్షునిగా ఆయనను నేటి రాజకీయతరం ఆదర్శంగా తీసుకోవల్సిందే. గిద్దలూరు నియోజకవర్గం కమూనిస్టు రాజకీయాలకు కూడా ఆలవాలంగా నిలిచింది. స్వర్గీయ పూలసుబ్బయ్య నాయకత్వంలో ఈప్రాంతంలో కమ్యూనిస్టు భావజాలంకలిగిన ఎందరో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాల్లో పాలుపంచుకున్నారు. అలాంటి వారిలో తుపాకుల బసవయ్య, బెల్లంకొండ వెంకటరంగయ్య వంటినాయకులు ఉన్నారు. 2014లో నియోజకవర్గ చరిత్రలో మొదటి సారిగా కొమరోలు మండలానికి చెందిన ముత్తుముల అశోక్‌రెడ్డి అతి పిన్న వయస్సులోనే వైఎస్సార్ సీపీ నుండి ఎమ్మెల్యేఅయ్యారు. వైకాపా వీడి టిడిపిలోచేరి అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. 2019 ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం రాష్ట్రస్థాయి గుర్తింపుతెచ్చుకుంది. 82 వేల రికార్డుస్థాయి మెజార్టీతో అన్నా రాంబాబు రాష్ట్రంలో రెండోస్థానంలో నిలిచారు. రికార్డుమెజార్టీ వచ్చినప్పటికీ వైకాపాఅధిష్టానం రాంబాబును మార్కాపురంనుండి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి గిద్దలూరు నుండి బరిలో నిలిపింది. ఎన్డీఏ కూటమితరపున టిడిపిఅభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి బరిలోఉన్నారు. ప్రధానంగా స్థానికుడినైన తనను తన హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోమారు ఆదరించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసు కొని వెళ్తున్నారు. మరోమారు ఆదరిస్తేమరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అంటున్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుండి వైకాపా అభ్యర్థిగా బరిలో ఉన్న కేపి కొండారెడ్డి కుమారుడు కుందురు నాగార్జున రెడ్డితనకు ఓమారు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.





# వైఎస్ కంచుకోటకు 'బీటెక్' బీటలు వేసేనా..

(ప్రభాతవార్త / పులివెందుల) వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గం 1955 నుండి కాంగ్రెస్ పార్టీకి, వైఎస్ కుటుంబ సభ్యులకు కంచుకోటగా ఉంది. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బరిలో ఉండడం, ప్రత్యర్థిగా వైఎస్ కుటుంబ సభ్యులపై ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించిన మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) తెదేపా తరపున బరిలో ఉన్నారు. ఈ దఫా ఎన్నికల్లో వైఎస్ఆర్ కంచుకోటకు బీటెక్ రవి బీటలు వేసేనా? గెలవకపోయినా కనీసం మెజార్టీ తగ్గించినా నైతిక విజయం సాధించినట్లేనని భావిస్తున్నారు. రాజకీయ మేథావులు. కాంగ్రెస్ పార్టీ తరపున ధ్రువకుమార్ రెడ్డి కూడా బరిలో ఉన్నారు. ప్రధానంగా వైఎస్ఆర్‌సీపీ, టీడీపీల మధ్యనే ప్రధాన పోటీ ఉంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిలు వైఎస్ విజయమ్మ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఈ నియోజకవర్గంలో అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తూ ఓటమి లేకుండా అన్ని సార్వత్రిక, ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తూ వచ్చారు. నియోజకవర్గంలో వైఎస్ కుటుంబ సభ్యులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ విజయమ్మ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలా ముగ్గురు అభ్యర్థులకు ప్రత్యర్థిగా తెదేపా తరపున ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే వైఎస్ఆర్ మొదలుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరకు ఎస్‌విసతీష్‌రెడ్డి ప్రత్యర్థిగా ఎటువంటి ప్రభావం చూపలేదు. వైఎస్ కుటుంబం ఈ ప్రాంతంలో పోటీదారులను లేకుండా చేసుకుంది. వైఎస్ఆర్ మరణానంతరం కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే ఆధిపత్యాన్ని చాటుతూ 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎస్‌వి సతీష్‌రెడ్డిపై రికార్డు స్థాయిలో 90,110 ఓట్లతో గెలిచి చరిత్ర సృష్టించారు.

**ఎదురులేని జగన్:** పులివెందుల అంటే వైఎస్ కుటుంబం.. వైఎస్ కుటుంబం అంటే పులివెందుల అన్న విధంగా నియోజకవర్గం మాత్రమే కాకుండా జిల్లా అంతా కూడా వైఎస్ కుటుంబ ప్రాబల్యం ఉంది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎదురు అనేదే లేదు. సీఎం జగన్ తరపున ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డి, బావమరిది దినేష్‌రెడ్డి, బాబాయ్‌లు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, దుష్యంత్‌రెడ్డిలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఎక్కడ చూసినా ప్రజలు జై జగన్ అంటూ బ్రహ్మరథం పడుతున్నారు. అయితే తన తండ్రి కాలం నుండి వైఎస్ కుటుంబానికి అండగా ఉన్న కొంత మంది సీనియర్లను పట్టించుకోకపోవడంతో ప్రతికూలంగా మారుతోంది. సొంత నియోజకవర్గ ప్రజలు ఎవరూ కూడా జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వారి సమస్యలు చెప్పుకునే అవకాశం లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి ఉంది. ముఖ్యంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కాదని ఏ పని కూడా జరగకపోవడం, ఎంపీ కేవలం భజనపరులను దగ్గరకు తీసుకుని ప్రాధాన్యత ఇవ్వడం కొంతమేరకు అసంతృప్తి నెలకొని ఉంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో పెద్దఎత్తున ప్రభావం చూపుతోంది. ఇదే ప్రభావం జగన్‌మోహన్‌రెడ్డిపై కూడా పడితేమెజార్టీతగ్గే అవకాశాలున్నాయి.

**వైనాట్ పులివెందుల నినాదంతో బీటెక్:** 2019 ఎన్నికల అనంతరం సతీష్‌రెడ్డి తెదేపాను వీడటంతో ఎమ్మెల్సీగా ఉన్న బీటెక్ రవికి తెదేపా అధిష్ఠానం పులివెందుల నియోజకవర్గ బాధ్యతలు అప్పచెప్పింది. అప్పటి నుండి సీఎంను ఒకవైపుఎదురిస్తూ మరోవైపు పార్టీని బలోపేతం చేసుకుంటూవచ్చారు. నియోజకవర్గంకేంద్రంలో పార్టీ అధ్యక్షుడిని ఒప్పించి కార్పొరేట్ స్థాయిలో తెదేపా నూతనకార్యాలయాన్ని నిర్మించినూతనోత్సాహం నింపారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండలాల్లో పార్టీని బలోపేతం చేసుకోవడంపైన దృష్టిపెట్టిఅసంతృప్తులను బుజ్జగించి పార్టీలోకి చేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. సీఎంబాబాయ్ వైఎస్ వివేకాహత్యతో వచ్చిన కుటుంబ వ్యతిరేకతను కూడా తనకు కొంచెం అయినా అనుకూలంగా మార్చుకోవడానికి బీటెక్ రవి పావులు కదుపుతున్నారు. ప్రతి బూత్‌లో బలమైన ఏజంట్‌ను నిలబెట్టి అధికారపార్టీ సైక్లింగ్‌చేసుకోకుండానిరోధించి ఓటర్లు ప్రతిఒక్కరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేలా చేస్తే చాలు నైతిక విజయం సాధించినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వంపైన ఉన్నవ్యతిరేకత, వైఎస్ వివేకా హత్య వలన నియోజకవర్గంలో వివేకాఅభిమానుల వ్యతిరేకఓట్లు తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఉన్న ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా బీటెక్‌రవి ప్రయత్నాలు చేస్తున్నారు.








# గూడూరులో త్రిముఖ పోరు!

(ప్రభాతవార్త - గూడూరు) సహజ వనరులైన ఇసుక, గ్రావెల్, సిలికా తదితర ఖనిజ సంపదకు నిలయమైన గూడూరు నియోజకవర్గంలో గెలుపు ఎవరిదన్న అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రిజర్వుడు నియోజకవర్గమైన గూడూరులో పదవులు దళితులవే అయినాపెత్తనం అంతా అగ్రవర్ణాల చేతుల్లోనే వుంటుందన్నది జగమెరిగిన సత్యం. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఉద్దండులు ఈనియోజకవర్గంలోవున్నా అభివృద్ధి మాత్రం అంతంతమాత్రమే అన్నది నిర్వివాదాంశం. వర్గ రాజకీయాలకు నెలవైన గూడురులో అదేకారణాలతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఆగిపోయింది, గూడూరు అంటే పూర్వకాలంలో తిరుపతి వెళ్లేందుకు ఎడ్లబండ్లు, గుర్రపుబండ్లపై యాత్రికులు ఇక్కడకు చేరుకునే వారు. అలా వచ్చి గూడూరులో గుడారాలు వేసుకొని కొన్ని రోజులు పాటు ఉండి సేదతీరే వారు అందుకనే కాలక్రమంలో గుడారాల ఊరు కాస్త గూడూరుగా మారిందని పూర్వీకులు చెబుతారు. గూడూరులో అటు ఖనిజసంపదతో పాటు నిమ్మకాయల పంటకు కూడా ప్రసిద్ధి. గూడూరు రైల్వే జంక్షన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటే రాష్ట్రంలోనే ప్రధానమైన రైల్వే జంక్షన్‌లో ఇది ఒకటి చెన్నై వెళ్లే దారిలో ప్రధాన రైల్వే జంక్షన్ కావడంతో ఇక్కడనుంచి నిమ్మ, ప్రకృతి సంపదైన సిలికా, మైకాతదితర ఉత్పత్తులు ఎగుమతికి జరుగుతున్నాయి. 1952లో ఏర్పడ్డ గూడూరు నియోజకవర్గంలో తొలి ఎన్నికల్లో పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయంసాధించారు. 1955 లోనూ ఆయనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1962లో ఈ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించారు. అప్పట్లో మేర్లపాక మునస్వామి కాంగ్రెస్‌అభ్యర్థిగా విజయం సాధించారు. 1967లో ఈ స్థానం మళ్లీ జనరల్ కావడంతో వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. 1972లో నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1978లో మళ్లీ ఈ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించారు. అప్పట్లో పత్ర ప్రకాష్‌రావు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1983లో బల్లి దుర్గాప్రసాద రావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించారు. 1989లో పత్ర ప్రకాష్‌రావు కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. 1994, 1999 ఎన్నికలలో బల్లి దుర్గాప్రసాదరావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి పత్రప్రకాష్ రావు తిరిగి విజయం సాధించారు. 2009లో బల్లి దుర్గాప్రసాదరావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించారు. 2014లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా పాశం సునీల్‌కుమార్ గెలుపొందారు. 2019లో వెలగ పల్లి వరప్రసాదరావు వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా గెలుపొందారు. తాజాగా 2024లో మూడు ప్రధాన పార్టీలైన టిడిపి వైసిపితో పాటు బీఎస్పీ, పలువురు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 1952లోగూడూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి దాకా 15 ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్6, తెలుగుదేశం4, వైసిపి2, స్వతంత్రులు 3 సార్లు గెలుపొందారు. టిడిపి నాలుగు సార్లు ఎన్నికల్లో గెలిచింది. అన్ని సార్లు కూడా బల్లి దుర్గాప్రసాదరావు విజయంసాధించడం విశేషం. 1994లో చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో విద్యాశాఖమంత్రిగా బల్లి దుర్గాప్రసాదరావు పనిచేసారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసిపిలో చేరి తిరుపతి నుండి ఎంపిగా ఎన్నికయ్యారు. నియోజకవర్గం పరిధిలో గూడూరు,కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, నియోజకవర్గంలో మొత్తం 244277 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 118751 మంది కాగా మహిళా ఓటర్లు 125492 మంది, ట్రాన్స్ జజెండర్స్ 34 మంది ఓటర్లుగా కొనసాగుతున్నారు. గూడూరునియోజకవర్గంలో 297 పోలింగ్ స్టేషన్‌లో ఉన్నాయి. మండలాల వారీగా గూడూరు మున్సిపాలిటీ పరిధిలో 81 పోలింగ్ కేంద్రంలో గూడూరు రూరల్ 30 పోలింగ్, చిల్లకూరు51,కోట53, వాకాడు 36, చిట్టమూరు 46 పోలింగ్ కేంద్రాలున్నాయి. 2024లో వైసిపి నుంచి మేరిగ మురళి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.అతని ప్రత్యర్థిగాటిడిపినుంచి పాశంసునీల్ కుమార్ బరిలో నిలిచారు.ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా రామకృష్ణారావు బరిలో వున్నారు. 2019లో సునీల్ కుమార్ ఓడిపోయినప్పటికి ముఖం చాటేయకుండా ప్రజల మధ్యలోనే గడిపారు. వైసిపి ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజలు తమ వద్దకు వచ్చేలా సునీల్‌కుమార్ అందరికీ చేరువయ్యారు. లోకల్ అభ్యర్థికావడం తనకు కలిసివచ్చే అంశంగా ధీమాగా ఉన్నాడు. గూడూరు నుండి గెలుపొందిన రాజకీయ నేతలో పలు కీలక పదవుల్లో పనిచేసిఉన్నారు. టిడిపిహయాంలో ఇక్కడ రైతులు డ్రిప్పు ఇరిగేషన్ పద్ధతి ద్వారా స్ప్రింకర్లతో ఏర్పాటు చేసుకుని వేరుశెనగ పంటలను సాగు చేసి జీవనాధారం పొందేవారు గూడూరు నిమ్మకాయల వ్యాపారం అంతంత మాత్రంగానే ఉంది. రాష్ట్రంలోనే అతి పెద్ద నిమ్మ మార్కెట్‌గా గూడూరు ప్రసిద్ధి చెందింది. గూడూరు పట్టణ సమీపంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎక్కువగా నిమ్మ సాగు చేస్తారు. దేశవ్యాప్తంగా ఇతర దేశాలకు కూడా ఇక్కడ పండించే నిమ్మకాయలను ఎగుమతి చేస్తారు. నియోజకవర్గంలో ఆక్వా సాగు కూడా విరివిగా జరుగుతుంది. చిల్లకూరు,కోట,వాకాడు, చిట్టమూరు మండలాల్లో వేలాది ఎకరాల్లో రొయ్యల చెరువులున్నాయి.



# టి- 20 విశ్వ కప్ ఫీవర్



## 'అవుట్ ఆఫ్ దిస్ వరల్డ్' గీతం విడుదల
## ఆధునిక టెక్నాలజీతో డ్రాప్ ఇన్ పిచ్‌లు
## ఇతర ప్రాంతాలకు పిచ్ తరలించేలా ఏర్పాటు
## ఉత్తర అమెరికాలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్

**ఢిల్లీ:** ఒక పక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజను 17 ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా కొనసాగుతుండగా, మరోపక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) పురుషుల టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీపై ప్రపంచ వ్యాప్తంగా ఫీవర్ మొదలైంది. టీ 20 వరల్ కప్ టోర్నీ ప్రారంభం కావడానికి కేవలం 27 రోజులే మిగిలి ఉండటంతో వీటి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. యూఎస్, వెస్టిండీస్‌లో జూన్ 1 నుండి అదే నెల 29వ తేదీ వరకూ ఈ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మెగా టోర్నీలో మొత్తం 20 దేశాల జట్లు తలపడుతున్నాయి. అలాగే ఇవన్నీ కలిపి 55 మ్యాచ్‌ల్లో పాల్గొంటాయి. దీనికి సంబంధించి భారత్‌తో సహా ఇప్పటికే ఇంగ్లాండ్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, నేపాల్ తదితర దేశాలు వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనేందుకు తమ టీమ్‌లను ప్రకటించాయి. ఇక ఐసిసి ప్రపంచ కప్ 2024 పాటను తాజాగా విడుదల చేసింది. ప్రతిష్టాత్మక గ్రామీ అవార్డు విజేత సీన్ పాల్, సోకా సూపర్ స్టార్ కేస్ టి 20 ప్రపంచ కప్ అధికారిక గీతం 'అవుట్ ఆఫ్ ది వరల్డ్'ను డిజైన్ చేశారు. ఈ పాట విడుదలతో వరల్డ్ కప్ వేడుకలు మొదలయ్యాయి. మైఖేల్ టానో మోంటానో రూపొందించిన గీతం మ్యూజిక్ వీడితో సహా రిలీజైంది.

టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను చూడటానికి అభిమానులు వెళ్లినప్పుడు కలిగే వినోదం, ఉత్సాహాన్ని ఈ వీడియో చూపిస్తోంది. ఈ వీడియోలో 8 సార్లు ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత ఉసేన్ బోల్ట్, క్రికెట్‌న స్టార్లు క్రిస్ గేల్, అలీ ఖాన్, శివనారాయణ్, చంద్రపాల్, ఇతర కరేబియన్ ప్రముఖులు గెస్ట్ రోల్స్‌లో ఉన్నారు.

కాగా ఈ టోర్నీలో పిచ్‌ల విషయంలో ఐసిసి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. న్యూయార్క్‌లో జరిగే టీ 20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను మరింత ఎంటర్ టైనింగ్‌గా మార్చేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చర్యలు తీసుకుంటోంది. ప్రధానంగా యుఎస్‌లో క్రికెట్‌ను పాపులర్ చేసే ఉద్దేశంతో టీ 20-2024 వరల్డ్ కప్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌ను వెస్టిండీస్‌లో కాకుండా ఉత్తర అమెరికాలో నిర్వహిస్తున్నారు. టీమిండియా పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచన్ ఇప్పటికే స్టేడియంలు ఉన్న ఫ్లోరిడా లేదా డల్లాస్‌లో కాకుండా న్యూయార్క్‌లో జరుగుతుంది. ఫ్లోరిడా, మయామిలోని లాడర్‌హిల్‌లోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజినల్ పార్క్ స్టేడియం సామర్థ్యం 20 వేలు, డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం కెపాసిటీ 7,500 మాత్రమే. వీటికి బదులుగా మ్యాచ్‌ల కోసం న్యూయార్క్‌లో తాత్కాలిక స్టేడియంలు నిర్మించే పనిలో ఐసిసి ఉంది. ఇందువల్ల ఒక స్టేడియంలో అత్యధిక మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుంటుంది. మరింత మంది అభిమానులకు అనువుగా ఉండేలా మ్యాచ్‌ను న్యూయార్క్‌లో 34 వేల మంది ప్రేక్షకులు వీక్షించేలా సరికొత్త తాత్కాలిక స్టేడియంలో నిర్వహించనున్నారు. లాంగ్ ఐలాండ్, న్యూయార్క్, నాసావు కౌంటీలోని ఐసెన్ హోవర్ పార్కులో ఈ ప్రత్యేక స్టేడియం ఏర్పాటు చేస్తున్నారు. ఇది క్రికెట్‌కు మొదటి మాడ్యులర్ స్టేడియం.

అంటే దీన్ని సులవుగా వేరు చేయడం, తిరిగి ఏర్పాటు చేసుకునే వెసులు బాటు ఉంటుంది. దీన్ని ఈ నెలాఖరుకు సిద్ధంచేసే పనుల్లో నిమగ్నమయ్యారు. అప్ స్టేడియంలో అనేక మ్యాచ్‌లు ప్లాన్ చేయడంతో అభిమానులు, నిర్వహకుల్లో పిచ్‌ల నాణ్యత గురించి ఆందోళన ఉంటడం సర్వసాధారణం. ఈ సమస్యను అధిగమించేందుకు ట్రాప్ ఇన్ పిచ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ రకమైన పిచ్‌లను వేరే చోట సిద్ధం చేసి, మ్యాచ్ సమయానికి గ్రౌండ్‌లో వినియోగించవచ్చు. ఈ పిచ్‌ల తయారీ, డెలివరీకి ఐసిసి, అడిలైడ్ ఓవర్ టర్ఫ్ సొల్యూషన్స్‌ను నియమించింది. ఈ పిచ్‌లను షిప్పింగ్ కంటైనర్‌లో ఉంచి అవసరమైన చోటకు తరలించవచ్చు.



## ఇంటర్నేషనల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో .. భారత్‌ను వెనక్కి నెట్టిన ఆస్ట్రేలియా

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్వహిస్తున్న టెస్ట్ సిరీస్‌కు సంబంధించిన ర్యాకింగ్స్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను వెనక్కి నెట్టింది. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు టీమిండియా అధిగమించి అగ్ర స్థానంలో నిలిచింది. ఇప్పటి వరకూ టీమిండియా మూడుఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతూ వచ్చింది. తాజాగా క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో టాప్‌ర్యాంక్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకోగా, టీమిండియా వన్డే, టీ 20ల్లో నంబర్ వన్ ర్యాంక్‌లో కొనసాగుతుంది. ఈ మేరకు వీటికి సంబంధించి అంతర్జాతీయ టెస్టు ర్యాంకింగ్స్‌ను శుక్రవారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ప్రకటించింది. జూన్ 2023లో ఇంగ్లాండ్‌లోని ఓవల్‌లో జరిగిన వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ఫైనల్‌లో పాట్ కమిన్స్ కెప్టెన్సీ నేతృత్వంలోని ఆస్ట్రేలియా టీమిండియాను 209 పరుగుల భారీ తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా ఖాతాలో 124 రేటింగ్ పాయింట్లు ఉంటే టీమిండియా ఖాతాలో 120 పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్ 105 పాయింట్లతో మూడవ స్థానంలో, దక్షిణాఫ్రికా 103 పాయింట్లతో నాల్గవ స్థానంలో, న్యూజిలాండ్ 96 పాయింట్లతో రేటింగ్‌లో 5వ స్థానంలో ఉంది. ఇక న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమన్స్ 859 రేటింగ్ పాయింట్లతో టెస్టుల్లో టాప్‌లో ఉన్నాడు. రూట్, బాబార్ అజామ్, మిచెల్, స్మిత్‌లు వరుసగా 2, 3, 4, 5 స్థానాల్లో ఉన్నారు. కాగా టీమిండియా బ్యాటర్లలో రోహిత్ శర్మ 6వ స్థానంలోను, జైస్వాల్ 7వ స్థానంలోను, విరాట్ కోహ్లీ టాప్ 9వ స్థానంలో కొనసాగుతున్నాడు.

## ఫిక్సింగ్‌తో వెస్టిండీస్ ప్లేయర్‌పై ఐదేళ్లు నిషేధం



**ఢిల్లీ:** వెస్టిండీస్ ప్లేయర్ దేవన్ థామస్‌కు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ షాకిచ్చింది. అవినీతి నిరోధక నిబంధనలు ఉల్లంఘించి నందుకుగాను అతడిపై 5 ఏళ్ల పాటు క్రికెట్ ఆడకుండా నిషేధం విధించింది. ఈ నిషేధం అన్ని ఫార్మాట్లకు వర్తిస్తుందని ఐసిసి స్పష్టం చేసింది. శ్రీలంక ప్రీమియర్ లీగ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్, ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించినందుకు థామస్‌పై చర్యలు తీసుకున్నట్లు తేల్చిచెప్పింది. కాగా 2021 శ్రీలంక ప్రీమియర్ లీగ్‌లో థామస్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయి. దీంతో ఐసీసీ అప్పట్లోనే అతడిపై తాత్కాలికంగా సస్పెన్షన్ వేటు వేసింది. అయితే ఇప్పటి వరకూ దీనిపై సాగిని విచారణలో థామస్ కూడా తన తప్పిదాన్ని అంగీకరించాడు. దీంతో ఐసిసి అతడిపై నిషేధాన్ని ప్రకటించింది. ఇక 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన థామస్ 1 టెస్టు, 21 వన్డే, 12 టీ 20 మ్యాచ్‌ల్లో వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అందులో టెస్టులో 31, వన్డేల్లో 238, టీ 20లో 51 పరుగులు చేశాడు. అటు బౌలింగ్‌లో 4 వికెట్లు పడగొట్టాడు. ఇక 2022లో చివరి సారిగా ఆస్ట్రేలియాతో ఇంటర్నేషనల్ మ్యాచ్ కూడా ఆడాడు.

## ఉమెన్ టీ 20 సిరీస్ భారత్‌దే



**ఢిల్లీ:** బంగ్లాదేశ్ పర్యటనలో ఉన్న టీమిండియా మహిళా క్రికెట్ జట్టు జైత్ర యాత్రను కొనసాగిస్తూ భారత్ పేరును నిలబెట్టింది. ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లిన భారత్ మహిళల జట్టు సిల్హెట్‌లో జరుగుతున్న క్రికెట్ టోర్నీలో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0తో సిరీస్‌ను సొంతం చేసుకుంది. సిల్హెట్ వేదికగా ముగిసిన మూడో టీ 20లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 117 పరుగులే చేసింది. డిలారా అక్తర్ 39 పరుగులతో టాప్ స్కోరర్ కాగా, భారత్ బౌలర్లు సమిష్టిగా రాణించి ప్రత్యర్థిని నిలువరించారు. అనంతరం ఛేదనను భారత్ 18.3 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి పూర్తి చేసింది. షఫాలీ వర్మ 38 బంతుల్లో 51 పరుగులు, 8 ఫోర్లు చేయగా, స్మృతి మంధాన 42 బంతుల్లో 47 పరుగులు, 5 ఫోర్లు, 1 సిక్స్‌తో ధాటిగా ఆడారు. అలాగే దయలన్ హేమలత 11 బంతుల్లో 9 పరుగులు చేసే టప్పటికి బంగ్లా బౌలర్ రూబియా ఖాతున్ చేతిలో ఔటయింది.

ఇక హర్మన్‌ప్రీత్ కౌర్ 10 బంతుల్లో 6 పరుగులు, రిచా ఘోష్ 10 బంతుల్లో 8 పరులు, 1 ఫోర్‌తో నాటౌట్‌తో 3 వికెట్ల నష్టా నికి 18.3 ఓవర్లలో 121 పరుగులు చేసి బంగ్లా లక్ష్యాన్ని ఛేదించారు. కాగా ఐదు టీ 20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ వెళ్లింది. బంగ్లాదేశ్ బోరునప్రకటించిన షెడ్యూల్ ప్రకారం భారత్ జట్టు గత నెల 23వ తేదీన బంగ్లాదేశకు చేరుకుంది. బంగ్లా దేశ్, భారత్ జట్లు ఏప్రిల్ 18, 30, మే 2, 6,9 తేదీల్లోఐదు టీ 20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే తొలి మూడుమ్యాచ్‌లు భారత్ కైవసం చేసుకోవడంతో ఇంకా రెండు మ్యాచ్‌లు ఉండగానే టీ 20 సిరీస్‌ను దక్కించుకోవడం విశేషం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 3:** దేశీయ స్టాక్‌మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వారాంతంలో ఒక్కసారిగా భారీ కుదుపునకు లోనయ్యాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలకు అధికవెయిటేజీ కలిగిన స్టాక్స్ రూపంలో హెవీ స్ట్రోక్ తగిలింది. ఉదయం సెన్సెక్స్ 75,017.82 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచి చివరికి 732.96 పాయింట్లు క్షీణించి 73,878.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 191.55 పాయింట్ల నష్టంతోఓ 22,456.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.43గా ఉంది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన ఇ-కామ్, ఇన్‌స్టా ఇఎంఐ కార్డుపై గతంలో విధించిన నిషేధాన్ని ఆర్‌బిఐ ఎత్తివేయడంతో బజాజ్ ద్వయం రాణించేందుకు దోహదపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 83.58 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఉదయం లాభాల్లో ఉన్న మార్కెట్లు భారీ పతనానికి అధిక వెయిటేజీ కలిగిన రిలయన్స్, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, భారతీఎయిర్‌టెల్ కారణమయ్యాయి. ఆయా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి.



మార్కెట్ ఒడుదుడుకులను కొలిచే ఇండియా వొలటాలిటీ ఇండెక్స్ గరిష్టస్థాయికి చేరడమూ మరో కారణం. సమీపభవిష్యత్‌లో మార్కెట్‌ను అంచనా వేయడానికి దీన్ని కొలమానంగా భావిస్తారు. చివరి త్రైమాసిక ఫలితాలు, ఎన్నికల సీజన్, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతను వాయిదా వేయడం వంటివి ఈ ఇండెక్స్ పెరగడంతో కీలక భూమిక పోషించాయి. దీంతో సూచి ఒకేసారి 12శాతం మేర పెరిగి 15కు చేరడం మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమైంది. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. అంచనాలను మించి నమోదవుతూనే ఉంది. దీంతో మరికొంత కాలం పాటు ఇదే వడ్డీరేట్లను ఫెడ్ కొనసాగించొచ్చన్న అంచనాలూ ఉన్నాయి. అలాగే దేశీయంగా ఎన్నికలవేళ మార్కెట్లలో ఈతరహా ఒడుదుడుకులు సహజమని, ఫలితాల సమయం దగ్గరపడేటప్పుడు ఇవిఇంకా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం..

**న్యూఢిల్లీ, మే 3:** దేశంలో వేడి తీవ్రత భారీగా పెరుగుతోంది. చాలా రాష్ట్రాల్లో వడ గాలులు వీస్తున్నాయి. దీంతో దాదాపు అందరు ఇళ్ల వద్దే పరిమితమవుతున్నారు. ఆఫీసులున్న వారు ఉదయం 11 గంటల లోపే వెళ్లిపోతున్నారు. వేడి తీవ్రతతో ఇళ్ల, కార్యాలయాల్లో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వాడకం భారీగా పెరిగింది. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. కరెంట్ వినియోగం ఏప్రిల్ నెలలో గత సంవత్సరం కంటే 11శాతం పెరిగి 144.25 బిలియన్ యూనిట్లకు చేరింది. 2023 ఏప్రిల్‌లో విద్యుత్ వినియోగం 130.08 బిలియన్ యూనిట్లుగా ఉంది. 2023 ఏప్రిల్‌లో ఒక రోజుకు 215.88 గిగావాట్లుగా ఉండేది. ఇప్పుడు అది 224.18 గిగావాట్లకు పెరిగింది. ఒక గిగావాట్ 1000 మెగావాట్లకు సమానం. ఈ వేసవిలో గరిష్టంగా 260 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటుందని విద్యుత్‌మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ప్రధానంగా ఉష్ణోగ్రతలు పెరగడం, ఉక్కు, విద్యుత్ వంటి రంగాల్లో పారిశ్రామిక కార్యకలాపాలు పుంజుకోవడం వల్ల డిమాండ్ పెరగడానికి కారణమని రంగ నిపుణులు తెలిపారు. 2023 వేసవిలో దేశంలో విద్యుత్ డిమాండ్ 229గిగావాట్లకు చేరుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే అకాల వర్షాల కారణంగా ఏప్రిల్-జులైలో అంచనా స్థాయికి చేరుకోలేదు. ఇప్పుడు అంచనా వేసిన స్థాయికి విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. 2023 ఆగస్టులో గరిష్ట డిమాండ్ 238.82 జిడబ్ల్యు వద్ద ఉంది. సెప్టెంబర్‌లో ఇది 243.27 కు పెరిగింది. అక్టోబర్‌లో 222.16 గిగావాట్లకు తగ్గింది. నవంబర్‌లో 204.77 గిగావాట్లకు తగ్గింది. డిసెంబర్ 2023లో 213.79 గిగావాట్లకు పెరిగింది. జనవరి 2024లో 223.15 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఫిబ్రవరి 2024లో విద్యుత్ డిమాండ్ 222.72 గిగావాట్లుగా ఉంది. ఇది మార్చి, ఏప్రిల్‌లో భారీగా పెరిగింది. విద్యుత్ వినియోగం పెరిగితే పవర్ సెక్టార్‌లో ఉన్న కంపెనీలకు పాజిటివ్‌గా ఉంటుందని చెబుతున్నారు.



## పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం..

**ముంబై, మే 3:** దేశంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతోన్నాయి. దీంతో వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. వేడి తీవ్రతకారణంగా కూరగాయల దిగుబడి తగ్గుతోంది. దీంతో కూరగాయల ధరలు భారీగా పెరుగుతోన్నాయి. దీంతో ఆహార ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆహార ఉత్పాదకత తగ్గి ద్రవ్యోల్బణం 30 నుంచి 50 బేసిస్‌పాయింట్లు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే పలు కూరగాయల ధర పెరిగింది. బీహార్‌లోనూ కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. మార్కెట్‌లో టమాటా కిలో ధర రూ.60కి చేరింది. వంకాయ కిలో రూ.50 పలుకుతోంది. బెండకాయ, బీరకాయ, చిక్కుడు కాయ ధరలు కూడా పెరిగాయి. వడగాలుల వల్ల కూరగాయ పంటలు తీవ్ర దెబ్బతినే అవకాశం ఉంది. కూరగాయల ఉత్పత్తి తగ్గడంతోనే ధరలు పెరుగుతోన్నాయి. దీంతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని డిజిఎస్ గ్రూప్ రీసెర్చ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ ఎకనామిస్ట్ అయిన రాధికా రావు తెలిపారు. వేడి తీవ్రత కారణంగా గ్రామీణ వ్యవసాయ ఆదాయం, ఆహార ద్రవ్యోల్బణం, సాధారణ ఆరోగ్య పరిస్థితులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని అంచనా వేస్తున్నారు.



## భారత్ కంపెనీపై ఢిల్లీ హైకోర్టుకు టెస్లా..

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, మే 3: ఎలాన్** మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ ట్రేడ్ మార్క్ వ్యవహారంలో భారత్‌కు చెందిన ఓ కంపెనీపై కోర్టును ఆశ్రయించింది. టెస్లా పవర్ ఇండియా అనే కంపెనీ తన ట్రేడ్ మార్క్‌ను వినియోగిస్తూ ఉల్లంఘనకు పాల్పడుతోందంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో టెస్లా పవర్ కంపెనీకి నోటీసులు జారీచేసిన ధర్మాసనం, తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసింది. గురుగావ్‌కు చెందిన టెస్లా పవర్‌ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ బ్యాటరీలను విక్రయిస్తోంది. ఈ కంపెనీ తమ ట్రేడ్‌మార్క్‌ను వినియోగించడం ద్వారా వినియోగదారుల్లో గందరగోళం నెలకొంటోందని టెస్లా తన పిటిషన్‌లో పేర్కొంది. తమ వ్యాపార ప్రయోజనాలను కూడా దెబ్బతీస్తోందని తెలిపింది. కేవలం పేరు మాత్రమేకాకుండా, ఎలక్ట్రిక్ వాహన కంపెనీగా పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇలాంటి ప్రకటనల వల్ల టెస్లావే అనుకుని టెస్లా పవర్ బ్యాటరీలను వినియోగదారులు కొనుగోలు చేసే అవకాశం ఉందని టెస్లా తన పిటిషన్‌లో పేర్కొంది. దీని వల్ల తమ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినడంతో పాటు, భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలకు విఘాతం కలిగే అవకాశం ఉందంటూ అత్యవసర విచారణను చేపట్టాలని టెస్లా న్యాయస్థానాన్ని కోరింది. టెస్లా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ట్రేడ్ మార్క్ వ్యవహారంలో 2020 నుంచి టెస్లా పవర్‌తో కమ్యూనికేట్ అవుతున్నందున ఇప్పటికిప్పుడు విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. టెస్లా పవర్ తన వాదనలు వినిపిస్తూ, టెస్లా పవర్ కంపెనీ ఈవీలను తయారు చేయడం లేదని తెలిపింది. పత్రికల్లో వచ్చిన ట్రేడ్ మార్క్ అనేది ఇ-అశ్వ అనే వేరే కంపెనీకి సంబంధించినదని, ఆకంపెనీతో తమకు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని పేర్కొంది. దీనిపై పూర్తి సమాధానం ఇవ్వాలంటూ టెస్లా పవర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే టెస్లాట్రేడ్‌మార్క్‌తో ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది.



## రేమండ్ చీఫ్‌గా మళ్లీ గౌతమ్ సింఘానియా..

**న్యూఢిల్లీ, మే 3:** ప్రపంచంలోనే అతిపెద్ద సూటింగ్ ఫ్యాబ్రిక్ ఉత్పత్తిదారుగా రేమండ్‌కు మంచి ఆదరణ ఉంది. సంస్థను ఆస్థాయిలో నిలపడానికి దాని మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్‌గా గౌతమ్ సింఘానియా ఎంతో కృషి చేశారు. అయితే ఇటీవలవిడాకుల వివాదం ఆయనను చుట్టుముట్టింది. ఈ వివాదంతో సతమతమవుతున్న గౌతమ్ సింఘానియాకు రేమండ్ తాజాగా గుడ్‌న్యూస్ చెప్పింది. జులై 1, 2024 నుంచి ఐదేళ్ల కాలానికి ఆయనను మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంస్థ తన ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ నియామకం కంపెనీ సభ్యుల ఆమోదానికి లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. 'సింఘానియా నాయకత్వంలో గ్రూప్ అపారమైన పురోగతిని సాధించింది. రేమండ్ బ్రాండ్‌ను భారత్ నుంచి గ్లోబల్ మార్కెట్‌ల వరకు అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. కొత్త బ్రాండ్‌లను సృష్టించడంలో, నూతన ఉత్పత్తులను ప్రారంభించడంలోనూ చురుకైన ఆసక్తిని కనబరిచారు. గ్రూపును సుస్థిర వృద్ధి దిశగా విజయవంతంగా నడిపిస్తారనే నమ్మకం ఉంది. రియల్ ఎస్టేట్‌లో వ్యాపారంలో గ్రూప్ విశేషమైన ముందడుగు వేయడానికి ఆయనే కారణం అని కంపెనీ పేర్కొంది. జెకె ఇన్వెస్టర్స్, రేమండ్ కన్స్యూమర్ కేర్‌తో పాటు స్మార్ట్ అడ్వైజరీ, ఫిన్‌సర్వ్ అనే 3 ప్రైవేట్ కంపెనీల బోర్డుల నుంచి గౌతమ్ భార్యత నవాజ్ మోడీ ఇటీవలే తొలగించబడ్డాయి. దీని తర్వాత జరిగిన తాజా నియామకం ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. నవంబరు 2023లో విడాకుల ప్రకటన తర్వాత మొదలైన వివాదం కొనసాగుతూనే ఉండగా రేమండ్ నుంచి ఇప్పుడు తాజా అప్‌డేట్ వచ్చింది.




## తగ్గిన సేవా రంగం ఎగుమతులు!

**ముంబై, మే 3:** భారత్‌కు అత్యధికంగా ఆదాయం వచ్చే రంగాల్లో ఒకటి సేవా రంగం. ఈ రంగం నుంచి భారీగానే ఆదాయం వస్తుంది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో సేవా రంగం నిరాశ జనకంగా ఉంది. ఇటీవలి ఆర్‌బిఐ డేటా ప్రకారం మార్చి నెలలో భారతదేశ సేవా రంగ ఎగుమతులు స్వల్పంగా తగ్గాయి. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఒక నివేదికను విడుదల చేసింది. భారతదేశ సేవా రంగ ఎగుమతులు మార్చి నెలలో 1.3శాతం స్వల్ప క్షీణతతో 30 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ కాలంలో దిగుమతులు సంఖ్య 2.1శాతం తగ్గి 16.61 బిలియన్‌డాలర్లకు చేరుకుంది. ఈ విధంగా చూస్తే సర్వీస్ సెక్టార్ విషయానికి వస్తే మార్చి నెలలో మిగులు పరిస్థితి ఉందని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. సమీక్షలో ఉన్న నెలలో సేవా రంగంలో భారతదేశ మిగులు 13.4 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ సేవల రంగ ఎగుమతులు 339.62 బిలియన్ డాలర్లు, దిగుమతులు 177.56 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. అంతర్జాతీయ వాణిజ్యం పరంగా గత ఆర్థిక సంవత్సరం సవాళ్లు ఎదురయ్యాయి. ఐరోపాలో ఇప్పటికే యుద్ధం జరుగుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో పశ్చిమాసియాలో కూడా యుద్ధం ప్రారంభమైంది. దీని కారణంగా సూయజ్ కాలువ, నల్ల సముద్రం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యం నిరంతరం ప్రభావితమైంది. అయితే సవాళ్లు ఉన్నప్పటికీ, సరుకులు, సేవలతో సహా భారతదేశం యొక్క మొత్తం ఎగుమతులు 2023-24లో 776.68బిలియన్‌డాలర్లుగా ఉండవచ్చని అంచనా. ఒక సంవత్సరం క్రితం 2022-23లో భారత దేశం మొత్తం ఎగుమతులు 776.40 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.